# లోకల్ గైడ్

LGTV

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,233 | పేజీలు -12 | మంగళవారం -23 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## అక్రమాలను అడ్డుకుంటే లారీలతో తొక్కించి చంపేస్తారా? అని ప్రశ్నించిన హరీశ్

- డీటీఓ వెంకన్న మృతిపై హరీశ్‌రావు అనుమానాలు!
- తనిఖీలు నిర్వహిస్తుండగా డీటీఓ వెంకన్నను ఢీకొన్న టిప్పర్



హైదరాబాద్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వాహనాల తనిఖీలు చేస్తుండగా బొగ్గు టిప్పర్ లారీ ఢీకొని జిల్లా రవాణా శాఖ అధికారి మిగతా 2 లో



## నేను కేసీఆర్ అంత మంచోణ్ని కాదు..
## వచ్చే ఐదేళ్లు సినిమా చూపిస్తా

- మా కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టేది లేదని స్పష్టీకరణ
- సప్తసముద్రాలు దాటినా వెతికి పట్టుకొస్తానని శపథం
- వచ్చే ఐదేళ్లు చిట్టి నాయుడుకి, ఆయన బృందానికి సినిమా చూపిస్తానన్న కేటీఆర్
- వర్ధన్నపేట కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన రాజకీయ ప్రత్యర్థులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను తన తండ్రి కేసీఆర్ అంత మంచివాడిని కాదని, తమ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని

# రాజ్‌నాథ్ సింగ్ తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

## రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహకరిస్తాం

- ★ గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు శ్రీ రాజ్‌నాథ్ సింగ్‌కి కృతజ్ఞతలు
- ★ ఎయిర్‌లైన్స్ తమ హ్యాంగర్‌ను ఏర్పాటు చేసుకోవడానికి సరైన ప్రదేశాలను అన్వేషిస్తున్నాయి



ఢిల్లీ: భారత వాయు సేన ఆధ్వర్యంలో నిర్మించనున్న ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను అన్ని వసతులతో అభివృద్ధి చేయాలని రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీలోని రక్షణ శాఖ కార్యాలయం కర్తవ్య భవన్‌లో మిగతా 2 లో



## డీటీవో వెంకన్న మృతిపై రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి..

### విచారణకు ఆదేశం

- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో టిప్పర్ ఢీకొని డీటీఓ వెంకన్న దుర్మరణం
- విచారణ జరపాలంటూ రవాణాశాఖ జాయింట్ కమిషనర్‌కు రేవంత్ ఆదేశం
- వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని సీఎం హామీ

## భారత్‌కు అమెరికా భారీ రక్షణ బూస్ట్..
## రూ.3,700 కోట్ల ప్యాకేజీకి ఆమోదం

### ఎం777 హోవిట్జర్ల కోసం 230 మిలియన్ డాలర్ల ప్యాకేజీ

- అపాచీ హెలికాప్టర్లకు 198.2 మిలియన్ డాలర్ల మద్దతు
- విడిభాగాలు, శిక్షణ, సాంకేతిక సేవలు అందించనున్న అమెరికా
- ఇండో-పసిఫిక్‌లో భారత్ కీలక భాగస్వామి అని అమెరికా వ్యాఖ్య
- భవిష్యత్ భద్రతా సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని వెల్లడి



ఢిల్లీ: భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యంలో మరో కీలక ముందడుగు పడింది. భారత సైనిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే రెండు రక్షణ ఒప్పందాలకు అమెరికా ఆమోదం తెలిపింది. మొత్తం 428.2 మిలియన్ డాలర్ల మిగతా 2 లో

## నేడు పులివెందులకు వెళుతున్న జగన్..
## ప్రజలను నేరుగా కలవనున్న వైసీపీ అధినేత



పులివెందులలో మూడు రోజులు పాటు పర్యటించనున్న జగన్

## జీరాంజీపై ఇతర రాష్ట్రాలతో కలిసి పోరాడతాం



- కేంద్రం కుట్రలను అడ్డుకుంటాం
- అన్ని రాష్ట్రాలు కలిసి సుప్రీంకోర్టును ఆశ్రయించే అంశాన్ని కూడా పరిశీలించాలి
- అవసరమైతే సుప్రీంకోర్టుకెళ్తాం: మంత్రివర్గ ఉపసంఘం
- ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడం దేశ చరిత్రను అవమానించడమే

## కుట్రలతో ప్రభుత్వంపై దుష్ప్రచారం..
## అప్రమత్తంగా ఉండాలి

- రాష్ట్రంలో కుట్రలు పన్నే పార్టీలు ఉన్నాయి



- ప్రతి అంశాన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి

## నౌకాయాన సామర్థ్యమే రక్షాకవచం

### 3 నౌకల్ని ప్రారంభించిన ప్రధాని



- సైనికావసరాలు ప్రపంచానికి మార్కెట్ కారాదు
- రక్షణ రంగంలో స్వావలంబన కోసం మన దేశం చేస్తున్న కృషికి ఈ నౌకలు నిదర్శం

కోల్‌కతా: నౌకాయానపరంగా బలమైన సామర్థ్యంతో ఉండటం.. ఏ దేశ ఆర్థిక, వ్యూహాత్మక ప్రభావాన్నైనా నిర్ణయించడంలో మిగతా 2 లో




## రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్టు

- 'ప్రోగ్రెస్ రిపోర్ట్ 2024-26' పేరిట నివేదికలను విడుదల
- 10 అంశాలపై పురోగతి నివేదికలు వెల్లడించనున్న కూటమి ప్రభుత్వం
- అన్ని రంగాలకు సంబంధించిన నివేదికల విడుదలను జులై 18 నాటికల్లా పూర్తిచేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి
- 1. అభివృద్ధి, 2. ఆర్థిక రంగం, 3. సుపరిపాలన, 4. సంక్షేమం-సాధికారత అంశాలకు సంబంధించిన నివేదికలను ముఖ్యమంత్రి చంద్రబాబు

# పనితీరు ఆధారంగా బాధ్యతలు అప్పగిస్తాం

## ఆర్టీజీఎస్ పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం





- ."ఉద్యోగులు వినూత్నంగా ఆలోచనలు చేసేలా ప్రోత్సహిస్తాం
- మానవీయ కోణంలో పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారం
- అర్జీదారుల స్థానంలో ఉండి ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించాలి

అమరావతి, : పీజీఆర్ఎస్ సహా ప్రజల నుంచి వచ్చే అర్జీలను మానవీయ కోణంలో పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉద్యోగులు, అధికారులు సాఫ్ట్ స్కిల్స్ అలవరచుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పని తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... మిగతా 2 లో



## విజయవాడ సాయికృష్ణ ఒక క్రిమినల్ అన్నట్టుగా పవన్ మాట్లాడుతున్నారు

### అంబటి రాంబాబు

- పవన్ ఏం చెప్పాలనుకుంటున్నారో ఆయనకే క్లారిటీ లేదన్న అంబటి
- ఏడు జన్మలెత్తిని తమను ఏమీ చేయలేరని వ్యాఖ్య
- పవన్‌కు హోంమంత్రి పదవి ఇవ్వాలని చంద్రబాబును కోరుతున్నానన్న అంబటి

అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు.

# లక్నోలో ఘోర అగ్నిప్రమాదం..
# భవనంపై నుంచి దూకిన విద్యార్థులు

ఢిల్లీ: ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అలిగంజ్ ప్రాంతంలోని ఓ కోచింగ్ కమ్ గేమింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందింది. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. విద్యాబోధనతో పాటు గేమింగ్ జోన్ కూడా నిర్వహిస్తున్న ఈ భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి వేగంగా విస్తరించాయి. దట్టమైన పొగ, అగ్నికీలలు భవనాన్ని చుట్టుముట్టడంతో లోపల ఉన్నవారు చిక్కుకుపోయారు. ప్రాణాలు కాపాడుకునే క్రమంలో కొందరు విద్యార్థులు భవనం మొదటి అంతస్తు నుంచి కిందకు దూకేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం, పోలీసు యంత్రాంగం వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాయి. ఈ ఘటనపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం సేవలు అందించాలని, బాధితులకు అవసరమైన అన్ని విధాలా అండగా నిలవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం అగ్నిమాపక సిబ్బంది కూలింగ్ ఆపరేషన్స్‌తో పాటు, భవనంలో ఇంకా ఎవరైనా చిక్కుకున్నారా అనే అంశంపై గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తునకు అధికారులు ఆదేశించారు. భద్రతా నిబంధనల ఉల్లంఘన ఏమైనా జరిగిందా అనే కోణంలోనూ విచారణ చేపట్టనున్నారు.

# బ్రిటన్ రాజకీయాల్లో సంచలనం..
# ప్రధాని పదవికి కీర్ స్టార్మర్ రాజీనామా!

ఢిల్లీ: బ్రిటన్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ (63) తన పదవికి, అధికార లేబర్ పార్టీ నాయకత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. సొంత పార్టీ నుంచే పెరిగిన ఒత్తిడి, నాయకత్వంపై అసంతృప్తి నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. డౌనింగ్ స్ట్రీట్‌లోని అధికార నివాసం నుంచి భార్యతో కలిసి బయటకు వచ్చిన స్టార్మర్‌కు మద్దతుదారులు చప్పట్లతో వీడ్కోలు పలికారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన దేశ ప్రయోజనాలనే ఎప్పుడూ ముందుంచానని చెప్పారు. "నేను ప్రేమించే దేశాన్ని ముందు ఉంచడానికే ప్రతి నిర్ణయం తీసుకున్నాను" అని పేర్కొన్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘన విజయం సాధించిన విషయాన్ని స్టార్మర్ గుర్తుచేశారు. తమ ప్రభుత్వం పలు రంగాల్లో పురోగతి సాధించిందని తెలిపారు. ఆర్థిక వృద్ధి, వేతనాల పెరుగుదల, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆరోగ్య సేవల మెరుగుదల, కార్మికులు-అద్దెదారుల హక్కుల బలోపేతం వంటి అంశాలను ప్రస్తావించారు. రక్షణ వ్యయాన్ని పెంచడం, అక్రమ వలసలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడం, చిన్నారుల పేదరికం తగ్గించే కార్యక్రమాలు అమలు చేయడం తమ ప్రభుత్వ ప్రధాన విజయాలని పేర్కొన్నారు. అయితే గత కొన్ని నెలలుగా స్టార్మర్ నాయకత్వంపై విమర్శలు పెరుగుతున్నాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేకపోయారనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. పలు విధానాలపై వెనక్కి తగ్గడం, ప్రజాదరణ తగ్గడం కూడా ఆయనపై ఒత్తిడిని పెంచింది. లేబర్ పార్టీకి చెందిన 100 మందికిపైగా ఎంపీలు స్టార్మర్ రాజీనామా చేయాలని లేదా పదవి వీడే గడువును ప్రకటించాలని బహిరంగంగా డిమాండ్ చేసినట్లు సమాచారం. స్టార్మర్ వైదొలగడంతో గత పదేళ్లలో బ్రిటన్‌లో ఏడుగురు ప్రధానులు మారినట్లైంది. తరచూ నాయకత్వ మార్పులు చోటుచేసుకోవడం దేశ రాజకీయాల్లో నెలకొన్న అస్థిరతకు సంకేతంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రజా సేవలపై ఒత్తిడి, ఆర్థిక సవాళ్లు, అక్రమ వలసల వంటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనే విమర్శలు బ్రిటన్‌లో పెరుగుతున్నాయి.

# ఏనుగు పేడతో కాఫీ.. ఒక్క కప్పు ధర రూ.4,700!

ఢిల్లీ: కాఫీ అంటే చాలా మందికి ఇష్టం. ఉదయం ఓ కప్పు కాఫీతో రోజును ప్రారంభించే వాళ్లు కోట్లలో ఉంటారు. కానీ ఒక కప్పు కాఫీ ధర రూ.4,700 దాటితే? అదీ ఏనుగు పేడ నుంచి సేకరించిన గింజలతో తయారైతే? వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా.. ఇదే ప్రపంచంలో అత్యంత అరుదైన, ఖరీదైన కాఫీల్లో ఒకటిగా గుర్తింపు పొందింది.

ఏంటీ బ్లాక్ ఐవరీ కాఫీ?.. థాయ్‌లాండ్‌లో తయారయ్యే 'బ్లాక్ ఐవరీ కాఫీ' ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కాఫీ రకాలలో ఒకటి. దీని ధర కిలోకు దాదాపు 2,000 డాలర్ల వరకు ఉంటుంది. ఒక్క కప్పు కాఫీ ధరే సుమారు 50 డాలర్లు. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.4,700కు పైమాటే. ఈ కాఫీ ప్రత్యేకత ఏంటంటే... గింజలను ఏనుగుల జీర్ణవ్యవస్థ ద్వారా ప్రాసెస్ చేస్తారు.

తయారీ విధానం ఇదే

కాఫీ గింజలను బియ్యం, అరటిపండ్లు, ఇతర పండ్లతో కలిపి ఏనుగులకు ఆహారంగా ఇస్తారు. ఆహారం జీర్ణమయ్యే సమయంలో కాఫీ గింజలు కూడా ప్రత్యేక ప్రక్రియకు లోనవుతాయి. 15 నుంచి 17 గంటల తర్వాత ఏనుగుల మల విసర్జన నుంచి ఆ గింజలను సేకరించి శుభ్రపరుస్తారు. అనంతరం వాటిని ప్రాసెస్ చేసి కాఫీ తయారు చేస్తారు. ఈ ప్రక్రియ వల్ల కాఫీకి ప్రత్యేకమైన రుచి, సువాసన వస్తుందని కాఫీ ప్రియులు చెబుతున్నారు.

అంత ఖరీదెందుకు?....

ఈ కాఫీ తయారీ ప్రక్రియ చాలా నెమ్మదిగా సాగుతుంది. గింజల సేకరణ నుంచి ప్రాసెసింగ్ వరకు ప్రతి దశలో అధిక శ్రమ అవసరం. అలాగే ఉత్పత్తి పరిమితంగా ఉండటం కూడా ధర పెరగడానికి కారణం. కాఫీలో చాక్లెట్, నట్స్, మట్టి వాసనల మిశ్రమ రుచి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఏనుగుల ఆరోగ్యానికి హాని కలగకుండా ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నామని తయారీ సంస్థలు పేర్కొంటున్నాయి.

# కుట్రలతో ప్రభుత్వంపై దుష్ప్రచారం..
# అప్రమత్తంగా ఉండాలి

అమరావతి: రాష్ట్రంలో కుట్రలు పన్నే పార్టీలు ఉన్నాయని.. ప్రతి అంశాన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. వివిధ ఘటనలకు కులమతాల రంగు పులుముతున్నారని.. వాటిని వివాదాస్పద అంశాలుగా మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీజీఎస్‌పై సమీక్షలో భాగంగా సీఎం మాట్లాడారు. ఫేక్ ప్రచారం చేస్తూ ఉద్యోగులు, అధికారులను బద్నాం చేస్తున్నారన్నారు. ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. ఇలాంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. మానవీయ కోణంలో పీజీఆర్ఎస్ అర్జీలను పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల కాలంలో మానసిక సమస్యల కారణంగా కూడా కొంతమంది నేరాలకు పాల్పడుతున్నారని చంద్రబాబు అన్నారు. డ్రగ్స్, గంజాయిలకు అలవాటు పడి తప్పు దారి పడుతున్నారని వ్యాఖ్యానించారు. 2019లో జరిగిన కొన్ని నేరాలను ఇప్పుడు ట్రేస్ చేసి పట్టుకుంటున్నారని, శిక్షలు కూడా పడుతున్నాయని చెప్పారు. ఇలాంటివి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరముందన్నారు. తప్పుచేసిన వాడు ఎప్పుడూ తప్పించుకోలేడని హెచ్చరించారు. డిసెంబర్ నెలలో క్వాంటం కంప్యూటర్ లాంచ్ చేసేలోపు క్వాంటం పార్కు, సెమీ కండక్టర్ల పార్కు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య పరిష్కారం కోసం అధికారులు, ఉద్యోగుల వద్దకు వచ్చే పౌరులతో సౌమ్యంగా వ్యవహరించాలన్నారు.

# డీటీవో వెంకన్న మృతిపై
# రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి.. విచారణకు ఆదేశం

హైదరాబాద్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విధి నిర్వహణలో ఉండగా బొగ్గు టిప్పర్ లారీ ఢీకొని జిల్లా రవాణా శాఖ అధికారి (ఙూ) ఎం. వెంకన్న ఘోర మరణం చెందిన ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డీటీఓ వెంకన్న మృతిపై సమగ్ర విచారణ జరపాలని రవాణాశాఖ జాయింట్ కమిషనర్‌ను సీఎం ఆదేశించారు. ఈ ఘటనపై వీలైనంత త్వరగా పూర్తి స్థాయి నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రెస్ నోట్ విడుదల చేసింది. వెంకన్న మృతి పట్ల సంతాపం ప్రకటించిన సీఎం.. ఆయన కుటుంబానికి ప్రభుత్వం తరఫున భరోసా ఇచ్చారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన డీటీఓ వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా ఆ కుటుంబానికి అందాల్సిన అన్ని ప్రయోజనాలు త్వరగా అందేలా చూస్తామన్నారు. ప్రమాదం వివరాల్లోకి వెళితే... ఈ ఉదయం గణపురం మండలం చెల్పూరు శివారులో వాహనాలను తనిఖీలు చేస్తుండగా బొగ్గు లోడ్‌తో వెళుతున్న టిప్పర్ లారీ వెంకన్నపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు.

# అక్రమాలను అడ్డుకుంటే లారీలతో
# తొక్కించి చంపేస్తారా? అని ప్రశ్నించిన హరీశ్

హైదరాబాద్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వాహనాల తనిఖీలు చేస్తుండగా బొగ్గు టిప్పర్ లారీ ఢీకొని జిల్లా రవాణా శాఖ అధికారి (ఙూ) వెంకన్న దుర్మరణం చెందిన ఘటన ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఈ ఘోర ప్రమాదంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీశ్‌రావు తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ రోడ్డు ప్రమాదంపై అనుమానాలు వ్యక్తం చేశారు. డీటీఓ వెంకన్న మరణం కేవలం ఒక యాక్సిడెంట్ మాత్రమే కాదనే బలమైన సందేహాన్ని హరీశ్‌రావు లేవనెత్తారు. "రాష్ట్రంలో అధికారులను బెదిరిస్తూ అక్రమ దందాలు సాగిస్తున్న ఇసుక మాఫియా, బొగ్గు మాఫియాల ఆటలు మితిమీరిపోయాయి. నిజాయతీగా పనిచేసే అధికారులు వారి అక్రమాలకు అడ్డొస్తే... ఇలా లారీలతో తొక్కించి ప్రాణాలు తీస్తారా?" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. భూపాలపల్లి ఏరియాలో సాగుతున్న అక్రమ ఇసుక, బొగ్గు రవాణా వెనుక ఉన్న అసలు శక్తులు ఎవరు? వారికి సహకరిస్తున్న లీడర్స్ ఎవరు? అనే పూర్తి వివరాలను ప్రభుత్వం తక్షణమే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. వెంకన్న ప్రమాదం వెనుక దాగిన నిజాన్ని పూర్తిగా వెలికితీయాల్సిన బాధ్యత ముమ్మాటికీ రాష్ట్ర సర్కార్ పైనే ఉందన్నారు. కేవలం డ్రైవర్‌ను అరెస్ట్ చేసి చేతులు దులుపుకుంటే కుదరదని... ఈ కేసుపై ఒక ఉన్నత స్థాయి సమగ్ర విచారణ జరిపించి, దీని వెనుక ఎవరి ప్రేరేపణ అయినా ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేయాలన్నారు. దోషులను గుర్తించి కఠినంగా శిక్షించడంతో పాటు, భవిష్యత్తులో విధుల్లో ఉండే అధికారులకు ఇలాంటి దారుణాలు జరగకుండా పకడ్బందీ రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# రాజ్‌నాథ్ సింగ్ తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

మొదటి పేజి తరువాయి

రాజ్‌నాథ్ సింగ్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు శ్రీ రాజ్‌నాథ్ సింగ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయింపు అంశాల్లో పూర్తిగా సహకరిస్తామని కేంద్ర మంత్రి గారికి తెలియజేశారు. ఆదిలాబాద్‌లో భారతీయ వాయు సేన ఆధ్వర్యంలో రానున్న విమానాశ్రయం దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశమైనందున, దానిని భారీగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహకరిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. భారత వాయు సేన టెర్మినల్‌తోపాటు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన టెర్మినల్ బిల్డింగ్‌తో పాటుగా కార్గో, ఎంఆర్‌వో, హ్యాంగర్ సదుపాయాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేందుకు సహకరించాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రిని కోరారు. ఇటీవల మధ్య ఆసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎయిర్‌లైన్స్ తమ హ్యాంగర్స్‌ను ఏర్పాటు చేసుకోవడానికి సరైన ప్రదేశాలను అన్వేషిస్తున్నాయని, హ్యాంగర్ ఏర్పాటుకు ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అత్యంత అనుకూలమైనందున, ఆ దిశగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ కీలకమైన ప్రాజెక్టు ఏర్పాటుకు డీఆర్‌డీవో / డీఆర్‌డీఎల్ మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర సమీప ప్రదేశాన్ని ఎంపిక చేసుకున్నందున ఆ ప్రాజెక్ట్‌ను త్వరగా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి గారు కేంద్ర మంత్రి గారిని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పనితీరు ఆధారంగా బాధ్యతలు అప్పగిస్తాం

మొదటి పేజి తరువాయి

"ఉద్యోగులు వినూత్నంగా ఆలోచనలు చేసేలా ప్రోత్సహిస్తాం. పనితీరు ఆధారంగా బాధ్యతలు అప్పగిస్తాం. అర్జీదారుల స్థానంలో ఉండి ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించాలి. సమస్య పరిష్కారం కోసం అధికారులు, ఉద్యోగుల వద్దకు వచ్చే పౌరులతో సౌమ్యంగా వ్యవహరించాలి. దీని ద్వారా పాలనపై ప్రజల్లో మంచి భావన కలుగుతుంది. మానవ వనరులను సద్వినియోగం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు ఉద్యోగులు పాలనా పరంగా సామర్థ్యాలను పెంచుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా పని విధానం మార్చుకోవాలి. క్షేత్ర స్థాయిలో పర్యటిస్తేనే వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోగలుగుతాం. మంత్రులు, అధికారులు, ఉద్యోగులు క్షేత్ర స్థాయి పర్యటనలకు ప్రాధాన్యమివ్వాలి. ఏపీకి బలమైన మానవ వనరుల వ్యవస్థ అవసరం. పాలనలో సంస్కరణలపై ఉద్యోగులకు, అధికారులకు శిక్షణ ఇప్పించాం. పాత రోజుల్లో ఫైళ్ల క్లియరెన్స్ అనేది అతి పెద్ద టాస్క్ గా ఉండేది. టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక సులభంగా వాటిని క్లియర్ చేయగలిగే పరిస్థితి ఉంది. వినూత్నంగా ఆలోచన చేయకపోతే వ్యవస్థలు నిర్వీర్యం అవుతాయి."అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

### పాత కేసుల ట్రేసింగ్

"రాష్ట్రంలో కుట్రలు పన్నే పార్టీలు ఉన్నాయి. ప్రతి అంశాన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. వివిధ సంఘటనలకు కులం, మతం అనే రంగు పులుముతున్నారు. వాటిని వివాదాస్పద అంశాలుగా మార్చేస్తున్నారు. ఫేక్ ప్రచారం చేస్తూ ఉద్యోగులను, అధికారులను బద్నాం చేస్తున్నారు. ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి విషయాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలి. తప్పుడు ప్రచారాలను, విద్వేషాలు పెంచే ఘటనల్ని కంట్రోల్ చేసేలా ఉద్యోగులు, అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలి. ఇటీవల కాలంలో మానసిక సమస్యల కారణంగా కూడా కొంత మంది నేరాలకు పాల్పడుతున్నారు. డ్రగ్స్, గంజాయిలకు అలవాటు పడి తప్పు దారి పడుతున్నారు. పాత కేసులను పరిష్కరిస్తున్నాం. 2019లో జరిగిన కొన్ని నేరాలను ఇప్పుడు ట్రేస్ చేసి పట్టుకుంటున్నారు. శిక్షలు కూడా పడుతున్నాయి. ఇలాంటివి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. తప్పు చేసిన వాడు ఎప్పుడూ తప్పించుకోలేడు. వాహనాల నెంబర్ ప్లేట్ల విషయంలో నిబంధనలను పక్కాగా పాటించాలి. ప్రమాణాల ప్రకారం నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలి. డిసెంబర్ నెలలో క్వాంటం కంప్యూటర్ లాంఛ్ చేయాల్సి ఉంది. ఈలోగా క్వాంటం పార్కు, సెమీ కండక్టర్ల పార్క్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో పచ్చదనం పెంపు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీటి భద్రత, భూగర్భ జలాల పెంపు, నీటి వనరుల సంరక్షణ, నదీ జలాలను కాలుష్యం నుంచి కాపాడడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భారత్‌కు అమెరికా భారీ రక్షణ బూస్ట్..
# రూ.3,700 కోట్ల ప్యాకేజీకి ఆమోదం

మొదటి పేజి తరువాయి

మొత్తం 428.2 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.3,700 కోట్లు) విలువైన ఈ ప్యాకేజీలు భారత ఆర్టిలరీ, వైమానిక దళాల నిర్వహణ సామర్థ్యాలను పెంచనున్నాయి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ కీలక భాగస్వామి అని అమెరికా మరోసారి స్పష్టం చేసింది. అమెరికా రక్షణ భద్రతా సహకార సంస్థ (డీఎస్‌సీఏ) ఈ ప్రతిపాదనలను అక్కడి కాంగ్రెస్‌కు పంపించింది. ఇందులో కొత్త ఆయుధాల కొనుగోలు ప్రస్తావన లేదు. ఇప్పటికే భారత సైన్యంలో ఉన్న ఎం777ఏ2 అల్ట్రా లైట్ హోవిట్జర్లు, ఏహెచ్-64ఈ అపాచీ హెలికాప్టర్ల నిర్వహణ, విడిభాగాలు, సాంకేతిక సాయం, శిక్షణ వంటి అంశాలను మాత్రమే చేర్చారు. అత్యధికంగా 230 మిలియన్ డాలర్ల విలువైన ప్యాకేజీ ఎం777ఏ2 హోవిట్జర్ల కోసం కేటాయించారు. ఇందులో విడిభాగాలు, మరమ్మతులు, సాంకేతిక సేవలు, శిక్షణ, ఫీల్డ్ సపోర్ట్, లాజిస్టిక్స్ సేవలు ఉన్నాయి. సరిహద్దు ప్రాంతాల్లో వేగంగా మోహరించగల ఈ హోవిట్జర్లు భారత సైన్యానికి ఇప్పటికే కీలక ఆయుధాలుగా మారాయి. వాటి పనితీరును మరింత మెరుగుపరచడమే ఈ ప్యాకేజీ ప్రధాన లక్ష్యం. మరో 198.2 మిలియన్ డాలర్ల ప్యాకేజీ అపాచీ దాడి హెలికాప్టర్ల కోసం మంజూరైంది. ఇందులో ఇంజినీరింగ్ సేవలు, సాంకేతిక మద్దతు, శిక్షణ, లాజిస్టిక్స్ సాయం, అవసరమైన సాంకేతిక డేటా అందించనున్నారు. యుద్ధ పరిస్థితుల్లో కీలక పాత్ర పోషించే అపాచీ హెలికాప్టర్ల సామర్థ్యాన్ని నిలబెట్టుకోవడంలో ఈ మద్దతు ఉపయోగపడనుంది. ఈ ఒప్పందాలపై అమెరికా రక్షణ శాఖ కీలక వ్యాఖ్యలు చేసింది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో రాజకీయ స్థిరత్వం, శాంతి, ఆర్థిక అభివృద్ధికి భారత్ ప్రధాన శక్తిగా నిలుస్తోందని పేర్కొంది. ప్రస్తుత, భవిష్యత్ భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత్‌కు ఈ మద్దతు ఉపయోగపడుతుందని వెల్లడించింది. ప్రాంతీయ ముప్పులను నిరోధించే సామర్థ్యం కూడా మరింత పెరుగుతుందని తెలిపింది. గత రెండు దశాబ్దాల్లో భారత్-అమెరికా రక్షణ సంబంధాలు వేగంగా విస్తరించాయి. 2008లో దాదాపు శూన్యంగా ఉన్న ద్వైపాక్షిక రక్షణ వాణిజ్యం ప్రస్తుతం 20 బిలియన్ డాలర్లకు చేరింది. సంయుక్త సైనిక విన్యాసాలు, రక్షణ సాంకేతిక పరిజ్ఞానం, వ్యూహాత్మక సహకారం కూడా గణనీయంగా పెరిగాయి. తాజా ఆమోదం రెండు దేశాల మధ్య పెరుగుతున్న విశ్వాసానికి మరో నిదర్శనంగా భావిస్తున్నారు.

# నేడు పులివెందులకు వెళుతున్న జగన్..
# ప్రజలను నేరుగా కలవనున్న వైసీపీ అధినేత

మొదటి పేజి తరువాయి

నేటి నుండి జూన్ 25 వరకు సాగే ఈ పర్యటనలో ఆయన స్థానిక నేతలతో సమీక్షలు జరపడంతో పాటు ప్రజలను నేరుగా కలవనున్నారు. నేడు సాయంత్రానికి జగన్ పులివెందులకు చేరుకుంటారు. అక్కడ ఉన్న తన క్యాంప్ కార్యాలయంలో స్థానిక వైసీపీ నేతలు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమవుతారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు అక్కడికక్కడే 'ప్రజాదర్బార్' కూడా నిర్వహించనున్నారు. పర్యటనలో భాగంగా రెండో రోజైన జూన్ 24 ఉదయం వేముల మండలం భూమయ్యగారిపల్లిలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని జగన్ సందర్శించనున్నారు. ఆలయంలో జరిగే ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొంటారు. గుడి దర్శనం ముగించుకుని మధ్యాహ్నానికి మళ్లీ పులివెందుల క్యాంప్ ఆఫీస్‌కు రానున్న జగన్.. ఆ రోజు మొత్తం ప్రజలు, పార్టీ శ్రేణులతో ముఖాముఖి మాట్లాడుతారు. ఉమ్మడి కడప జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బాధితుల అర్జీలను స్వీకరిస్తారు. అనంతరం మూడు రోజుల పర్యటన ముగించుకుని జూన్ 25వ తేదీ గురువారం ఉదయం పులివెందుల నుంచి తిరుగుపయనమవుతారు.

# నేను కేసీఆర్ అంత మంచోణ్ని కాదు..
# వచ్చే ఐదేళ్లు సినిమా చూపిస్తా

వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. "వచ్చే ఐదేళ్లు ఏదీ మర్చిపోము. మనల్ని ఇబ్బంది పెట్టినోడిని, మనపై కేసులు పెట్టినోడిని మర్చిపోం. అదే సమయంలో మనతో నిలబడిన వాళ్లను కూడా మర్చిపోం. నేను కేసీఆర్ సారంత మంచోడినైతే కాదు. వచ్చే ఐదేళ్లు చిట్టినాయుడుకు, ఆయన బృందానికి సినిమా చూపెట్టే బాధ్యత నాది. పక్కా విడిచిపెట్టను" అని అన్నారు. కార్యకర్తలను వేధించిన వారు ఎక్కడున్నా వదలబోమని కేటీఆర్ హెచ్చరించారు. "రిటైరైనా, పారిపోయినా, సప్తసముద్రాల అవతల దాక్కున్నా.. మా కార్యకర్తలను సతాయించిన ఒక్కొక్కడినీ వెతికి తెచ్చి మీ ముందట నిలబెట్టే బాధ్యత నాది. వదిలిపెట్టే సమస్యే లేదు. ఇది ఊరికే చెప్పడం లేదు, గుర్తు పెట్టుకోండి" అని ఆయన వ్యాఖ్యానించారు.

# రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్టు

అమరావతి: రెండేళ్ల పాలనలో వివిధ రంగాలు, అంశాల్లో సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం 'ప్రోగ్రెస్ రిపోర్ట్ 2024-26' పేరిట నివేదికలను విడుదల చేయనుంది. మొత్తం 10 అంశాలపై ఈ నివేదికలు ఇవ్వాలని నిర్ణయించింది. వీటిల్లో 1. అభివృద్ధి, 2. ఆర్థిక రంగం, 3. సుపరిపాలన, 4. సంక్షేమం-సాధికారత అంశాలకు సంబంధించిన నివేదికలను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా విడుదల చేయనున్నారు. 5. పోలవరం ప్రాజెక్ట్, 6. రాజధాని అమరావతి, 7. విద్యుత్ రంగం, 8. శాంతి భద్రతలు, 9. మైనింగ్, 10. ఎక్సైజ్ రంగాల నివేదికలను ఆయా శాఖల మంత్రులు విడుదల చేస్తారు. తొలుత విద్యుత్ రంగంపై నివేదికను సోమవారం ఆ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రకటిస్తారు. అన్ని రంగాలకు సంబంధించిన నివేదికల విడుదలను జులై 18 నాటికల్లా పూర్తిచేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఆ తర్వాత వాటన్నింటినీ కలిపి ఒక పుస్తక రూపంలో తీసుకురావాలని ముఖ్యమంత్రి సంబంధిత మంత్రులు, అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై ఆదివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

శ్వేతపత్రాల్లోని అంశాలపై తీసుకున్న చర్యలతో

కూటమి అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి, విద్యుత్ రంగం, శాంతి భద్రతలు, మైనింగ్, ఎక్సైజ్ వంటి రంగాల్లో నెలకొన్న పరిస్థితిపై అప్పట్లో మొత్తం 7 శ్వేతపత్రాలు విడుదల చేశారు. ఈ రెండేళ్లలో ఆ శ్వేతపత్రాల్లోని అంశాలపై తీసుకున్న చర్యలనూ (యాక్షన్ టేకెన్ రిపోర్టు) ఈ ప్రోగ్రెస్ రిపోర్టుల్లో పొందుపరచాలని సీఎం ఆదేశించారు. వైకాపా పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని గత రెండేళ్లలో వికాసం వైపు తీసుకెళ్లిన విధానం, ఆయా రంగాల్లో సాధించిన పురోగతి తదితర వివరాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలనలో తీసుకొచ్చిన సంస్కరణలు వంటివి ఈ నివేదికల ద్వారా ప్రజలకు వివరించాలని చంద్రబాబు చెప్పారు. రెండేళ్లలో పరిపాలనను, ప్రభుత్వాన్ని ఎలా గాడిలో పెట్టామో చెప్పడంతోపాటు ఫేక్ న్యూస్‌కు చెక్ పెట్టడమే ఈ నివేదికల ఉద్దేశమని వివరించారు. వీటిని ఏటా ఇవ్వాలని సూచించారు. వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటక రంగాల్లో సాధించిన అభివృద్ధి, చేపట్టిన చర్యలు, విజయాల వివరాలతో 'అభివృద్ధి' అంశంపై, కూటమి అధికారంలోకి వచ్చాక పాలనలో చేపట్టిన సంస్కరణలు, తీసుకొచ్చిన విధానాలు, అనుసరించిన పద్ధతులు తదితర వివరాలతో 'సుపరిపాలన' అంశంపై, సంక్షేమం, పీ4 కార్యక్రమాల వివరాలతో 'సంక్షేమం-సాధికారత' అంశంపైన ప్రోగ్రెస్ రిపోర్టులు సిద్ధం చేయాలని సీఎం నిర్దేశించారు. మంత్రులు ఆయా రంగాలకు సంబంధించిన నివేదికలను విడుదల చేయడం పూర్తి చేసిన తర్వాత చివర్లో నాలుగు అంశాలపై ముఖ్యమంత్రి ప్రోగ్రెస్ రిపోర్టులు ఇస్తారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, పొంగూరు నారాయణ, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జీరాంజీపై ఇతర రాష్ట్రాలతో కలిసి పోరాడతాం

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం జులై 1 నుంచి అమలు చేయనున్న జీరాంజీకి వ్యతిరేకంగా భాజపాయేతర పార్టీలు పాలించే రాష్ట్రాలతో కలిసి ఉమ్మడిగా పోరాడాలని రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. అవసరమైతే అన్ని రాష్ట్రాలు కలిసి సుప్రీంకోర్టును ఆశ్రయించే అంశాన్ని కూడా పరిశీలించాలని అభిప్రాయపడింది. పథకంపై ప్రభుత్వానికి సమగ్ర సిఫార్సులు అందించేందుకు అంశాలవారీగా అధ్యయనం కొనసాగించాలని గ్రామీణ సంక్షేమం, ఉపాధి భద్రత, రాష్ట్రాల హక్కుల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని తుది నివేదిక రూపొందించాలని తీర్మానించింది. పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘ సమావేశం జరిగింది. పంచాయతీరాజ్, వ్యవసాయ, కార్మికశాఖల మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్‌లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిశోర్, కమిషనర్ దివ్యా దేవరాజన్, ప్రత్యేక కమిషనర్ లక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త చట్టం వల్ల గ్రామీణుల ఉపాధి, స్థానిక సంస్థలు, వ్యవసాయ రంగంపై కలిగే ప్రభావాలపై చర్చించారు. క్షేత్రస్థాయి పరిస్థితులు, గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలు, కూలీల జీవనోపాధిపై చట్టం ప్రభావం వంటి అంశాల గురించి అధికారులు వివరించారు. కొత్త చట్టంలో ప్రతిపాదించిన 60 రోజుల ఉపాధి విరామం అమలు సాధ్యం కాదని మంత్రులు అన్నారు. దీనివల్ల కూలీలకు ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు కూలి రేట్లపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాలను సంప్రదించకుండా కేంద్ర ప్రభుత్వం 40% నిధుల భారాన్ని మోపడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలతో పాటు భాజపాయేతర పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలతోనూ సంప్రదింపులు జరపాలని సమావేశం నిర్ణయించింది. మరో రెండు మూడు రోజుల్లో సబ్ కమిటీ మరోసారి సమావేశమై తదుపరి కార్యాచరణపై చర్చించాలని నిర్ణయం తీసుకుంది.

కేంద్రం కుట్రలను అడ్డుకుంటాం


సమావేశం అనంతరం ఉత్తమ్ మాట్లాడుతూ "ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామీణ పేదలకు కల్పించిన హక్కులను క్రమంగా నిర్వీర్యం చేసి, రాష్ట్రాల అధికారాలను హరించేందుకు కేంద్రం కుట్రపూరితంగా ఈ కొత్త చట్టాన్ని తీసుకొస్తోంది. దీనిని అడ్డుకుంటాం. ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడం దేశ చరిత్రను అవమానించడమే. రాంజీ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

# విజయవాడ సాయికృష్ణ ఒక క్రిమినల్ అన్నట్టుగా
# పవన్ మాట్లాడుతున్నారు: అంబటి రాంబాబు



అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. విజయవాడ సాయికృష్ణ అదృశ్యం కేసు అంశంపై పవన్ చేస్తున్న వ్యాఖ్యలపై అంబటి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒకవైపు ప్రభుత్వం బాధితులకు న్యాయం చేస్తామని చెబుతుంటే... మరోవైపు సాయికృష్ణను ఒక క్రిమినల్ అన్నట్టు పవన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జనసేన నేత సామినేని ఉదయభాను మాత్రం బాధితుడి ఇంటికి వెళ్లి పవన్ పంపిస్తేనే వచ్చామంటున్నారని, అసలు పవన్ ఏం చెప్పాలనుకుంటున్నారో ఆయనకే క్లారిటీ లేదన్నారు. ఈ కేసులో వాస్తవాలు బయటకు రావాలంటే 'సిట్' నాటకాలు ఆపి, సీబీఐ లేదా ఎన్ఐఏ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతల తాటతీస్తామంటూ పవన్ చేసిన వ్యాఖ్యలపై అంబటి తీవ్రంగా స్పందించారు. "రాజ్యాంగబద్ధమైన డిప్యూటీ సీఎం పదవిలో ఉండి మాట్లాడే భాషేనా ఇది? మీ ఎమ్మెల్యే పంతం నానాజీ భాష ఎలా ఉందో చూశారా? పవన్ గారూ.. మీరు ఏడు జన్మలెత్తినా మమ్మల్ని ఏమీ చేయలేరు. మీ ఉడత ఊపులకు, సొల్లు కబుర్లకు ఇక్కడెవరూ భయపడరు" అని స్పష్టం చేశారు. అలాగే 'నేను హోంమంత్రిగా లేకపోవడం మీ అదృష్టం' అని పవన్ అనడం ద్వారా ప్రస్తుతం ఉన్న హోంమంత్రి అనిత సరిగ్గా పని చేయడం లేదని ఆయనే ఒప్పుకున్నట్లయిందని... అందుకే పవన్‌కు హోంమంత్రి పదవి ఇవ్వాలని తాను సీఎం చంద్రబాబును రిక్వెస్ట్ చేస్తున్నానని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని, ముంబై దాడుల నిందితుడు కసబ్‌ను కూడా చట్టప్రకారమే శిక్షించారని అంబటి గుర్తు చేశారు. ఒకవైపు సాయికృష్ణ ఇంటికి జనసేన నేతలను పంపుతూనే.. మరోవైపు ఈ కేసులో ప్రధాన నిందితుడైన సీఐ నాగరాజును అరెస్ట్ చేయవద్దని వెనక ఉండి ఆందోళనలు చేయించడం పవన్ దుర్మార్గపు రాజకీయాలకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోనసీమలో కాపు నేతల సమావేశంపై పవన్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని, గతంలో కులాల గురించి పవన్ మాట్లాడినట్లుగా ఈ రాష్ట్రంలో ఎవరూ మాట్లాడి ఉండరని దుయ్యబట్టారు.

# నౌకాయాన సామర్థ్యమే రక్షాకవచం




కోల్‌కతా: నౌకాయానపరంగా బలమైన సామర్థ్యంతో ఉండటం.. ఏ దేశ ఆర్థిక, వ్యూహాత్మక ప్రభావాన్నైనా నిర్ణయించడంలో కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దీనిని మన దేశం అర్థం చేసుకుని తదనుగుణంగా సన్నద్ధమవుతోందని చెప్పారు. భారత నౌకాదళాన్ని మరింత బలోపేతం చేసేందుకు దేశీయంగా నిర్మించిన ఐఎన్ఎస్ దునాగిరీ, ఐఎన్ఎస్ అగ్రయ్, సర్వే నౌక ఐఎన్ఎస్ సంశోధక్‌లను ఆయన జాతికి అంకితం చేశారు. శత్రువుల ఎత్తుగడలను చిత్తు చేసేలా అత్యాధునిక దేశీయ పరిజ్ఞానంతో తయారు చేసిన వీటిని కోల్‌కతాలోని శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఓడరేవులో ప్రధాని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. రక్షణ రంగంలో స్వావలంబన కోసం మన దేశం చేస్తున్న కృషికి ఈ నౌకలు నిదర్శనమని పేర్కొన్నారు.

### సైనికావసరాలు ప్రపంచానికి మార్కెట్ కారాదు

'భారతీయ పరిశ్రమల ప్రతిభ, ఇంజినీర్ల నైపుణ్యం, కార్మికుల కఠోర శ్రమవల్లే నూతన నౌకల నిర్మాణం సాధ్యమైంది. రక్షణపరమైన కొనుగోళ్లు చేసే దేశంగానే మిగిలిపోవాలని మనం కోరుకోవడం లేదు. మన సైనిక దళాలు ప్రపంచానికి కేవలం మార్కెట్‌గా మారకూడదు. స్వయం సమృద్ధిద్వారా మన సామర్థ్యానికి గుర్తింపు లభిస్తుందే తప్ప ఇలాంటి మార్కెట్‌వల్ల కాదు. నౌకాయానంపై ఆధిపత్యం లేకుండా ఏ దేశమైనా పెద్ద శక్తిగా ఎదగజాలదు. అభివృద్ధి, రక్షణ, సుసంపన్నత అనేవి సముద్రాలతో ముడిపడి ఉంటాయి' అని ప్రధాని చెప్పారు. లక్షల ఉద్యోగాలు సృష్టించగల సత్తా నౌకాయాన రంగానికి ఉందన్నారు. నౌకాయాన శక్తిలో తదుపరి దశలో ప్రవేశించే సమయం ఆసన్నం కావడంతో నౌకా నిర్మాణ పరిశ్రమలో నూతన దార్శనికత దిశగా పయనిస్తున్నామని చెప్పారు. ఓడరేవుల ఆధారిత ఆర్థిక వృద్ధికి సాగరమాల ప్రాజెక్టు ఉపకరిస్తుందని చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో భూపాలపల్లి జిల్లా రవాణా అధికారి (డి టి ఓ ) వెంకన్న దుర్మరణం!



భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి)భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని చేల్పూరు గ్రామంలో ఉన్న ఆర్టీవో కార్యాలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో జిల్లా రవాణా అధికారి (డి టి ఓ) వెంకన్న అక్కడికక్కడే మృతి చెందారు.

### వివరాల్లోకి వెళ్తే...

భూపాలపల్లి జిల్లా రవాణా అధికారి వెంకన్న తన విధి నిర్వహణలో భాగంగా రోడ్డుపై వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన రోడ్డు పక్కన నిలబడి ఉండగా, ఒక బొగ్గు టిప్పర్ డి నుండి దూసుకెళ్లింది. ఈ తీవ్రమైన ప్రమాదంలో వెంకన్నకు బలమైన గాయాలు కావడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. జిల్లా రవాణా అధికారి మృతి చెందడంతో భూపాలపల్లి జిల్లాలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

### 15 రోజుల క్రితమే బదిలీపై రాక:

మృతి చెందిన వెంకన్న గత 15 రోజుల క్రితమే జగిత్యాల జిల్లా నుంచి భూపాలపల్లికి బదిలీపై వచ్చారు. ఇక్కడికి వచ్చినప్పటి నుండి ఆయన నిత్యం వాహనాల తనిఖీలు చేపట్టడంతో పాటు, జిల్లాలోని ప్రైవేట్ పాఠశాల బస్సులకు సైతం ఫిట్‌నెస్ చేయించారు. జిల్లాకు బదిలీపై వచ్చి రాగానే తనదైన శైలిలో ముద్ర వేసుకున్న అధికారి వెంకన్న, ఇలా రోడ్డు ప్రమాదంలో అకస్మాత్తుగా చనిపోవడం పట్ల పలువురు తీవ్ర దిగ్భ్రాంతిని, సెంటిమెంట్‌ను వ్యక్తం చేస్తున్నారు.

### మరొకరికి తీవ్ర గాయాలు.. కేసు నమోదు:

ఇదే ప్రమాదంలో ఆర్టీవో ఆఫీస్‌లో ఏదో ఒక పని నిమిత్తం వచ్చిన రజిత అనే మహిళకు సైతం తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా, వెంకన్న మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు. ఈ ఘోర ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి.. సోఫీనగర్ గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 21(లోకల్ గైడ్)విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజన నాణ్యతను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించేందుకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి బి. వెంకటేశ్వర్లు సోమవారం ఉదయం సోఫీనగర్‌లోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన హాస్టల్ గదులు, వంటశాల, పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, వసతుల విషయంలో రాజీపడకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.తనిఖీల్లో భాగంగా అదనపు కలెక్టర్ విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. అనంతరం వారి విద్యాభ్యాసం, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై ముచ్చటించారు. మెనూ ప్రకారం ప్రతిరోజూ రుచికరమైన, పౌష్టికాహారం అందుతున్నదా లేదా అని విద్యార్థులను అడిగి నిర్ధారించుకున్నారు.చదువులో ఏవైనా సందేహాలు ఉన్నా, సమస్యలు ఎదురైనా వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల సంక్షేమం, పాఠశాల అభివృద్ధి విషయంలో ఉపాధ్యాయులు, అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ పరిశీలనలో ప్రిన్సిపాల్ డానియల్, ఎం. ఈ. ఓ పద్మ, ఉపాధ్యాయులు కల్పన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ :-



ఉట్నూర్ :(లోకల్ గైడ్) ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారిని కలిసిన ఉపసర్పంచ్లు వారి చెక్ పవర్ పై వస్తున్న వార్తల పట్ల ఎమ్మెల్యే గారికి వివరించారు,ప్రభుత్వం తరుపున ఉపసర్పంచ్ల సమస్యలు పరిష్కారానికి తోడుండాలని కోరారు.ఎమ్మెల్యే గారికి ఉపసర్పంచ్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని అధికారులు,సర్పంచ్, ఉపసర్పంచ్ల ఐక్యతతో గ్రామం అభివృద్ధి చెందుతుంది అని,మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ల ఫోరమ్ జిల్లా ఇంచార్జి మొహమ్మద్ మోబిన్, మండల అధ్యక్షుడు వెడ్మ కొద్దు పటేల్,అన్ని గ్రామాల ఉపసర్పంచ్లు, కాంగ్రెస్ నాయకులు అన్సారీ ఉన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం, ఫాదర్స్ డే సందర్భంగా కరీంనగర్‌లో రిటైల్‌స్పార్క్ యాప్ అవగాహన కార్యక్రమం




లోకల్ గైడ్ :కరీంనగర్: జూన్ 21:అంతర్జాతీయ యోగా దినోత్సవం మరియు ఫాదర్స్ డే సందర్భంగా కరీంనగర్ పట్టణంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో కలిసి రిటైల్‌స్పార్క్ యాప్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సినీ హీరో, గాయకుడు, దర్శకుడు, ఆది లీలా ఫౌండేషన్ ఆర్ట్స్ అండ్ కల్చరల్ జాతీయ అధ్యక్షులు శ్రీ చంద్రహాస్ మాట్లాడుతూ, రిటైల్‌స్పార్క్ యాప్ రైతులు మరియు మహిళా సంఘాల సభ్యులకు అదనపు ఆదాయ మార్గాలను కల్పించి, సంవత్సరానికి రూ.1 లక్ష వరకు ఆదాయం పెంచుకునే అవకాశాన్ని అందిస్తోందని తెలిపారు. అదే సమయంలో వినియోగదారులకు స్థానిక మార్కెట్‌తో పోలిస్తే తక్కువ ధరల్లో సహజసిద్ధమైన, తాజా కూరగాయలు, పండ్లు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ రిటైల్‌స్పార్క్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, తాజా వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసి, గరిష్ట డిస్కౌంట్‌లను పొందాలని శ్రీ చంద్రహాస్ ప్రజలకు పిలుపునిచ్చారు. రైతుల అభివృద్ధి, మహిళల ఆర్థిక సాధికారత, ఆరోగ్యకరమైన ఆహారం ప్రతి కుటుంబానికి అందించడం రిటైల్‌స్పార్క్ లక్ష్యమని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రారంభ ఆఫర్‌ను ప్రకటించారు. జూలై 15, 2026 వరకు వినియోగదారులకు కేవలం రూ.1కే ఒక కిలో తాజా కూరగాయలు అందించే ప్రత్యేక ఆఫర్ అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక 14 డివిజన్ కార్పొరేటర్ శ్రీ గడ్డి ప్రదీప్ కుమార్ గారు, స్థానిక బిజెపి నాయకులు శ్రీ గుంజేటి శివ కుమార్ మాజీ ఎంపిటిసి గారు, స్థానిక నాయకులు జిట్టవేణి పరుశురాం గారు బూర కుమారస్వామి గారు, మరియు వేముల వెంకటేశం గారు మరియు ముకుంద రావు గారు ప్రజాప్రతినిధులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యురాలు నాయకులు, యార్డ్ ఎన్‌జీఓ చైర్మన్ శ్రీ రవి కొంకటి, రిటైల్‌స్పార్క్ యాప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ బాకి బైరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు."రైతు నుంచి నేరుగా కుటుంబానికి -- రైతుకు లాభం, మహిళలకు ఆదాయం, ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం" అనే నినాదంతో రిటైల్‌స్పార్క్ సమాజాభివృద్ధికి కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు.

## అయ్యప్ప నగర్‌లో నీటి సమస్యకు తక్షణ పరిష్కారం: కౌన్సిలర్ చిరిదిరాల అరుణ-జ్ఞానేశ్వర్ చొరవ



లోకల్ గైడ్ మహబూబాబాద్ మహబూబాబాద్ మున్సిపాలిటీలో? తీవ్రమైన ఎండల కారణంగా తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న 19వ వార్డు ప్రజలకు కౌన్సిలర్ చిరిదిరాల అరుణ-జ్ఞానేశ్వర్ తక్షణ ఉపశమనం కలిగించారు.వివరలోకి వెళితే,19వ వార్డు అయ్యప్ప నగర్‌కు చెందిన స్థానికుడు నవీన్ తమ ప్రాంతంలో ఎదుర్కొంటున్న తీవ్ర నీటి సమస్యపై కౌన్సిలర్ చిరిదిరాల అరుణ-జ్ఞానేశ్వర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గ్రహించిన కౌన్సిలర్ వెంటనే స్పందించారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడి, యుద్ధప్రాతిపదికన మున్సిపల్ వాటర్ ట్యాంకర్‌ను ఏర్పాటు చేయించి అయ్యప్ప నగర్ వాసులకు తాగునీటిని సరఫరా చేయించారు.

### శాశ్వత పరిష్కారానికి హామీ:

ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఎండ తీవ్రత దృష్ట్యా వార్డులో ఎక్కడా నీటి ఎద్దడి రాకుండా చూస్తామని, భవిష్యత్తులో అయ్యప్ప నగర్ ప్రాంతంలో ఈ నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.సమస్యను తెలపగానే తక్షణమే స్పందించి నీటి సౌకర్యం కల్పించినందుకు, అలాగే ఎల్లప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నందుకు కౌన్సిలర్ చిరిదిరాల అరుణ-జ్ఞానేశ్వర్ కి నవీన్ మరియు అయ్యప్ప నగర్ స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 22(లోకల్ గైడ్) ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమానికి సంబంధించి జిల్లా ప్రత్యేక అధికారి సమీక్షా సమావేశానికి సిద్ధంగా ఉండాలన్నారు. శాఖలవారిగా చేపట్టిన కార్యక్రమాలు, సక్సెస్ స్టోరీలు, నివేదికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించి "నషా ముక్త్ భారత్ అభియాన్" గోడ ప్రతులను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## యూరియా యాప్ ను రద్దు చేయాలి.



లోకల్ గైడ్ . నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. యూరియా యాప్ ను రద్దుచేసి పెండింగ్ లో ఉన్న రుణమాఫీని, రైతు భరోసాకి నిధులను విడుదల చేసి, పెరిగిన కాంప్లెక్స్ ఎరువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ కి తెలంగాణ రైతు సంఘం నల్గొండ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు నలపరాజు సైదులు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో రైతులందరూ యూరియా యాప్ ద్వారా బుక్ కాక అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ప్రధానంగా సన్నాచిన్న కారు పేద రైతులు చదువు రాక స్మార్ట్ ఫోన్ లేక చదువుకున్న వారికి ఫోన్ ఉపయోగించే పరిజ్ఞానం ఉన్న రైతులకు యాప్ లో స్టాక్ లేక బుక్ కాక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలతో ట్రాక్టర్ల కిరాయిలు పెరిగినవని, దీనికి తోడుగా కాంప్లెక్స్ ఎరువులు ధరలు ఆ మాతం పెరగడం వల్ల పెట్టుబడులు పెరిగి వ్యవసాయానికి దూరమై పేద రైతులు, కౌలు రైతులు పట్టణాలకు వలస వెళ్లే పరిస్థితి నేడు దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన రెండు లక్షల రుణమాఫీ నేటికీ అందరికీ అందలేదని, రెండు విడుతల గతంలో రైతు భరోసా ఇవ్వలేదని యాసంగి రైతు భరోసా రెండు ఎకరాల వరకే ఇచ్చారని అన్నారు .ఈ వాన కాలం రైతు భరోసాతో పాటు ఉన్న మొత్తం ఒకేసారి విడుదల చేయాలని,పెరిగిన ఎరువుల ధరలను,యూరియా యాప్ ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో రైతు సంఘం నాయకులు మేడారపు సైదాచారి, బొల్లు రవీందర్, కండె యాదగిరి, మారెపల్లి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం టౌన్ ఏసీపీ కార్యాలయం ఖమ్మం...



లోకల్ గైడ్ ' ఖమ్మంయువతపై మాదక ద్రవ్యాల దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడాలి: ఖమ్మం ఏసీపీయువత మాదకద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపి రమణమూర్తి అన్నారు. మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నగరంలోని స్టెమ్ పార్క్ జూనియర్ కళాశాల జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్ యువతపై ఆధారపడి ఉందని, యువతపై మాదక ద్రవ్యాల దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడడం మన అందరి బాధ్యత అని అన్నారు.చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతల భారిన పడతారన్నారు. మాదకద్రవ్యాలు సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయవిక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాలని.. కఠినశిక్షలు వుంటాయని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్లు వాటి నుంచి విముక్తి కోసం స్వయంగా ముందుకు వస్తే వారిపై ఎలాంటి నేర విచారణా ఉండదన్నారు. ఉచితంగా వైద్య సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాష్, ప్రిన్సిపాల్ శ్రీధర్ పాల్గొన్నారు.

## రైతులకు నానో యూరియాతో అధిక ఉపయోగం ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి



లోకల్ గైడ్ మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా నరసింహుల పేట మండల కేంద్రంలోని యూరియా పంపిణీ విధానాన్ని పరిశీలించిన ఆత్మ చైర్మన్ రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి నానో యూరియా కు అలవాటుపడితేనే అధిక ఉపయోగం ఉంటుందని ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు నరసింహుల పేట మండల కేంద్రంలోని సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు యాప్ ద్వారా యూరియా పంపిణీ విధానాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడుతూ యాప్ ఉపయోగించడంలో రైతులకు మొదట్లో కొంత ఇబ్బంది ఉన్న తర్వాత యూరియా కోసం పడిగాపులు కాసే విధానం ఉండదని అవసరమైన ప్రతి రైతుకు యూరియా ఏలాంటి ఇబ్బంది లేకుండా అందుతుందని అన్నారు యూరియా వాడకాన్ని క్రమంగా తగ్గించి నానో యూరియా కు అలవాటు పడాలని దానితో రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉపయోగం ఉంటుందని అన్నారు ప్రభుత్వం సూచించిన ఆరు రకాల వరి సన్నాలను మాత్రమే రైతాంగం వేయాలని వాటికి మాత్రమే బోనస్ అందడమే కాకుండ ఇబ్బంది లేకుండా అమ్ముకోవచ్చని, మంగళవారం నుండి రైతు వేదికలలో విత్తనాలు రైతాంగానికి అందుబాటులో ఉండి పారదర్శకంగా పంపిణీ జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాకయ్య,ఏవో వినయ్ కుమార్ రైతులు పాల్గొన్నారు

## MPUPS పొన్నెకల్లు పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి



లోకల్ గైడ్' ఖమ్మం' ముఖ్యఅతిథిగా మంత్రి శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ప్లేటు, గ్లాసు మరియు పెన్ ,నోట్ పుస్తకములు మరియు పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ను పంపిణీ చేయడం జరిగింది.వాటర్ ప్యూరిఫైయర్ ను వరగాని శ్రీనివాసరావు ,ప్లేటు, గ్లాసులను శ్రీ కోటి వెంకటరమణ ,తేలపూడి శ్రీనివాసరావు పెన్నులు నోటు పుస్తకములను వరగాని నాగేశ్వరావు గారు ల సహకారముతో పాఠశాల విద్యార్థులకు అందించనైనది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట వీరభద్రం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రవిగారు పెద్ద పోశీగు ఉపేంద్ర కోట వెంకటేశ్వర్లు పొన్నెకంటి ఉప్పలయ్య మోరు నాగేశ్వరావు దుబాన రాము,మోర్ గోపి ఏఏపిసి చైర్మన్ శ్రీమతి విజయనిర్మల ,గ్రామపంచాయతీ సెక్రటరీ తిలక్ ,అంగనవాడి టీచర్ సునీత గారు ,యుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులు మరియు పొన్నెకల్లు ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులులి పాల్గొన్నారు.

## పాంచజన్యమే టి ఆర్ ఎస్ ప్రధాన సిద్ధాంతం కాందేనపల్లి లో ఘనంగా టీఆర్ఎస్ జెండా పండుగ




నారాయణపేట జూన్ 22(లోకల్ గైడ్) : పాంచజన్యమే టి ఆర్ ఎస్ పార్టీ సిద్ధాంతమని ఆపార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ అన్నారు.సోమవారంనారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం, కాందేనపల్లి గ్రామంలో టీఆర్ఎస్ జెండా పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకు లు మరియు మాజీ ఎంపీ టీసీ జి. శ్రీనివాస్ గౌడ్, టీఆర్ ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. గ్రామ నాయకులు నరహరి, వెంకట్రాములు గౌడ్, అశోక్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, ఆశన్‌పల్లి నారాయణ రెడ్డి, మొగుల్ మడకపల్లె బండ నర్సిములు, విట్లపూర్ బీషప్ప విట్టల్ గౌడ్, గవినోళ్ల జనార్ధన్, మెట్టు నర్సింహా, ఎరుకలి రాములు, రంగయ్య గౌడ్, దొబ్బలి రాములు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాం తాలు, లక్ష్యాలు, పాంచజన్యం కార్యక్రమం గురించి విస్తృతంగా వివరిం చారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం, యువతకు ఉపాధి అవకాశాలు, సామాజిక న్యాయం, రైతు సంక్షేమం వంటి అంశాలపై పార్టీ కట్టు బడి పనిచేస్తుందని తెలిపారు.అలాగే గ్రామాభి వృద్ధి, రైతుల సమస్యల పరిష్కారం, బడుగు బలహీ న వర్గాల అభ్యున్నతి కోసం పార్టీ నిరంతరం ప్రజలతో కలిసి పనిచేస్తుందని పేర్కొ న్నారు. పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాల ని పిలుపునిచ్చారు.కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేశారు.

## ప్రజావాణికి 32.ఫిర్యాదులు



నారాయణపేట జూన్ 22:(లోకల్ గైడ్) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 32 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదా రులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డి.ఆర్.ఓ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో , డి.ఆర్.ఓ.రాజేశ్వరి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా భవన్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ పై కీలక సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి గారు



లోకల్ గైడ్' ఖమ్మం హైదరాబాద్ ఇందిరా భవన్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై పార్లమెంట్ కోఆర్డినేటర్లు, పార్లమెంట్ ఇన్ చార్జ్‌లతో ఆదివారం ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్గారు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ప్రాజజ) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఖమ్మం ఎంపీ శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి గారుపాల్గొన్నారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ప్రక్రియ పురోగతి, పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో శ్రీ సచిన్ సావంత్ ఏఐసిసి కార్యదర్శి శ్రీ అనిల్ కుమార్ యాదవ్రాజ్యసభ సభ్యులు శ్రీ మల్లు రవి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు శ్రీ నగరిగారి ప్రీతమ్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ శ్రీ టి. రామ్మోహన్ రెడ్డి పరిగి శాసనసభ సభ్యులు శ్రీ శంకర్ నాయక్ శాసనమండలి సభ్యులు పార్లమెంట్ కోఆర్డినేటర్లు, ఇన్ చార్జ్‌లు నియోజకవర్గాల వారీగా ప్రజలతో మమేకమవుతూ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో నాయకుల పాత్రపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన పలువురు పార్లమెంట్ నియోజకవర్గాల ఇన్ చార్జ్‌లు, కోఆర్డినేటర్లు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం.. జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన ప్రత్యేక అధికారి అహ్మద్ నదీమ్

### 99 రోజుల కార్యక్రమంపై సమీక్ష -- పెండింగ్ సమస్యల పరిష్కారానికి టైంబౌండ్ చర్యలు చేపట్టాలని సూచన



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 22: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా యంత్రాంగాన్ని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అహ్మద్ నదీమ్ (ఐఏఎస్) అభినందించారు.సోమవారం సిద్దిపేట ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక అధికారి సమీక్ష సమావేశం



నిర్వహించారు.ఈ సందర్భంగా మార్చి 16 నుంచి జూన్ 12 వరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద వివిధ శాఖలు అమలు చేసిన కార్యక్రమాల ఫోటో ప్రదర్శనను పరిశీలించిన ఆయన, కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్న జిల్లా కలెక్టర్ కె. హైమావతిని ప్రత్యేకంగా అభినందించారు.సమీక్షలో వైద్య, వ్యవసాయ, విద్య, గ్రామీణాభివృద్ధి, పోలీస్, ఐసీడీఎస్, ఫుడ్ సేఫ్టీ, సంక్షేమ, పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులు తమ శాఖల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు సమర్పించారు.జిల్లాలో వార్డు, గ్రామ, మండల సభల ద్వారా దాదాపు 19 వేల ఫిర్యాదులు స్వీకరించగా, వాటిని ప్రణాళికాబద్ధంగా, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించాలని ప్రత్యేక అధికారి అధికారులకు సూచించారు. స్థానికంగా పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించి, ఉన్నత స్థాయి జోక్యం అవసరమైన అంశాలను సంబంధిత శాఖలకు పంపించాలని ఆదేశించారు.సామాజిక పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా స్వీకరించబడిన నేపథ్యంలో వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అలాగే వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.జిల్లాలో సాధించిన పురోగతి, పెండింగ్ సమస్యలు, విజయగాథలు, ఎదురైన సవాళ్లపై శాఖల వారీగా సమగ్ర బుక్‌లెట్ రూపొందించాలని ప్రత్యేక అధికారి సూచించారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా యంత్రాంగాన్ని ఆయన అభినందించారు.జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ ప్రత్యేక అధికారి సూచనల మేరకు శాఖల వారీగా సమస్యల పరిష్కారానికి టైంబౌండ్ కార్యాచరణ రూపొందించి అమలు చేస్తామని తెలిపారు.సమావేశం ముగింపులో ప్రత్యేక అధికారి "నషా ముక్త్ భారత్" పోస్టర్‌ను ఆవిష్కరించగా, జిల్లా కలెక్టర్ ఆయనకు చేర్యాల పెయింటింగ్‌ను అందించి సత్కరించారు.

## ఆత్మకూరు మండల పెరిక కుల సంఘం కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షులుగా పోతరాజు రాజు మాజీ ఎంపీటీసీ, ప్రధాన కార్యదర్శిగా లక్కర్సు లింగమూర్తి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్(లోకల్ గైడ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం రిజి. నెం. 766/14 అనుబంధం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం ఎన్నికల రాష్ట్ర అధ్యక్షులు ఘటిక విజయ్ కుమార్ ఆదేశానుసారం హనుమకొండ జిల్లా అధ్యక్షులు రామినేని రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో నీరుకుళ్ళ గ్రామం ఆత్మకూరు మండల కమిటీ ఎన్నికను సుమారు 100 మంది స్వసంఘీలు పాల్గొని అంగరంగ వైభవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన మండల అధ్యక్షులుగా పోతరాజు రాజు తండ్రి మల్లేష్ , గౌరవ అధ్యక్షులుగా అక్కల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా లక్కర్సు లింగమూర్తి , కోశాధికారిగా అంకతి సదానందం, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పత్తిపాక చంద్రశేఖర్ , ముఖ్య సలహాదారులుగా పోతరాజు ఈశ్వరయ్య, అంకతి రవి , ఉపాధ్యక్షులుగా కీత రఘు, తిప్పని అజయ్ ప్రచార కార్యదర్శిగా చిట్టి బొమ్మల తిరుపతి, మీడియా ఇన్చార్జిగా లక్కర్సు రాకేష్ ను మండలంలోని వివిధ గ్రామాల పెరిక కుల సంఘం అధ్యక్షులు వారి కార్యవర్గం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇట్టి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా గౌరవ అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నల్లపు కోటేశ్వర్, కోశాధికారి బుద్దే గణేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్ల ఈశ్వర్ కుమార్ , ఉపాధ్యక్షులు చిట్టి బొమ్మల బిక్షపతి తో పాటు నీరుకుళ్ళ గ్రామ సంఘం అధ్యక్షులు పత్తిపాక చంద్రశేఖర్, పెంచికలపేట అధ్యక్షులు కీతా రజనీకాంత్, కామారం అధ్యక్షులు తిప్పని అజయ్, మల్కపేట అధ్యక్షులు అంకతి బాబు వీరి కార్యవర్గం తో పాటు పోతరాజు రాజేందర్, అంకతి రాజు, సంగతి రమేష్, చిట్టి బొమ్మల రమేష్, చిట్టి బొమ్మల సుభాష్, లతోపాటు సుమారు వందమంది స్వసంగీయులు పాల్గొని మండల కమిటీని హర్షద్వానాల మధ్య ఎన్నుకోవడం జరిగింది.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి...... హానికరమైన విషయాలకు ధైర్యంగా నో చెప్పండి....

### మంచిర్యాల డీసీపీ ఎ భాస్కర్.





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలలో భాగంగా సోమవారం శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విశ్వశాంతి కేరళ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ఎ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులు రూపొందించిన చిత్రాలను పరిశీలించి వారిని అభినందించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతు విద్యార్థుల్లో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం,పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపడుతున్నాయని తెలిపారు.డ్రగ్స్ విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటు అరెస్టులు చేస్తున్నప్పటికీ,కొంతమంది యువత తెలిసో తెలియకో వాటి బారిన పడుతున్నారని పేర్కొన్నారు.విద్యార్థులు రూపొందించిన చిత్రాల ద్వారా డ్రగ్స్ వల్ల ఆరోగ్యం,కుటుంబం,సమాజంపై కలిగే ప్రతికూల ప్రభావాలను చక్కగా వివరించారని అభినందించారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల మానసిక సమతుల్యత దెబ్బతిని,కుటుంబ సభ్యులతో పాటు సమాజానికీ ఇబ్బందులు కలుగుతాయని చెప్పారు.సాధారణంగా చిన్న ఆసక్తితో సిగరెట్ లేదా ఇతర మత్తు పదార్థాలను ప్రయత్నించడం ప్రారంభమై,క్రమంగా అది వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ వ్యసనాల కారణంగా కొందరు దొంగతనాలు వంటి నేరాలకు కూడా పాల్పడే పరిస్థితులు ఏర్పడతాయని వివరించారు.అందుకే విద్యార్థులు చిన్న వయస్సు నుంచే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు జీవితానికి అవసరమైన విలువలను కూడా బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు.ముఖ్యంగా తమకు నచ్చని లేదా హానికరమైన విషయాలకు ధైర్యంగా నో చెప్పడం నేర్చుకోవాలని సూచించారు.చిన్నప్పటి నుంచే నో చెప్పే అలవాటు పెంపొందితే భవిష్యత్తులో సరైన నిర్ణయాలు తీసుకునే వ్యక్తులుగా ఎదుగుతారని తెలిపారు.విద్యార్థులు తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు,మాదకద్రవ్యాలకు సంబంధించిన కార్యకలాపాలను గమనించినట్లయితే వెంటనే తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని,అవసరమైతే డయల్100కు ఫోన్ చేసి పోలీసులకు తెలియజేయాలని సూచించారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు.మంచి పౌరులుగా,బాధ్యతాయుతమైన విద్యార్థులుగా ఎదిగి,మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటంతో పాటు సమాజాన్ని కూడా అప్రమత్తం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాశ్,శ్రీరాంపూర్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్,ఎస్ఐ సంతోష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేట జిల్లాలో సంపర్క్ అభియాన్ విజయవంతం జిల్లా కన్వీనర్ లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్



నారాయణపేట జూన్ 22: (లోకల్ గైడ్) నారాయణపేట జిల్లాలో ప్రధాని నరేంద్రమోడీ 12 ఏళ్ల సుపరిపాలపై నిర్వహించిన సంపర్క్ అభియాన్ కార్యక్ర మం విజయవంతం అయిం దని నారాయణపేట జిల్లా సంపర్క్ అభియాన్ కన్వీన ర్, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కన్వీనర్ గా జూన్ 2 నుంచి 21 వరకు జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహించామన్నారు.అందులో భాగంగా అన్ని వర్గాల ప్రజలను సమ్మిళితం చేసి ప్రధాని నరేంద్రమోడీ 12 ఏళ్ల సుపరిపాలపై వివరించడం జరిగిందన్నారు.అందులో భాగంగా వనమహోత్స వం,ఇంటింటి కి మేధావుల సంపర్కం,ప్రెస్ మీట్లు, మేధా వుల సదస్సులు నిర్వహిం చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్రఅధ్యక్షుడుఎన్.రాంచందర్ రావు,పాలమూరు ఎంపీ డి కే అరుణ,ఎమ్మెల్సీ ఎ వి ఎన్ రెడ్డి,బిజెపి రాష్ట్ర సీని యర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి, బి.కొండయ్య,పగుడాకుల శ్రీనివాసులు,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ పాల్గొని ప్రధాని నరేంద్రమోడీ సుపరిపాలనపై అన్ని వర్గాల ప్రజలకు వివరించడం జరి గిందన్నారు.సంపర్క్ అభి యాన్ లో పాల్గొన్న పార్టీ నాయకులకు,అన్ని వర్గాల సంస్థలకు,మీడియాకు ప్రత్యే క ధన్యవాదాలు తెలిపారు.

## ఇసుక రవాణా అడ్డుకుని కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం

### కూలీలతోనే పని చేయించాలని డిమాండ్



నారాయణపేట జూన్ 22:(లోకల్ గైడ్) నారాయణపేట జిల్లా మాగనూరు పెద్దవాగునుండి రాఘవ కంట్రాక్షన్స్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారని ఆరోపిస్తూ మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వాగులో ఆది,సోమవా రాల్లో వరుసగా రెండు రోజులు ఇసుక రవాణాను అడ్డుకున్నారు. సోమవారం రాఘవ కన్స్ట్రశన్ ఇసుకను జెసిబి లతో తరలిస్తుండగా అక్కడికి చేరుకున్న చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తూ జేసిబి లను టిప్పర్ల ను బయటికి పంపిం చారు.అనంతరంనారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని అక్రమ ఇసుక రవాణా విషయమై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.అక్రమ ఇసుక రవాణానుఅడ్డుకోవాలని,మిషన్లతో కాకుండా కూలీలతో నింపాలని డిమాండ్ చేశారు. అక్రమంగా ఇసుక తరలిస్తు న్న రాఘవ కన్స్ట్రశన్ వారిపై చర్యలు తీసుకోవా లని లేకపోతే ఆందోళన తప్పదని స్పష్టం చేశారు.కార్యక్రమంలో బిఆర్ ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్మల్ పోలీస్...మీ పోలీస్ బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు పారదర్శకంగా తక్షణ పరిష్కారం

### జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 22(లోకల్ గైడ్) సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.....**

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

## ప్రతి ఓటును కాపాడాలి.. బీఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండాలి: మీనాక్షి నటరాజన్

**ఓటు హక్కుపై దాడిని కాంగ్రెస్ తిప్పికొడుతుంది..**

**ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం వద్దు.. ఇంటింటికీ వెళ్లాలి..**

**ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే కుట్రలకు అడ్డుకట్ట వేయాలి..**

**అనుకూల ఓట్లను ఉంచి, ఇతర ఓట్లను తొలగించే యత్నం...**

**వరంగల్పశ్చిమ నియోజకవర్గ దీూా అవగాహన,శిక్షణ సదస్సులో టీపీసీసీ చీఫ్,ఏఐసీసీ ఇంచార్జ్..**




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్22(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఆధ్వర్యంలో హంటర్ రోడ్డులోని డీ కన్వెన్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అవగాహన సదస్సు, ఓటర్ల జాబితా సవరణపై బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. వీరికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.అనంతరం టీపీసీసీ అధ్యక్షుడు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన బీఎల్ఏల శిక్షణ సదస్సులో నేతలు పాల్గొని దిశానిర్దేశం చేశారు.పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...వరంగల్ నగరంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, దేశంలో ప్రజాస్వామ్య విలువలు ప్రమాదంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన ఓటర్లను జాబితాల నుంచి తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.గతంలో ఎన్నోసార్లు ఎస్ఐఆర్ ప్రక్రియలు జరిగినప్పటికీ, ప్రస్తుతం అమలు చేస్తున్న విధానం భిన్నంగా ఉందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు మించిన హక్కు మరొకటి లేదని, దానిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కనుసన్నల్లో ఎన్నికల సంఘం పనిచేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా భావిస్తున్న ముస్లింలు, ఎస్సీలు, ఎస్టీలు, గిరిజన వర్గాల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.పలు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ఓటర్ల జాబితా సవరణల కారణంగా ప్రతిపక్షాలకు నష్టం జరిగిందని పేర్కొన్న ఆయన, ప్రజా ఆగ్రహానికి గురైనప్పుడు ఎంతటి నాయకులైనా ఓటమిని తప్పించుకోలేరని హెచ్చరించారు.ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ...వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో జరుగుతున్న బీఎల్ఏ-2 ఎస్ఐఆర్ ప్రక్రియను అత్యంత అప్రమత్తంగా నిర్వహించాలని ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సూచించారు.ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు జాబితాలో కొనసాగేందుకు కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పనిచేయాలని కోరారు. ముఖ్యంగా పేద ప్రజలు ఈ ప్రక్రియలో మోసపోయే ప్రమాదం ఉన్నందున వారి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఎస్ఐఆర్ ప్రక్రియను ఉపయోగించి బీజేపీకి అనుకూలమైన ఓట్లను నిలుపుకొని, ఇతర వర్గాల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఇప్పటివరకు ఎస్ఐఆర్ అమలైన రాష్ట్రాల్లో భారీ స్థాయిలో ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయని పేర్కొన్నారు.ఎస్ఐఆర్ విషయంలో ఏమరపాటుగా ఉంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించిన ఆమె, ఎన్నికలు సమీపించిన తర్వాత ఓటు నమోదు చేసుకుంటామని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు."మన ప్రభుత్వం ఉంది కాబట్టి అన్నీ సవ్యంగా జరుగుతాయని భావించడం పొరపాటు. ప్రతి కాంగ్రెస్ బీఎల్ఏ, ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించాలి. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలి" అని ఆమె పిలుపునిచ్చారు.తన రాజ్యసభ స్థానానికి సంబంధించిన అంశాన్ని ప్రస్తావిస్తూ, "మొదట ఓట్లను చోరీ చేశారు. తర్వాత నా రాజ్యసభ సీటును చోరీ చేశారు. అవసరమైతే రాజకీయ పార్టీలను కూడా చోరీ చేసే పరిస్థితులు సృష్టిస్తున్నారు" అని విమర్శించారు.బీజేపీకి రాజకీయ, ప్రజాస్వామ్య నైతిక విలువలు లేవని ఆరోపించిన ఆమె, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచి రాజకీయ లబ్ధి పొందేందుకు కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు.ఈ సమావేశంలో దీూా సదస్సు ఇంచార్జ్,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే ఖ= నాగరాజు,వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు రియాజ్,కుసురు పాషా,డీసీసీ అధ్యక్షులు వెంకట్రామ్ రెడ్డి,అయూబ్,టీపీసీసీ ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి లు దుద్దిళ్ల శ్రీనివాస్,నామిండ్ల శ్రీనివాస్ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,జుం శ్రీనివాస్ రావు,పార్టీ ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాకాలంలో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట జూన్ 22: వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల పట్ల వైద్య అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి ఎచ్ ప్రియాంక సూచించారు.సోమవారం జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం సోమవారం జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగింది. వర్షాకాలంలో ప్రభలే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, వైరల్ ఫీవర్, వాంతులు, విరోచనాలు మరియు టైఫాయిడ్ మొదలగు వ్యాధుల నియంత్రణ చర్య లపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశమై వివిధ అంశాలపై అన్ని శాఖల అధికారులతో చర్చించారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కే. జయ చంద్ర మోహన్ మాట్లాడుతూ తీసుకునే చర్యల గురించి జిల్లా అధికా రులకువివరించారు.ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీకాంత్ గ కార్యక్రమం వివరాలు మొత్తం పి.పి.టి. ద్వారా అన్ని శాఖల అధికారులకు వివరించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో నిరంతరంగా డ్రైడే ఆక్టివిటీస్ నిర్వహించాలని సూచించా రు. ప్రతి గ్రామపంచాయతీ, ప్రతి మున్సిపాలిటీలలో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయంతో గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ సర్వేలెన్స్ నిర్వహించాలని శానిటేషన్ చర్యలు చేపట్టా లని సూచించారు. విద్యా ర్థులకు పాఠశాలల్లో, హాస్టళ్లలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమా లు చేపట్టాలని వైద్య శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ సమన్వయ కమిటీ సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు.

# కాంగ్రెస్ నాయకులు రైతులకు క్షమాపణ చెప్పాలి: మాజీ మంత్రి జోగు రామన్నగారు



అదిలాబాద్ జిల్లా జూన్ 22(లోకల్ గైడ్)కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల కారణంగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, అలాంటి పరిస్థితుల్లో రైతాంగానికి అండగా నిలుస్తున్న బీఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ నాయకులు అనవసర విమర్శలు చేయడం దురదృష్టకరమని మాజీ మంత్రి జోగు రామన్న మండిపడ్డారు.సిరికొండ మండలం పొన్న గ్రామానికి చెందిన రైతు పాండురంగ్ జొన్న పంట కొనుగోలు కాకపోవడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో, బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖ. ం. ఝుఝ ఝశీ (కేటీఆర్) వెళ్లారని తెలిపారు. ఈ పర్యటనను కాంగ్రెస్ నాయకులు రాజకీయ కోణంలో చూడడం, వక్రీకరించి మాట్లాడడం యావత్ రైతాంగాన్ని అవమానించే చర్య అని విమర్శించారు.డీసీసీ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను ఖండించిన జోగు రామన్న, కష్టాల్లో ఉన్న రైతు కుటుంబానికి భరోసా కల్పించేందుకే కేటీఆర్ వెళ్లారని చెప్పారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చడంతో పాటు బీఆర్ఎస్ పార్టీ తరఫున రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు.బాధలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించడం రాజకీయమా? అని ప్రశ్నించిన ఆయన, ఇప్పటివరకు రైతు కుటుంబాన్ని పరామర్శించని జిల్లా ఇన్‌చార్జి మంత్రులు, కాంగ్రెస్ నాయకులు రైతుల పక్షాన కాకుండా కక్షపూరితంగా మాట్లాడటం తగదన్నారు. రైతుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు.రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల మొండిగా వ్యవహరిస్తే బీఆర్ఎస్ రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. రైతు ఆత్మహత్యలను ప్రోత్సహించేలా కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# లోక్ అదాలత్ ద్వారా 10,922 కేసులు పరిష్కారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని వరంగల్ పోలీస్ కమిషనర్ అన్నారు. వీటి ద్వారా 10922 కేసులు పరిష్కార మయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 1 కోటి 17 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన మొత్తం కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -1880, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు-2864, ఈ పెట్టి కేసులు -201, డ్రంకెన్ అండ్ డ్రైవ్, మోటార్ వెహికల్ చట్టం కేసులు-5977, సైబర్ కేసులు -197 పరిష్కరించడం ద్వారా బాధితులకు సంబంధించి వివిధ బ్యాంక్ ఖాతాల్లో నిలుపుదల చేసిన 1,17,95,706/- రూపాయలు బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు వెలుబడించిందని తెలిపారు.రాజీ మార్గం రాజా మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగానికి సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయ సేవాధికారులకు ఈ సందర్భంగా సీపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఇసుక,కంకర,మట్టి,యాష్ రవాణా చేసే వాహనాల మీద పైకప్పుఉండేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మధిర టౌన్ సీఐ రమేష్ కు వినతి పత్రం..

అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనకు పిలుపు: సిపిఐ




మధిర :లోకల్ గైడ్ :మధిర మున్సిపాలిటీ పరిధిలో అడ్డు, అదుపు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా ప్రయాణికులను,ప్రజలనుయతులకు గురి చేస్తూ,అతి వేగంగా వాహనాలను నడుపుతున్న ఇసుక,కంకర, మట్టి, యాష్ లారీలు,టిప్పర్లు, ట్రాక్టర్లు కనీసం పై కప్పు లేకుండా వాహనాలను తోలటం వల్ల ప్రయాణికులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు.వీరి అజాగ్రత్త వల్లవారు తీసుకు వెళ్ళి మెటీరియల్స్ రోడ్ల మీద పడి వాహనదారులు ప్రమాదాల బారిన పడిఅనేక మంది క్షతగాత్రులు అవుతున్నారు.కొన్ని సందర్భములలో ప్రాణాలు కోల్పోతున్నారు.ఈ వాహనాల తోలకందారుల వల్ల జరిగేఇబ్బందులను గమనించి వారిపై తగు చర్యలు తీసుకొనవలసి.నదిగా,ముఖ్యంగా ప్రతి వాహనం పై కప్పు ఉండే విధంగా పార్టీ పరంగా కోరుతున్నట్లు తెలియజేశారు.ఈ విషయంపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఉద్యమానికి పిలుపునివ్వనున్నట్లు సిపిఐ నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి, రహీం జిల్లా కార్యవర్గ సభ్యులు ఊట్ల కొండలరావు,మధిర మండల కార్యదర్శి పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు జిల్లాసమితి సభ్యులు,మండల కార్యవర్గ సభ్యులు పంగా శేషగిరి,మంగళగిరి రామానుజం,సిరివెరు శ్రీను, చింతపట్ల కృష్ణ.నాగేశ్వరావు,పాల్గొన్నారు...

# దుందుభి వాగుపై రూ.20 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జికి శంకుస్థాపన

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం,

ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి పట్టుదలతోనే చిరకాల కల సాకారం,

మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం,

నాగర్‌కర్నూల్ అభివృద్ధికి మరిన్ని నిధులు అందిస్తాం,

రాష్ట్ర పంచాయతీరాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తాడూరు మండలం సిర్సివాడ గ్రామం వద్ద దుందుభి వాగుపై రూ.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, జడ్చర్ల ఎమ్మెల్యే అనురుద్ రెడ్డి, తో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క (ధనసరి అనసూయ) సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల నాటి కలను సాకారం చేయడంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అసాధారణమైన పట్టుదలతో కృషి చేశారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ప్రశంసించారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటి సాధన కోసం నిరంతరం శ్రమించే నాయకులు సమాజానికి ఎంతో అవసరమని, అలాంటి నాయకులను ప్రజలు గుండెల్లో పెట్టుకుని ఆదరించాలని మంత్రి సీతక్క తెలిపారు.సిర్సివాడ గ్రామం వద్ద దుందుభి వాగుపై రూ.20 కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ...., ఈ వంతెన నిర్మాణం కేవలం ఒక అభివృద్ధి కార్యక్రమం మాత్రమే కాదని, వేలాది మంది ప్రజల జీవితాలను సులభతరం చేసే చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న కల నేడు నిజమవుతుండడం ఆనందంగా ఉందని బ్రిడ్జి నిర్మాణానికి నాణ్యత ప్రమాణాలు పాటించి వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి, ప్రజలకు జన్మదిన కానుకగా ఈ హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన జరిగేలా చేసిన కృషి అభినందనీయమన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం నిరంతరం శ్రమించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ప్రత్యేక అభినందనలకు అర్హులని కొనియాడారు.ఈ బ్రిడ్జి నిర్మాణంతో నాగర్‌కర్నూల్, జడ్చర్ల నియోజకవర్గాల మధ్య అనుసంధానం మరింత బలపడుతుందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో దుందుభి వాగు ఉద్ధృతంగా ప్రవహించే సమయంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని చెప్పారు. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు, అత్యవసర సేవలు పొందాల్సిన



ప్రజలందరికీ ఈ వంతెన ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.వాగులపై వంతెనలు లేకపోతే గ్రామీణ ప్రాంత ప్రజలు ఎంతటి కష్టాలు పడతారో తనకు బాగా తెలుసని మంత్రి చెప్పారు. తాను కూడా అడవి ప్రాంతం నుంచి వచ్చిన వ్యక్తినేనని, ప్రజల ఇబ్బందులను దగ్గరగా చూసిన అనుభవం తనకు ఉందన్నారు. అందుకే గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారత కోసం అనేక విప్లవాత్మక కార్యక్రమాలు అమలు చేస్తోందని మంత్రి వివరించారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం బలపడుతుందని, కుటుంబం బలపడితే సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని ఆమె తెలిపారు. మహిళలు అందరూ స్వయం సహాయక సంఘాల్లో చేరి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్న స్థాయి వ్యాపారాల నుంచి పెద్ద స్థాయి పరిశ్రమల వరకు మహిళలు ముందుకు రావాలని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.మహిళల అభివృద్ధినే రాష్ట్ర అభివృద్ధిగా భావిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఒకేరోజు సుమారు 8 వేల మహిళా భవనాలకు శంకుస్థాపన జరగడం దేశంలోనే ఒక చారిత్రాత్మక ఘట్టమని తెలిపారు. ప్రస్తుతం ఆ భవనాల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.మహిళలు జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలకు వచ్చినప్పుడు వసతి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రత్యేకంగా మహిళా భవనాలను అనిర్మిస్తున్నామని చెప్పారు. ఒక్కో భవనానికి సుమారు రూ.5 కోట్ల వ్యయంతో ఆధునిక సౌకర్యాలు, సమావేశ మందిరాలు, శిక్షణ కేంద్రాలు, విశ్రాంతి గదులు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే విధంగా ఈ భవనాలు ఉపయోగపడతాయని అన్నారు.రాష్ట్రంలోని ప్రతి మహిళకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. మహిళలు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా వ్యాపార రంగంలో కూడా రాణించాలని కోరారు. ముఖ్యంగా హైదరాబాద్--శ్రీశైలం జాతీయ రహదారి పరిసర ప్రాంతాల్లో పర్యాటకం, ఆహార ఉత్పత్తులు, చేతివృత్తులు, సేవా రంగాల్లో వ్యాపార అవకాశాలను వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.నాగర్‌కర్నూల్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి తెలిపారు. తన శాఖ ద్వారా ఇప్పటికే సీఆర్ నిధుల కింద రూ.30 కోట్లు, ఎంఆర్ నిధుల కింద రూ.13 కోట్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.15 కోట్లు, వివిధ రహదారి అభివృద్ధి పనులకు రూ.84 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు గణనీయంగా మెరుగుపడతాయని హామీ ఇచ్చారు.ఇంకా నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు తన శాఖ నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు.



## ప్రజల చిరకాలిక కోరిక నెరవేరింది ఎంపీ డాక్టర్ మల్లు రవి............

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ...., ఈ ప్రాంత ప్రజల చిరకాలిక కోరిక నెరవేరిన సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దుందుభి వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన జరగడం ఈ ప్రాంత ప్రజలకు చారిత్రాత్మక ఘట్టమని తెలిపారు.

2008లో తాను జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో సిర్సివాడ గ్రామం జడ్చర్ల నియోజకవర్గ పరిధిలో ఉండేదని గుర్తు చేశారు. అప్పటి నుంచే ఈ ప్రాంత ప్రజల రాకపోకల సమస్యలను గుర్తించి వంతెన నిర్మాణం కోసం ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదన్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో చివరకు బ్రిడ్జి నిర్మాణానికి ఆమోదం లభించిందని తెలిపారు.ఈ వంతెన నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డిను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయమని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు జిల్లా వాసి కావడం వల్ల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించారని, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అలాగే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తోందని అన్నారు.విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలు, ఆధునిక సౌకర్యాలతో కూడిన పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోందని ఎంపీ వెల్లడించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఈ ప్రాంతానికి తీసుకురానున్నట్లు ఎంపీ డాక్టర్ మల్లు రవి తెలిపారు.ఎమ్మెల్సీ డాక్టర్ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ....... ఈ ప్రాంత ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న 50 ఏళ్ల చిరకాల స్వప్నం నేడు సాకారం కావడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజల కలను నిజం చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్కకు ఈ ప్రాంత ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్సీ డాక్టర్ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి తెలిపారు.ప్రజల అవసరాలను గుర్తించి, వారి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆయన అన్నారు. రాజకీయాలు అనేవి ప్రజాసేవకు వేదిక కావాలని, నీతి, నిజాయితీ, పారదర్శకతతో ప్రజల కోసం పనిచేయడమే తమ కుటుంబ లక్ష్యమని తెలిపారు. తాను రాజకీయ జీవితంలో అనుసరిస్తున్న విలువలు, సిద్ధాంతాలనే తన కుమారుడు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి కూడా కొనసాగిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్నారని చెప్పారు.ఈ ప్రాంత ప్రజల రాకపోకల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే ఈ వంతెన నిర్మాణం పూర్తయితే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కొత్త ఊపిరి లభిస్తుందని, వ్యవసాయం, వ్యాపారం, విద్య, వైద్య రంగాలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా నాగర్‌కర్నూల్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన నిధులు, సహాయ సహకారాలు అందించాలని మంత్రి సీతక్కను ఎమ్మెల్సీ కోరారు.ప్రజల సంక్షేమం, ప్రాంతీయ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలంతా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వంతెన నిర్మాణం ఈ ప్రాంత చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ఎమ్మెల్సీ డాక్టర్ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## 50 ఏళ్ల కల సాకారం చేసిన మంత్రి సీతక్కకు నాగర్‌కర్నూల్ ప్రజల తరపున కృతజ్ఞతలు

## ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి,

నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న 50 సంవత్సరాల కల మంత్రి సీతక్క చేతుల మీదుగా నెరవేరడం ఎంతో ఆనందంగా ఉందని నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ ప్రజల తరఫున మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎంతో మంది రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు గతంలో ఈ సమస్య పరిష్కారం కోసం ప్రయత్నించినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదని, అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో మంత్రి సీతక్క చొరవతో ఈ కల సాకారం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.నాగర్‌కర్నూల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి సీతక్క ఇప్పటికే సుమారు రూ.1000 కోట్ల మేర నిధులు మంజూరు చేశారని, తాజాగా మరో రూ.20 కోట్ల నిధులను కూడా కేటాయించడం ఆమెకు నియోజకవర్గంపై ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని, ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమం, సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఇందిరమ్మ చీరల పంపిణీతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే విద్య, వైద్యం, ఆరోగ్య రంగాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి తెలిపారు.జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ... సీర్సవాడ గ్రామం వద్ద దుందుభి వాగుపై హై లెవల్ వంతెన నిర్మాణం పూర్తయితే ఊర్కొండ, మాదారం, కల్వకుర్తి ప్రాంతాల ప్రజలకు నాగర్ కర్నూల్ రావడం తో పాటు, నాగర్ కర్నూల్ నుండి హైదరాబాద్‌తో పాటు శంషాబాద్ విమానాశ్రయానికి రాకపోకలు మరింత సులభతరం అవుతాయని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ వంతెన నిర్మాణం ద్వారా దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఈ ప్రాంత ప్రజల చిరకాలిక ఆకాంక్షను నెరవేర్చేందుకు కృషి చేసి, వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నందుకు ఆమెను అభినందించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం అనే ద్వంద్వ లక్ష్యాలతో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి వర్గానికి సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ..... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా పనిచేస్తోందని అన్నారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన దుందుభి వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర మంత్రి సీతక్క శంకుస్థాపన చేయడం ఆనందదాయకమని, ఈ వంతెన నిర్మాణంతో స్థానిక ప్రజల ఎన్నో ఏళ్ల ఆశ నెరవేరనుందని తెలిపారు.గత ప్రభుత్వాలు ఉమ్మడి పాలమూరు జిల్లాపై తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించాయని, జిల్లాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే ముఖ్యమంత్రి లక్ష్యంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు.గత పాలకులు హామీలకే పరిమితమై ప్రజలను మోసం చేశారని, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి మాత్రం మాటలు కాకుండా చేతల్లో చూపిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ......, రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అందరికీ అక్కలాంటివారని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ఆమె ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా దుందుభి వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం అభినందనీయమని తెలిపారు.ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, జడ్చర్ల నియోజకవర్గాల ప్రజలకు



రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రయాణ సమయం తగ్గి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఈ సమస్యకు ప్రజా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతోందని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. పేద మరియు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సంక్షేమ పథకాల అమలుతో పాటు విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల అభివృద్ధి వంటి కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి అవసరాలకు అనుగుణంగా పాలన అందిస్తున్న ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఈ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో 160 ఫిర్యాదులను పరిష్కరించాలి - ప్రజావాణిలో ప్రజల సమస్యలపై సంక్షేమ పథకాలు

- ప్రజా ఫిర్యాదులు. పెండింగ్ లో ఉంచకుండా వేగవంతంగా పరిష్కరించాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :వికారాబాద్ జిల్లాలో ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు ప్రభుత్వం ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాలు లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు మరియు సమస్యలకు సంబంధించిన 160 దరఖాస్తులను అధికారులకు సమర్పించారు.ప్రజల నుండి అందిన వినతులను స్వీకరించి, వాటిని సంబంధిత శాఖలకు పంపిస్తూ నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. భూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, రెవెన్యూ, పింఛన్లు, ఎలక్ట్రిసిటీ, విద్యా శాఖ,ఇందిరమ్మ ఇండ్లు , తాగునీరు, గ్రామ పంచాయతీ తదితర అంశాలపై ఎక్కువ సంఖ్యలో వినతులు అందాయన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రజల సమస్యలను పెండింగ్ ఉంచకుండా పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించాలని ,ప్రతి వినతిని పరిశీలించి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ లు ఉమా శంకర్ ప్రసాద్, వెంకటాచారి, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటూరు, జడ్ పి సి ఇ ఓ సుధీర్, డి ఆర్ ఓ స్వర్ణలత, డి ఆర్ డి ఎ శ్రీనివాస్ జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ధైర్యంగా ఉండండి.. అండగా రక్షణగా షీ టీమ్స్ ఉన్నాయి...

షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,మంచిర్యాల డీసీపీ ఎ భాస్కర్ పర్యవేక్షణలో మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి ఆధ్వర్యంలో మహిళల భద్రతను మరింత బలోపేతం చేయడానికి సోమవారం మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ టౌన్‌షిప్‌లో సింగరేణి పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీమ్ సిబ్బంది మాట్లాడుతు సమాజంలో తెల్లవారుజాము నుండే విధుల నిర్వహణ కోసం రోడ్లపైకి వచ్చే మహిళా పారిశుధ్య కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మహిళలు ధైర్యంగా ఉండాలని,వారికి అండగా,రక్షణగా షీ టీమ్స్ ఉన్నాయని పేర్కొన్నారు.మహిళలకు చట్టపరంగా కల్పించబడిన హక్కులు,వేధింపుల నుంచి ఎలా రక్షణ పొందాలో కార్మికులకు వివరించారు.ఈవ్‌టీజింగ్,సైబర్ నేరాలు,ట్రాఫిక్ నిబంధనలు,షీ టీమ్స్ విధులు,మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు.అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలో తెలియజేస్తు,డయల్100,రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700,మంచిర్యాల జిల్లా షీ టీమ్ నంబర్ 8712659385లను వివరించారు.సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని భరోసా కల్పించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తు రాష్ట్ర వ్యాప్తంగా పటిష్టమైన చర్యలు చేపడుతోందని,మహిళలు ఎటువంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షీ టీమ్ సిబ్బంది,కానిస్టేబుళ్లు సతీష్,జ్యోతి,కాంట్రాక్టర్ గోపాలరావు,సూపర్‌వైజర్ రఘు సింగరేణి పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## వేంసూర్ పోలీస్ స్టేషన్ ఖమ్మం...



లోకల్ గైడ్' ఖమ్మం యువత ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా రూపుమాపేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వేంసూర్ ఎస్సై కవిత అన్నారు. కల్లూరు ఏసీపీ ఆదేశాల మేరకు వేంసూర్ లోని ఆదర్శలపాడు జిల్లా పరిషత్ స్కూల్ విద్యార్థులకు యాంటీ డ్రగ్ పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ...మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి జీవితానికే కాకుండా కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తుపై కూడా తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువు, క్రమశిక్షణ, దేశ సేవ వైపు దృష్టి సారించాలని సూచించారు.యువతను మత్తు పదార్థాల ముప్పు నుంచి రక్షించి, ఆరోగ్యవంతమైన మరియు బాధ్యతాయుత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## ఆశాజ్యోతి ఫౌండేషన్ వారి సహకారం అభినందనీయం.. ఖమ్మంపాడు గ్రామ సర్పంచ్ బట్ట అంజన బాబు..





మధిర జూన్ 22 :లోకల్ గైడ్ ఆశా జ్యోతి ఫౌండేషన్ సహకారంతోయు.పి.ఎస్ ఖమ్మంపాడు విద్యార్థులకుఉచితంగా స్కూల్ బ్యాగ్స్,నోట్ బుక్స్ అందజేతమధిర మండలం యు.పి.ఎస్ ఖమ్మంపాడు విద్యార్థినీ, విద్యార్థులందరికి ఆశాజ్యోతి ఫౌండేషన్ వారు ఉచితంగా స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్స్ అందించటం అభినందనీయమని గ్రామ సర్పంచ్ బట్ట అంజన బాబు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు మేలు చేకూరేలా వేలాది రూపాయలు ఖర్చు పెట్టి బ్యాగులు నోటు పుస్తకాలు అందించటం హర్షించదగిన పరిణామమని ఈ సందర్భంగా ఆశాజ్యోతి ఫౌండేషన్ భాగస్వాములుకోన లక్ష్మీ మోహన్ రావు కి ప్రభుత్వ ఉపాధ్యాయులు వాసిరెడ్డి రామ్మోహన్ రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం మరియు ఈ సంవత్సరం కూడా మా పాఠశాల విద్యార్థులకు సహాయం చేయడానికి ముందుకొచ్చిన ఆశాజ్యోతి ఫౌండేషన్ వారికి మా పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎ.ఎ.పి.సి చైర్మన్ బి.మాణిక్యమ్మ గ్రామ ఉపసర్పంచ్ దొండపాటి ఉషారాణి ఉపాధ్యాయులు ఆర్ బ్రహ్మారెడ్డి, ఎండీ జమీర్,వి.లక్ష్మారెడ్డి వి.లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందాలి:

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 22 (లోకల్ గైడ్)అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. రెండో దశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సోమవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో ఎంపీడీవో లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుడిసెల్లో నివసించే అర్హులైన పేదలందరికీ రెండో దశలో ఇందిరమ్మ ఇండ్లను అందివ్వాలని తెలిపారు. రెండో దశలో మంజూరైన ఇండ్లు, దరఖాస్తుల పరిశీలన, అనుమతించిన ఇండ్లు, ఎంపీడీవో లాగిన్ ల నుండి కలెక్టర్ లాగిన్లకు పంపిన ఇండ్లు, తదితర వివరాలను మండలాల వారిగా ఎంపీడీవోలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. అనుమతుల ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. రోజు వారీగా సంబంధిత రిపోర్టులన్నీ తమకు అందజేస్తూ ఉండాలని వివరించారు. ప్రక్రియలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి: టౌన్ ఎస్సై-2 గాయత్రి



నారాయణపేట జూన్ 22: చెడు వ్యసనాలకు విద్యార్థు లు దూరంగా ఉండాలని నారాయణపేట టౌన్ ఎస్సై 2 గాయత్రి అన్నారు. మాదక ద్రవ్యాల, అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా సోమవారం నారాయణపేట పట్టణంలోని గ్రౌండ్ హైస్కూల్ లో టౌన్ ఎస్సై-2 గాయత్రి పోలీసు సిబ్బందితో కలిసి విద్యార్థు లకు డ్రగ్స్ కు వ్యతి రేకంగా, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అవగా హన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఎస్సై గాయత్రి మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, మత్తు మాత్రలు వంటి మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన వ్యసనాలని అన్నారు. విద్యా ర్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, విద్యాభ్యా సంపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలతో పాటు కుటుం బ, సామాజిక, ఆర్థిక ఇబ్బం దులు ఎదురవుతాయని తెలిపారు. యువత తప్పు డు స్నేహాలు, చెడు అలవా ట్లకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా మాదకద్రవ్యాల విక్ర యాల గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మా ణంలో విద్యార్థులు, తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. సమాజాన్ని మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యా లకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అవ గాహన వాల్పోస్టర్లు ఆవి ష్కరించారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యా యులు, పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ లకు గౌరవ వేతనం అందించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 22: (లోకల్ గైడ్): తెలంగాణ రాష్ట్రంలో గ్రామ సర్పంచ్ లకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గౌరవ వేతనం ను ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు కూడా అందజేయాలని, ఉప సర్పంచ్ ల చెక్ పవర్ ను రద్దు చేయాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని, స్థానిక సంస్థలకు అధిక నిధులను అందజేసి స్థానిక సంస్థల ను బలోపేతం చేయాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి సోమవారం చౌటుప్పల మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు బొమ్మ కంటి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రం ను అందజేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి డిమాండ్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ల ఫోరం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బాత రాజు ధనుంజయ్, ప్రధాన కార్యదర్శి బోయ సదానందం, ఉపసర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి, గడ్డం సత్యం చిన్నం బాలరాజు, ఉప్పునూతుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో రైతాంగం అరిగోస -- ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన ప్రభుత్వం: మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



లోకల్ గైడ్' వైరావైరా నియోజకవర్గం సమావేశం కమ్మ కల్యాణ మండపం నందు జరిగింది. సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తాత మధుసూదన్,తక్కెళ్లపల్లి రవీందర్ రావు పాల్గొన్నారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని, సామాన్య ప్రజలను నట్టేట ముంచిందని బీఆర్ఎస్ పార్టీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేసీఆర్ గారి హయాంలో 'నాట్లకి నాట్లకి' అండగా నిలిచిన రైతుబంధును కాంగ్రెస్ ప్రభుత్వం 'ఓట్ల పండగ'గా మార్చిందని మండిపడ్డారు.వానాకాలం, యాసంగి వస్తున్నా రైతులకు పెట్టుబడి సాయం అందక అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బీమా,రైతు బంధు అటకెక్కాయి.బీఆర్ఎస్ పాలనలో రైతు చనిపోతే దశదినఖర్మ లోపే రూ. 5 లక్షల బీమా సొమ్ము అకౌంట్లలో పడేదని, కానీ నేడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ప్రీమియం కూడా కట్టకపోవడంతో రూ. 1400 కోట్ల ప్రీమియం బాకీ పడిందని విమర్శించారు. రుణమాఫీని కూడా అరకొరగా చేసి రైతులను వంచించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.యూరియా కోసం యాప్‌ల తిప్పలు..నాడు కేసీఆర్ గారి హయాంలో యూరియా బస్తాలు నేరుగా రైతులకు అందుబాటులో ఉంటే, నేడు షాపుల్లో దొరకాల్సిన యూరియాను యాప్‌లలో పెట్టారని, తీరా చూస్తే ఆ యాప్ అస్సలు పనిచేయడం లేదని ఎద్దేవా చేశారు. కల్లాల్లోనే ధాన్యం తడిసిపోయిందని పోయిన యాసంగిలో పండించిన పంటను కొనే నాథుడు లేక, కనీసం గోనె సంచులు కూడా సరఫరా చేయలేక ప్రభుత్వం చేతులెత్తేసిందని, నెలన్నర రోజులుగా రైతులు కల్లాల్లోనే ఉంటూ వర్షానికి ధాన్యం తడిసిపోతుంటే గడగడ వణికిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆడబిడ్డలకు ఇస్తామన్న రూ. 2500 మహాలక్ష్మి పథకం, వృద్ధులకు ఇస్తామన్న రూ. 4000 పెన్షన్, మరియు నిరుద్యోగ భృతి వంటి ఆరు గ్యారెంటీల హామీలన్నీ అటకెక్కాయని నాయకులు దుయ్యబట్టారు. 30 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదని, పైగా హైదరాబాద్‌లో భూములను అమ్ముకుంటూ కాలక్షేపం చేస్తున్నారని ఆరోపించారు.మొన్న జరిగిన వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా తీర్పును అపహాస్యం చేస్తూ, కౌన్సిల్ సమావేశంలో ఒక మహిళా కౌన్సిలర్ అడిగిన ప్రజా సమస్యల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, మున్సిపల్ చైర్మన్ ఆమెను దుర్భాషలాడటం కాంగ్రెస్ అహంకారానికి పరాకాష్ట అని దుయ్యాపట్టారు.కార్యకర్తలందరు కలిసి మెలిసి పనిచేసి బీఆర్ఎస్ జెండాను ఎగరవేయాలని కేసీఆర్ గారి ముఖ్యమంత్రిని చేసి ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## యూరియా సరఫరా పై గణాంకాలు వెల్లడించిన మంత్రి తుమ్మల



( లోకల్ గైడ్' ఖమ్మం)గత వానాకాలం 58,907 ఎకరాల్లో వరి సాగుఈ సీజన్ లో 8,801 ఎకరాల్లో మాత్రమే వరి నాట్లు.గత సీజన్ లో 26.44 లక్షల బస్తాలు యూరియా కొనుగోలఈ సీజన్ లో ఇప్పటి వరకు 23.87 లక్షల యూరియా బస్తాలు కొనుగోలువిస్తీర్ణం తక్కువ ఉన్నా యూరియా స్టాక్ పెట్టుకున్న రైతాంగంరాష్ట్రంలో 85 లక్షల బస్తాల యూరియా నిల్వలు అందుబాటులో యూరియా సరఫరా పై రాష్ట్ర ప్రభుత్వాన్ని భదనం చేసే ప్రతిపక్ష పార్టీలకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల వాస్తవ గణాంకాలు వెల్లడించారుగత వానాకాలం ఇదే సమయానికి 58,967 ఎకరాల్లో వరి నాట్లు వేయగా ఈ సీజన్ లో ఇప్పటి వరకు కేవలం 8,801 ఎకరాల్లో మాత్రమే వరి నాట్లు వేసారువిస్తీర్ణం తక్కువ ఉన్నప్పటికీయూరియా కొనుగోళ్లు చూస్తే గత వానాకాలం సీజన్ లో 26.44 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేయగా ఈ సీజన్ లో ఇప్పటి వరకు 23.87 లక్షల బస్తాల యూరియా రైతాంగం కొనుగోలు చేశారు.వర్షాలు లేక వరి నాట్లు అనుకున్న విస్తీర్ణంలో వేయక పోయినా రైతులు ముందస్తుగా యూరియా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకున్నారంటే రాష్ట్ర ప్రభుత్వం యూరియా సరఫరాలో ఎక్కడ లోటు లేదనడానికి ఈ గణాంకాలే నిదర్శనమని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు..రాష్ట్రంలో ప్రస్తుతం 85 లక్షల బస్తాల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు యూరియా బుకింగ్ యాప్ ద్వారా కొనుగోలు చేయాలని ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని రైతులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని యూరియా సరఫరా పై వాస్తవాలను మంత్రి తుమ్మల ప్రకటించారు

## మహిళా సంఘాల అభివృద్ధికి పెద్దపీట -- కడ్తాల్‌లో ఎంపీడీవో కార్యాలయ భవనం ప్రారంభించిన మంత్రి సీతక్క



ఆమనగల్లు లోకల్ గైడ్ జూన్ 22: రాష్ట్రంలో మహిళా సంఘాల ఆర్థిక సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు ఏడాదిలో రూ.61 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించడంతో పాటు రూ.14 కోట్ల వడ్డీని ప్రభుత్వం భరించిందని ఆమె వెల్లడించారు.రంగారెడ్డి జిల్లా కడ్తాల్‌లో నూతన ఎంపీడీవో కార్యాలయ భవనాన్ని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి సోమవారం మంత్రి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు.గత ప్రభుత్వం పేదలకు భూములు పంపిణీ చేయకుండా లక్షల కోట్ల విలువైన భూములను కబ్జా చేసిందని ఆరోపించారు. త్యాగాల పునాదిపై నిలిచిన కాంగ్రెస్ పార్టీ అసైన్డ్ భూములను అర్హులైన ప్రజలకు అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని పార్టీ శ్రేణులు సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.వచ్చే నెల నుంచి రాష్ట్రంలో ఒంటరి మహిళలకు పింఛన్లు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శిస్తూ, ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే లక్షలాది రేషన్ కార్డులు, నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, మరో మూడు లక్షల ఇళ్లను అందించనున్నట్లు చెప్పారు.జిల్లాలో 258 గ్రామీణ మహిళా సంఘాల వివోఏ భవనాలను మంజూరు చేశామని, అవసరమైతే మరిన్ని మంజూరు చేస్తామని తెలిపారు. ప్రతి మహిళ మహిళా సంఘంలో సభ్యురాలిగా చేరాలని, మహిళా సంఘాలు వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి బలమైన వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు.మహిళలకు కుట్టు మిషన్లు అందించి అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాల విద్యార్థుల యూనిఫార్మ్‌ల తయారీ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించనున్నట్లు తెలిపారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో మహిళలు తినుబండారాల వ్యాపారాలు ప్రారంభించేందుకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందిస్తామని చెప్పారు.కల్వకుర్తి నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి ఇప్పటికే రూ.100 కోట్లు మంజూరు చేశామని, మరో రూ.100 కోట్లు తీసుకురావడానికి కృషి చేస్తానని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ అబద్ధాల రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలని సూచించారు.పేదలు, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, దేశంలో రైతు రుణమాఫీ అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీతా నరసింహ, ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ రాయికంటి బిక్షపతి, ఉపసర్పంచ్ ఈ రెడ్డి యాదగిరి రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి, జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, డీఆర్‌డీఓ శ్రీలత, ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి తదితర అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## తెలంగాణను ఆగం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం: మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు



ఆమనగల్లు, (లోకల్ గైడ్): జూన్ 22 రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను ఆగం చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు.సోమవారం అచ్చంపేటలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన హరీష్ రావు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డితో కలిసి మార్గమధ్యంలో కడ్తాల పట్టణంలోని ఓ ఎరువుల దుకాణం వద్ద రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లారు. రైతుబంధు సాయం పరిమిత స్థాయిలో మాత్రమే అందుతోందని, యూరియా ఎరువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని తెలిపారు. యాప్ ఆధారిత యూరియా నమోదు విధానం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అలాగే పాల బిల్లులు సకాలంలో అందక పాడి రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు.రైతుల సమస్యలపై స్పందించిన హరీష్ రావు, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు, టై రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం సమర్థవంతంగా కొనసాగించడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం రావాలని రైతులు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్ సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, బీఆర్ఎస్ నాయకులు జోగు వీరయ్య, సర్పంచ్ గోపాల్, గంప శ్రీనివాసులు, రామకృష్ణ, జగదీశ్వర్, శ్రీకాంత్, అమృతం పాండు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# 18వ సారి లయన్స్ క్లబ్ పీఆర్వోగా ఎం.ఏ. పాషా ఏకగ్రీవ ఎన్నిక



ఆమనగల్లు, జూన్ 21 (లోకల్ గైడ్): లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ప్రజా సంబంధాల అధికారి (పీఆర్వో)గా ఎం.ఏ. పాషా వరుసగా 18వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. క్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో ఆయన విశేష కృషి చేయడంతో మరోసారి ఈ బాధ్యతలు అప్పగించారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, విద్యా, సేవా కార్యక్రమాలకు ప్రచారం కల్పించడంలో ఎం.ఏ. పాషా కీలక పాత్ర పోషించారు. యన సేవలను గుర్తిస్తూ అంతర్జాతీయ, మల్టిపుల్ రీజియన్ స్థాయిల్లో అనేక అవార్డులు అందుకున్నారు.తనపై నమ్మకం ఉంచి 18వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు క్లబ్ మాజీ గవర్నర్లు జి. చెన్న కిషన్ రెడ్డి, జూలూరి రమేష్ బాబు, మల్టిపుల్ పాస్ట్ చైర్మన్ ఎస్. నరేందర్ రెడ్డి, రామ్ రెడ్డి లయన్ ఐ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వి. దామోదర్ రెడ్డి, లయన్స్ క్లబ్ కోఆర్డినేటర్ వీరబొమ్మ భిక్షపతి, రీజియన్ చైర్మన్ సందడి జనార్దన్ రెడ్డి, జోన్ చైర్మన్ జూలూరి లింగయ్య, క్లబ్ అధ్యక్షులు మరియు సభ్యులకు ఎం.ఏ. పాషా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా క్లబ్ కార్యకలాపాలకు మరింత ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు.

# ప్రజావాణిలో వచ్చిన వినతులకు సత్వర పరిష్కారం చూపాలి : భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్




కొత్తగూడెం, లోకల్ గైడ్ (భద్రాద్రి జిల్లా బ్యూరో) : ప్రజల సమస్యల పరిష్కారంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ వినతులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందనలతో కలిసి స్వీకరించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రజలు ఎదుర్కొంటున్న వ్యక్తిగత, సామూహిక సమస్యలను శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును బాధ్యతాయుతంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం ద్వారా సమస్యల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, వెంటనే పరిష్కరించగల అంశాలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. మిగిలిన సమస్యలను నిర్ణీత గడువులో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతి సమస్య వెనుక ఉన్న మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని, ప్రజాసేవలో పారదర్శకత, జవాబుదారీతనం అత్యంత అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రజలు తమ వినతులతో పాటు అవసరమైన ఆధార పత్రాలు సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని తెలిపారు. ప్రజావాణిలో ఉపాధి, గృహనిర్మాణం, మత్స్య సహకార సంఘాల ఏర్పాటు, ఉపాధ్యాయుల సేవా అంశాలు తదితర సమస్యలపై పలు వినతులు అందగా, వాటిని పరిశీలించిన కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యల నిమిత్తం ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యాధికారుల హాజరు, సేవలపై కలెక్టర్ అంకిత్ సమీక్ష వైద్య సేవల్లో నిర్లక్ష్యం సహించం : భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్

**వైద్యాధికారులు ప్రధాన కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలి**

**మాతృ మరణాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**



పాల్వంచ : లోకల్ గైడ్ (భద్రాద్రి జిల్లా బ్యూరో) : జిల్లాలో వైద్య సేవలు ప్రజలకు నిరంతరాయంగా అందేలా అన్ని వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది విధిగా ప్రధాన కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా వైద్యాధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది విధి నిర్వహణ, హాజరు మరియు సేవల అందజేతపై జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధి సమయాలను కచ్చితంగా పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల చోటుచేసుకున్న మాతృ మరణాల ఘటనల నేపథ్యంలో ప్రతి వైద్యాధికారి మరింత బాధ్యతతో పనిచేయాలని, గర్భిణీల ఆరోగ్య పర్యవేక్షణ, అత్యవసర వైద్య సేవలు, రెఫరల్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్‌కు కలెక్టర్ ఆదేశించారు. సమయపాలన పాటించని వైద్యాధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వైద్య అండ్ ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తామని, జిల్లాలోని అన్ని ఆరోగ్య సంస్థల్లో సిబ్బంది హాజరు, వైద్య సేవల నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఎంహెచ్‌వో డాక్టర్ తుకారాం రాథోడ్, జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి.. రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ మంత్రి గడ్డం వివేకానంద.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)యువత ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించే విధంగా పట్టుదలతో కృషి చేయాలని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.సోమవారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతు యువత లక్ష్యాలను ఉంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు.టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని,ఈ నేపథ్యంలో అభ్యర్థులు జర్మన్ భాషను ఇష్టంగా నేర్చుకోవాలని తెలిపారు.ఉద్యోగాలు పొందిన వారు తమ తల్లిదండ్రులను సంతోషంగా చూసుకోవాలని,ఇతరులకు ఆదర్శంగా నిలిచి మరింత మందికి అవకాశాలు కల్పించేలా కృషి చేయాలని తెలిపారు.విదేశాలలో స్థానిక నిబంధనల ప్రకారం నడుచుకోవాలని,పనిలో బాస్ మేనేజ్మెంట్ 70శాతం ఉంటే పని 30శాతం ఉంటుందని,అభ్యర్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని,జర్మనీలో నైపుణ్యం కలిగిన యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు.జర్మనీలో వారానికి కేవలం 32నుండి 35గంటల పని సమయం మాత్రమే ఉంటుందని,మిగతా సమయంలో ఇతర నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.యువతలో క్రమశిక్షణ,పట్టుదల,లక్ష్యసాధనపై దృష్టి ఉండాలని,జర్మన్ భాషను నేర్చుకోవడానికి ప్రతిరోజు సాధన చేయాలని సూచించారు.జర్మనీలో ఉద్యోగం సాధించాలనే స్పష్టమైన లక్ష్యంతో శిక్షణ పొందితే విజయం సాధిస్తారని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతు శిక్షణ కేంద్రంలో అందిస్తున్న జర్మన్ భాషా శిక్షణను ఏకాగ్రతతో నేర్చుకోవాలని,కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు.భాష శిక్షణను నిదానంగా,స్పష్టంగా నేర్చుకోవాలని శిక్షణ కాలం పూర్తి అయ్యేసరికి భాషపై పట్టు సాధించాలని,నైపుణ్యం సంపాదించాలని తెలిపారు.విదేశాలలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, శిక్షకులు,యువత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు,జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్,ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.చెన్నూరు పట్టణానికి చెందిన లింగ కృష్ణ తాను టైల్స్,మార్బుల్ వ్యాపారం నిర్వహిస్తున్నానని,అన్ లోడింగ్ సమయంలో హమాలీలు అధిక ధరలు చెబుతు ఇబ్బందులకు గురి చేస్తున్నారని,ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతు అర్జీ సమర్పించారు.మంచిర్యాల పట్టణానికి చెందిన దోమల చంద్రశేఖర్ తన కూతురు మందమర్రిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో 6వ తరగతి పూర్తి చేసిందని,మంచిర్యాలలోని వసతి గృహానికి బదిలీ చేయాలని కోరుతు దరఖాస్తు అందజేశారు.నెన్నెల మండలం కోనంపేట గ్రామ రైతులు తమకు ముఖ్యమంత్రి గిరి వికాస్ పథకం కింద మంజూరైన బోర్లకు విద్యుత్ కనెక్షన్ ఇప్పించాలని దరఖాస్తు అందజేశారు.మంచిర్యాల పట్టణంలోని ఎన్ టి ఆర్ నగర్ కు చెందిన చిలుక పద్మ తాము ఉంటున్న రేకుల ఇల్లు శిథిలావస్థకు చేరుకుందని,ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని అర్జీ సమర్పించారు.బెల్లంపల్లి పట్టణానికి చెందిన మాగంటి సౌభాగ్యవతి తాను భూభారతి పోర్టల్ లో పాస్ పుస్తకం వివరాల సవరణ కొరకు దరఖాస్తు చేసుకున్నానని,దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని అర్జీ సమర్పించారు.మందమర్రి మండలం అమరవాది కి చెందిన తోటపల్లి లత తన భర్త మరణించినందున జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నానని,ఇప్పించాలని అర్జీ సమర్పించారు.అదేవిదంగా మందమర్రి మండలం గద్దెరాగడి ప్రాంతానికి చెందిన గొట్టె నరేందర్ బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లిలో అనుమతులకు మించి మట్టి తవ్వకాలు జరిగాయని,ఈ విషయమై పూర్తి విచారణ చేపట్టాలని దరఖాస్తు అందజేశారు.జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన సముద్రాల శంకర్ తమ గ్రామంలోని చెరువులపై జరిగిన అక్రమ ఆక్రమణలను తొలగించి చెరువులను పునరుద్ధరించాలని,శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలని దరఖాస్తు అందజేశారు.అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈనెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్,వైద్యాధికారులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈనెల 29,30లలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని,సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో 5సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా1వేయి 836సిబ్బంది 459బూత్ ల ద్వారా పోలియో చుక్కల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.పోలియో వ్యాక్సిన్ సురక్షితమైనదని,అనారోగ్యంగా ఉన్నవాళ్లు కూడా ఈ వ్యాక్సిన్ వేసుకోవచ్చని తెలిపారు.వర్షాకాలం దృష్ట్యా నీటి జనిత,కీటక జనిత వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని,అన్ని శాఖల సమయంతో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లాను పోలియో రహిత,ఆరోగ్య మంచిర్యాల గా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.

# ఉపాధి , వ్యవసాయ కూలీలకు కనీస వేతన చట్టం వర్తింపచేయాలి

**తక్షణమే ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలి**

**అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం డివిజన్ కార్యవర్గం డిమాండ్**




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 22 : ఖమ్మం జిల్లాలో వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని వర్తింపచేసి అమలు చేయాలని. వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సంవత్సరానికి 12 వేల రూపాయలు జీవన భృతి అందజేయాలని , ఉపాధి కూలీలకు సకాలంలో కూలీ డబ్బులు చెల్లించాలని ఉపాధి పని ప్రదేశంలో సమస్యలను పరిష్కరించాలని సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపంథా) అనుబంధ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం( ఏఐపీకే ఎంఎస్) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య , ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఏఐపీకే ఎంఎస్ ఖమ్మం డివిజన్ అధ్యక్షులు కూరాకుల నరసయ్య అధ్యక్షతన , రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ జరిగింది అందులో వారు పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు వ్యవసాయ కూలీల సమస్యలను పట్టించుకోవడం లేదని ఎలాంటి హక్కులు లేని జీవనం వ్యవసాయ కూలీలు గడుపుతున్నారని వారి కుటుంబాలు దయనీయ స్థితిని ఎదుర్కొంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం ఎన్నికల్లో ఇస్తానన్న జీవన భృతి 12,000 రూపాయలతో పాటు వ్యవసాయ కూలీల పిల్లలకు ఉచిత విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 10 లక్షల రూపాయలు ఇవ్వాలని,పని ప్రదేశంలో టెంట్లు,మంచినీరు, ఓ ఆర్ ఎస్ దూర ప్రాంతాలకు రవాణా సౌకర్యం ఖర్చులు ఇవ్వాలని,ఇతర సౌకర్యాలు అందించాల్సిన అవసరం ఉందని వారు తెలంగాణ , కేంద్ర ప్రభుత్వాన్ని వెంకయ్య , హనుమంతరావు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో( ఏఐపీకేఎంఎస్) ఖమ్మం డివిజన్ కార్యదర్శి కేలోత్ పాపారావు, భూక్య శంకర్. రావుల నాగేశ్వరరావు, చల్ల రాజు , పొట్లపల్లి కృష్ణ, బానోతు రాము, ఆడెపు సత్యనారాయణ, లింగన బోయిన రామ్మూర్తి, గోపగాని ముత్తిలింగం , లింగన బోయిన రామారావు, పల్లి లక్ష్మి, లింగన బోయిన నాగేశ్వరరావు, ఆడెపు సంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి ఎంపీడీవో గా బి. పద్మ భాద్యతలు స్వీకరణ




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 22 : కారేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో )గా బి. పద్మ సోమవారం నాడు భాద్యతలు స్వీకరించారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో ఎంపీవో గా విధులు నిర్వహిస్తున్న ఆమె పోదోన్నతి పొంది కారేపల్లి మండలానికి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇంచార్జి ఎంపీడీవో గా విధులు నిర్వహించిన మల్లెల రవీంద్ర ప్రసాద్ నుంచి ఆమె భాద్యతలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, మండల పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో బి. పద్మ కు శు భాకాంక్షలు తెలియజేశారు.

# కారేపల్లి మండల కేంద్రంలో దొంగల హల్ చల్...



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 22 : మండలాకేంద్రం బస్టాండ్ సెంటర్ లో నివాసం ఉంటున్న కేతిమాల్ల సారయ్య ఇంటి ముందు నిద్రిస్తున్న సమయంలో దుండగులు ఇంటి వెనకాల నుంచి ప్రవేశించి బీరువాలో ఉన్న 5 తులాల బంగారాన్ని అపహరించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. బాధితుల వివరాల ప్రకారం ఇంటి ముందు కుటుంబ సభ్యులు నిద్రిస్తుండగా గుర్తుతెలియని దొంగలు ఇంటి వెనకాల నుంచి లోపలికి చొరబడి ఇంట్లో ఉన్న బీరువాను తెరిచి అందులో ఉన్న సుమారు 5 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు . ఉదయం నిద్రనుండి మేల్కొన్న కుటుంబ సభ్యులు బీరువా తెరిచి ఉండటాన్ని గమనించి పరిశీలించగా బంగారం కనిపించకపోవడంతో దొంగతనం జరిగిందని గ్రహించిన కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆధారాలు సేకరించి, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి పరిష్కరించాలి -జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ప్రజావాణిలో అందిన ప్రతి వినతిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కరించాలని రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదుదారులు వివిధ అంశాలపై అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందిన వినతులను సంబంధిత శాఖల అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా, సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు జిల్లా యంత్రాంగాన్ని నేరుగా సంప్రదించి తమ సమస్యలను తెలియజేసే వేదికగా నిలుస్తోందని అన్నారు. ప్రజల సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అందిన ప్రతి అర్జీని సంబంధిత శాఖాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.

ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం (105) దరఖాస్తులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించినవి (36), ఇతర శాఖలకు సంబంధించినవి (69) దరఖాస్తులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి అనంత రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధిక దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**- యువత మాదకద్రవ్యాల ఉచ్చలో పడి జీవితం నాశనం చేసుకోవద్దు**

**- చెడు స్నేహాల వల్ల గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడితే అనేక రుగ్మతలు బారినపడతారు**

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తీవారీ**



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవంమాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం (జూన్ 17--26, 2026) వరకు జరుగుతున్న అవగాహనా కార్యక్రమం సందర్భంగా, ఈ ఏడాది థీమ్ “నషా ముక్త్ భారత్ అభియాన్ -- వికసిత్ భారత్ కి పహచాన్” ఆధారంగా నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాల్సిన అవసరం అధికారులకు వివరించారు మాదకధవ్యాల్లో సేవించడం సరఫరా చేయడం తయారీ క్రయవిక్రయాలు అన్ని క్రిమినల్ నేరాలను కఠిన శిక్షలు ఉంటాయని పేర్కొన్నారు. యువత మాదక ద్రవ్యాల గంజాయి మత్తు పదార్థాలకు చెడు అలవాటుకు దూరంగా ఉండాలని ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఉమా శంకర్ ప్రసాద్, ట్రైన్ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ జిల్లా అధికారులు సంక్షేమ శాఖ అధికారి మరియు ఇతరలు పాల్గొన్నారు.

## సుతారి మేస్త్రి చిత్తులూరి వీరయ్యకు ఘన నీవాళ్లు అర్పించిన సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 22 : దివంగత సుతారి మేస్త్రి చిత్తులూరి వీరయ్య స్మారక సంతాప సభ కార్యక్రమంలో సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు , రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల , జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు మాజీ దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య , యూత్ కాంగ్రెస్ నాయకులు యన్ఆర్ఐ గేట్ కారేపల్లి గుడిపూడి తిరుమలరావు , సీపీఎం మండల కార్యదర్శి కే.నరేంద్ర , కాంగ్రెస్ నాయకులు జక్కుల కుమార్ , సామినేని తిరుపతిరావు , తన్నీరు రవి , శ్రీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, చిత్తులూరి వీరయ్య నైపుణ్యమైన సుతారి మేస్త్రిగా, అందరితో స్నేహపూర్వకంగా మెలుగుతూ సమాజంలో మంచి గుర్తింపు పొందారని, ఆయన సేవలు, వ్యక్తిత్వం చిరకాలం గుర్తుండిపోతాయని పేర్కొన్నారు.

## ప్రైవేటు స్కూళ్లలో అధిక ఫీజులను నియంత్రించాలి

బి ఆర్ ఎస్ వి



నారాయణపేట జూన్ 22లోకల్ గైడ్,:ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలనీ అధిక ఫీజులు నియంత్రించాలని బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో సోమవారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి లో జిల్లా అధ్యక్షులు కోరం శివరాజ్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కోరం శివరాజ్ రెడ్డి మాట్లా డుతూ జిల్లాలోని ప్రైవేటు స్కూల్స్ లలో వసూలు చేస్తున్న అధిక ఫీజుల దోపిడీ ని అరికట్టాలి. ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టంను అమలు చేయాలనీ కోరారు.ఫీజుల నియంత్రణ విష యంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఘోరమైన విఫలం అయిందన్నారు.కార్పొరేట్, ప్రయి వేట్ స్కూళ్లకు కొమ్ము కాస్తు న్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలం అయ్యారన్నారు.ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యం విడనాడి విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా పెంచుతున్న ఫీజుల వలన విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారనీ తక్షణమే ఆ ఫీజులను నియంత్రించే విధంగా చట్టం తీసుకురా వాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో విద్యార్థి జిల్లా నాయకులు కొలు నరేష్ , వినయ్ రెడ్డి ,సమీర్ , బాబు , వెంకటేష్ ,అభిలాష్ ,లక్ష్మి నారాయణ ,వెంకట్ రెడ్డి ,ఇమ్రాన్ , తౌసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు: ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య



నారాయణపేట జూన్ 22లోకల్ గైడ్,:ట్రిపుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య అన్నారు.సోమవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు అవగాహన కల్పించారు.నారాయ ణపేట జిల్లాలో మైనర్లు వాహనా లు నడపడం, ట్రిపుల్ రైడింగ్ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని, మైనర్లు వాహనాలు నడుపుతూ త్రిబుల్ రైడింగ్ నేపథ్యంలో మైనర్ డ్రైవిం గ్‌పై ప్రత్యేక దృష్టి సారించి నట్లు ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తున్న వారి పై మొత్తం 26 కేసులు నమోదు చేసి 31వేలు జరిమానా విధించడం జరిగింది అని తెలిపారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ 18 సంవత్సరాలు నిండక ముందే ద్విచక్ర వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. మైనర్‌లు వాహనాలు నడిపితే కేవలం వారిపైనే కాకుండా తల్లిదం డ్రులు, వాహన యజమా నులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మోటార్ వాహ నాల చట్టం ప్రకారం మైనర్ వాహనం నడిపితే వాహన యజమానికి భారీ జరిమానా విధించబడుతుందన్నారు.సంబంధిత తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని అన్నారు.వాహన రిజిస్ట్రేషన్ రద్దు చేయడం వంటి చర్య లు తీసుకునే అవకాశం ఉందన్నారు.మైనర్‌కు డ్రైవిం గ్ లైసెన్స్ పొందడంపై నిర్దిష్ట కాలం పాటు అనర్హత విధించబడుతుందన్నారు.యువత, చిన్న పిల్లలు తాత్కాలిక ఉత్సాహంతో, సరైన అనుభవం లేకుండా వాహనాలు నడపడం, త్రిబుల్ రైడింగ్ లో రాష్ గా వాహనాలు నడపడం వల్ల ప్రాణ నష్టం, తీవ్ర గాయాలు సంభవించే ప్రమాదం ఉందని ఎస్ఐ పేర్కొన్నారు. రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియ మాలను కచ్చితంగా పాటిం చాలని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మైనర్ డ్రైవింగ్‌ను ప్రోత్స హించకూడదని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలు, కళా శాలల యాజమాన్యాలు కూడా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు రాజు, నరేష్ పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట.

ప్రజలందరూ ప్రభుత్వం పథకాలను సద్వినియోగం చేసుకోవాలి-ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్.

రాజేంద్రనగర్‌లోని రాయల్ హయత్ కన్వెన్షన్

లో ఘనంగా 'ఇందిరా మహిళా శక్తి' చీరల పంపిణీ.



లోకల్ గైడ్, రాజేంద్ర నగర్ : మహిళల ఆర్థిక, సామాజిక ఉన్నతే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు కొనసాగుతోందని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో రాయల్ హయత్ కన్వెన్షన్ లో "ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళల సాధికారత, వారి ఉన్నతే తెలంగాణ ప్రగతికి అసలైన నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇందిరా మహిళా శక్తి పథకాలు ప్రతి మహిళకూ ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయన్నారు. నియోజకవర్గంలోని మహిళలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. అదే విధంగా రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమారి ఏ. సదాలక్ష్మి మాట్లాడుతూ...మహిళల ఆర్థిక ప్రగతితో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హయాంలో మహిళల ఆర్థిక ప్రగతికి పెద్ద పీట వేశారని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి మహిళకు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు ఈ కార్యక్రమం డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్లు యుగంధర్ రెడ్డి, స్వాతి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు లక్ష్మణ్, విజయ్, విజయేందర్ , ఉపేందర్ , రేణుక , రిసోర్స్ పర్సన్స్, స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది

### శాసన మండలి సభ్యులు కోదండరాం జిల్లా కలెక్టర్ దీపక్ తివారి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



లోకల్ గైడ్,వికారాబాద్ జిల్లా సోమవారం నవాబ్ పెట్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించే మహోత్సవ కార్యక్రమాన్ని అక్షర చేయుత ట్రస్ట్ మరియు ఎస్. జైపాల్ రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యులు కోదండరాం, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, శాసనసభ్యులు కాలే యాదయ్య, అక్షర చేయుత ట్రస్ట్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి లు విచ్చేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు వారితోషికం తో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో అనుభవం ఉన్న ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి మన ఊరి పాఠశాలను ఆదర్శవంతంగా ఉండేలా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించడమే కాకుండా మధ్యాహ్నం నాణ్యమైన భోజనాన్ని అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు, ప్రభుత్వ



పాఠశాలల్లో అల్పాహారం అందించేందుకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించేందుకు విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ... విద్యార్థిని, విద్యార్థులు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే వారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతోపాటు మౌలిక సదుపాయాల కల్పనకై ప్రభుత్వం ఎన్నో నిధులను ఇవ్వడం జరుగుతుందన్నారు. గత సంవత్సరం జిల్లాలో 100 పూర్వ ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కేజీబీవీ, గురుకుల, ఆదర్శ పాఠశాలలతో పాటు వివిధ వసతి గృహాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా అల్పాహారాన్ని కూడా అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిగమించడానికి ఎంతో తోడ్పాటు అందిస్తుందని కలెక్టర్ తెలిపారు.గతంలో కంటే ప్రస్తుతంమెరుగైన సౌకర్యాలైన ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్, డిజిటల్ ఎడ్యుకేషన్ అందుబాటులోకి వచ్చిందని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.తల్లిదండ్రులు పిల్లలను విద్య పట్ల మరింత ప్రోత్సాహాన్ని అందిస్తూ మంచి జీవితాన్ని అందించేందుకు తమ వంతు కృషి ఉండాలని కలెక్టర్ సూచించారు. స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ... జిల్లాను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గురుకుల,ఆదర్శ పాఠశాలలు నెలకొల్పడం వల్ల విద్యా ప్రమాణాలు మెరుగుపడ్డాయని ఆయన అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని అందరూ పూర్తిస్థాయిలో విద్యను అభ్యసిస్తున్నారని ఆయన అన్నారు. 2010వ సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు జ్ఞాపికలను అందించి ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన అన్నారు. గతంలో మూడు దఫాలుగా ఎమ్మెల్సీగా ఉన్న యాదవ రెడ్డి అధిక నిధులను వెచ్చించి రోడ్ల సౌకర్యం కల్పించడంలో కృషి చేశారని అన్నారు. ప్రస్తుతం రోడ్ల అభివృద్ధికి 10 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థినీలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దారునివాగు తండాకు తాగునీటి ఊరట.

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో బోర్ మోటర్ ఏర్పాటు.

- జైరాం తండా(ఐ) గ్రామ సర్పంచ్ సురేష్.



లోకల్ గైడ్ తాండూర్ జైరాం తండా (ఐ) గ్రామ పంచాయతీ పరిధిలోని దారునివాగు తండా ప్రజలకు కొత్త బోరు మోటర్ వేయడంతో తాగునీటి సమస్య నుంచి ఉపశమనం లభించిందని గ్రామ సర్పంచ్ సురేష్ తెలిపారు. ఎమ్మెల్యే శ్రీ బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో ఎల్ఎన్ఆర్ యువసేన అధ్యక్షులు లోంకా నర్సింలు ఆధ్వర్యంలో తాగునీటి బోర్‌కు మోటర్ ఏర్పాటు చేశామన్నారు. తండా ప్రజలు ఎన్నో రోజులుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని... సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు సహకరించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సదుపాయం కల్పించడం అభినందనీయమన్నారు.బోర్ మోటర్ ఏర్పాటు చేయడంతో తండా ప్రజలకు తాగునీరు అందుబాటులోకి వచ్చిందని, దీంతో వారి ఇబ్బందులు తొలగి ఉపశమనం కలిగిందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్ఎన్ఆర్ యువసేన అధ్యక్షులు లోంకా నర్సింలు, స్థానిక సర్పంచ్ సురేష్, ఉపసర్పంచ్ సంతోష్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పరశురామ్, వార్డు సభ్యులు రవి, అజీజ్, శంకర్, నాను నాయక్, హిర్య నాయక్, శ్రీనివాస్, శ్రీకాంత్, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## : రైతులకు గుడ్ న్యూస్.



( లోకల్ గైడ్" ఖమ్మం') జిల్లాకో ఇంటిగ్రేటెడ్ భూ భారతి అమలురైతు భూమికి చట్టబద్ధమైన రక్షణ, స్పష్టమైన హక్కులు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సోమవారం రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ.. భూ భారతి చట్టం అమల్లోకి వచ్చిన 2025 ఏప్రిల్ 14 నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 3.65 లక్షల పాస్‌బుక్‌లు జారీ చేసినట్లు చెప్పారు. గతంలో పాస్‌బుక్ కోసం రైతులు నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితులకు ముగింపు పలికినట్లు తెలిపారు. రైతు దరఖాస్తు చేసిన వెంటనే పాస్‌బుక్ అందే విధంగా వ్యవస్థను పారదర్శకంగా, వేగవంతంగా రూపొందించామన్నారు. రైతు ఒక్కసారి దరఖాస్తు చేస్తే తిరిగి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. భూ భారతి చట్టంలో పేర్కొన్న విధంగా వ్యవసాయ భూముల క్రయవిక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ జత చేసే నిబంధనను ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఐదు మండలాల్లో పరిస్థితులను మంత్రి సమీక్షించారు. ఈ విధానం విజయవంతంగా కొనసాగుతోందని అధికారులు వివరించగా, అక్కడి అనుభవాలు, సమస్యలను పరిగణనలోకి తీసుకుని త్వరలోనే రెండో దశలో ప్రతి జిల్లాకు ఒక మండలంలో అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఆరు లక్షలకు నోటీసులు

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో మరింత వేగం పెంచాలని మంత్రి ఆదేశించారు. మొత్తం 9.25 లక్షల సాదాబైనామా దరఖాస్తులలో, ఇప్పటి వరకు ఆరు లక్షల దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన దరఖాస్తులకు వచ్చే 15 రోజుల్లో నోటీసులు జారీ పూర్తి చేయాలని, ఆ తర్వాత 30 రోజుల గడువు ముగిసిన వెంటనే అర్హులైన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం సాదాబైనామా అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. దరఖాస్తులు స్వీకరించినప్పటికీ వాటి పరిష్కారానికి 2020 ఆర్వోఆర్ చట్టంలో సరైన నిబంధనలు లేకపోవడం వల్ల వేలాది మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. తమ ప్రభుత్వం నిబంధనలను సవరించి దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టిందన్నారు.

## కష్టకాలంలో తోడుగా బిర్రం టీమ్ కూలిన ఇంటికి 10 వేల ఆర్థిక సాయం

వినాయకపురం దబ్బతోగు కాలనీ బాధితురాలికి భరోసా

ప్రభుత్వం తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

స్వతంత్ర నాయకుల డిమాండ్



లోకల్ గైడ్ : ?అశ్వారావుపేటఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఈదురు గాలుల బీభత్సానికి సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డ నిరుపేద కుటుంబానికి బిర్రం టీమ్ ఆపన్నహస్తం అందించింది. అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామ పంచాయతీ పరిధిలోని దబ్బతోగు కాలనీలో నివాసం ఉంటున్న సున్నం దేవి ఇల్లు ప్రకృతి వైపరీత్యం కారణంగా పూర్తిగా కూలిపోయింది. తలదాచుకునేందుకు నీడ లేక, తిండికి తిప్పలు పడుతూ ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న సామాజిక సేవా సంస్థ బిర్రం టీమ్ తక్షణమే స్పందించింది.మానవత్వం చాటుకున్న బిర్రం టీమ్ సభ్యులుసమాజంలో ఎక్కడ ఆపద వచ్చినా, ఎవరికి కష్టం కలిగినా తామున్నామంటూ ముందుండే బిర్రం టీమ్ సభ్యులు మరోసారి తమ ఉదారతను చాటుకున్నారు. బాధితురాలు సున్నం దేవి దుస్థితిని చూసి చలించిన టీమ్ సభ్యులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించారు. శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెబుతూ తక్షణ అవసరాల నిమిత్తం రూ.10'000/-లు నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ ఆకస్మిక సాయంతో బాధిత కుటుంబానికి పెద్ద ఊరట లభించింది.ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలిఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఇండిపెండెంట్ నాయకులు మాట్లాడుతూ గాలివాన ధాటికి ఇల్లు పూర్తిగా దెబ్బతిని నిరాశ్రయులైన సున్నం దేవి పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్నారు. ప్రభుత్వం, స్థానిక అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి, తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి అర్హత మేరకు ఇందిరమ్మ గృహ పథకం కింద శాశ్వత నివాసం మంజూరు చేయాలని గట్టిగా విజ్ఞప్తి చేశారు. ప్రకృతి విపత్తుల వల్ల సర్వం కోల్పోయే ఇలాంటి నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించాలని కోరారు.గ్రామస్తుల ప్రశంసలు లాభాపేక్ష, ఎలాంటి స్వార్థం లేకుండా నిరంతరం ప్రజా సేవలోనే గడుపుతూ, కష్టాల్లో ఉన్నవారికి కొండంత అండగా నిలవడం బిర్రం టీమ్ ప్రత్యేకత. వారి సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తి మరెందరికో ఆదర్శం అని వినాయకపురం గ్రామ ప్రజలు కొనియాడారు. ?బాధిత కుటుంబానికి భరోసా కల్పించిన ఈ కార్యక్రమంలో ఉప్పల ప్రసాద్, మురళి, నాగమహేశ్వరరావు, లోకం సాంబశివరావు, పొట్టరాజులుమారుతి, రామకృష్ణ, లక్ష్మణరావు, బిర్రం ఉదయకుమార్, రామినేని సురేష్, దిడ్డి వీరబాబు, గాలి రాంబాబు, గెద్దం చిట్టిబాబు, ఉప్పల దుర్గాప్రసాద్, వెంకటరమణ, రొయ్యల సత్యనారాయణ, అల్లం శివగణేష్, మాజీ సర్పంచ్ కన్నమ్మ, చింపాప్ప జోగమ్మ తదితరులు పాల్గొని బాధితులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

## హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ చీఫ్,ఏఐసీసీ ఇంచార్జ్,మంత్రి పొన్నం ఎమ్మెల్యే నాయిని,కూడా చైర్మన్...



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్22(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ , రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య,ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

నూతన కార్యవర్గ సభ్యులు పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల విస్తరణ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సుదీర్ఘ కాలం సేవలందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని పీసీసీ చీఫ్, ఏఐసీసీ ఇంచార్జ్,మంత్రి ఘనంగా సన్మానించి సత్కరించారు. పార్టీ అభివృద్ధికి, కాంగ్రెస్ సిద్ధాంతాల విస్తరణకు ఆయన అందించిన సేవలను నాయకులు కొనియాడారు.

# ప్రజావాణికి 160 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 22 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 160 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్



తో పాటు, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావు , డీఆర్డీఓ సాయన్న, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాసం ముసలయ్యకు రాష్ట్ర పొలిట్ బ్యూరో బాధ్యతలు

తుడుందెబ్బలో భారీ చేరికలు -- యువత ఉద్యమాలకు వెన్నెముక కావాలి : డా. మైపతి అరుణ్ కుమార్



చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండలంలోని తుడుందెబ్బలో ఆదివాసీ నాయకుడు వాసం ముసలయ్య ఆధ్వర్యంలో పలువురు యువకులు తుడుందెబ్బలో చేరారు. ఆదివారం నిర్వహించిన సభ అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సంస్థలో చేరికయ్యారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ, భవిష్యత్ ఉద్యమాలు విజయవంతం కావాలంటే యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ, చట్టాల అమలు, లంబాడీలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాల్లో యువకులు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, ప్రతి గూడెంలో తుడుందెబ్బ విస్తరించి ఉద్యమ స్ఫూర్తి ప్రతి ఇంటికి చేరాలని కోరారు. సభను విజయవంతం చేసిన ఆదివాసీ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తుడుందెబ్బ సీనియర్ నాయకుడు వాసం ముసలయ్యను రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడిగా నియమించగా, ఆదివాసీ యువ నాయకుడు పూనెం వరప్రసాద్‌ను భద్రాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, ఆదివాసీ సీనియర్ నాయకులు కుర్సం రాంబాబు, తుడుందెబ్బ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు ధరబోయిన రమేష్, మహిళా రాష్ట్ర నాయకురాలు వట్టం సుభద్ర, సీనియర్ నాయకుడు తాటి రామకృష్ణతో పాటు శ్యామల తరుణ్, పూనెం రవికిరణ్, కలం శ్రీనివాస్, కోరం భిక్షపతి, ఇర్ప అరుణ్ కుమార్, ఇర్ప అరుణ్ తేజ్, ఇర్ప సాయికిరణ్, కోరం వేణు, మడప అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్నవారికి నేనున్నానంటూ భరోసా

ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా సేవా కార్యక్రమాల్లో కొత్తతండా సర్పంచ్ మంగీలాల్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్ , జూన్ 22 : ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న కొత్త తండా సర్పంచ్ మంగీలాల్ మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుకున్నారు. చిన్నకట్టుగూడెం గ్రామంలో ఇటీవల మరణించిన కుటుంబ సభ్యుల దిశా కర్మల కార్యక్రమాల్లో పాల్గొని బాధిత కుటుంబాలకు పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడిన సర్పంచ్ మంగీలాల్, వారి బాధను పంచుకుంటూ ధైర్యం చెప్పారు. "ఎలాంటి కష్టం వచ్చినా నేను మీకు అండగా ఉంటాను. ప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండటమే ప్రజాప్రతినిధిగా నా బాధ్యత" అని పేర్కొన్నారు. ఆయన మాటలతో కుటుంబ సభ్యులు కొంత మనోధైర్యం పొందారు. అనంతరం గ్రామానికి చెందిన బానోత్ భద్రి దిశా కర్మల సందర్భంగా బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేసి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఆపద సమయంలో ఆర్థికంగా, మానసికంగా తోడ్పాటు అందించడం ద్వారా ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ మాజీ సభ్యుడు లకావత్ లక్ష్మణ్, కొత్త తండా ఉపసర్పంచ్ రవి, గుంపలగూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ శంకర్, బాబురావు, వెంకటేష్, నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావించి ముందుకు వచ్చి సహాయం చేస్తున్న సర్పంచ్ మంగీలాల్ సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు.

## ఎస్సీ లా పట్టభద్రులకు గుడ్ న్యూస్..

## 'అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్' శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మూడు సంవత్సరాల శిక్షణకు ఎంపికైన వారికి నెలకు రూ.3 వేల స్టైఫండ్, పుస్తకాలు--ఫర్నిచర్‌కు రూ.50 వేల ఆర్థిక సహాయం

లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 22: షెడ్యూల్డ్ కులాలకు చెందిన అర్హత గల లా పట్టభద్రుల నుండి 2026-27 సంవత్సరానికి 'అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్' మూడు సంవత్సరాల శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం.డి. హమీద్ తెలిపారు. సిద్దిపేట జిల్లాకు చెందిన ఎస్సీ అభ్యర్థులు ఈ శిక్షణ కోసం జూన్ 20 నుండి జూలై 31, 2026 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు ప్రతి నెల రూ. 3,000 స్టైఫండ్‌తో పాటు పుస్తకాలు, ఫర్నిచర్ కొనుగోలుకు రూ. 50,000 ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు బార్ కౌన్సిల్‌లో సభ్యత్వం పొంది రెండు నుంచి నాలుగు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, 2026 జూలై 1 నాటికి 23 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ. 2 లక్షలకు మించరాదని వెల్లడించారు. అభ్యర్థులు కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, లా డిగ్రీ సర్టిఫికేట్, బార్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ కాపీలను జతపరచాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ జూలై 31 కాగా, అభ్యర్థుల ఎంపిక ఆగస్టు 10న నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. మరిన్ని వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# కార్మికుల సంక్షేమానికి తపించిన మేస్త్రీ వీరయ్య - నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

స్థూపం ఆవిష్కరిస్తున్న సీఐటీయు నేత ముదాం శ్రీను

కార్మికుల హక్కులను కలరాస్తున్న పాలకులు

సీఐటీయు తోనే కార్మికుల సంక్షేమ బోర్డు





ఖమ్మం జిల్లా,కారేపల్లి: లోకల్ గైడ్, జూన్ 22 : కేంద్ర,రాష్ట్ర పాలకులు కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. సోమవారం కారేపల్లి మండల విశ్వనాధపల్లిలో భవన నిర్మాణ కార్మిక సంఘం(సీఐటీయు) సింగరేణి మండల గౌరవ అధ్యక్షులు చిత్తులూరి వీరయ్య సంస్మరణ సభ శనగ రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈసభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సరళీకృతం పేరుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానం 4 లేబర్ కోడ్ లు తీసుకొచ్చిందన్నారు. కార్మిక చట్టాల రద్దుతో యాజమాన్యల దయా దక్షిణ్యాలపై కార్మికుల భవిష్యత్తు ఆధారపడిందన్నారు. 8 గంటల పని నుండి 12 గంటల పని అమలు కానుందని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులకు సీఐటీయు పోరాట ఫలితంగా దేశవ్యాప్తంగా సాధించుకున్న సంక్షేమ బోర్డు పరిధి కుషించే పన్నాగం నడుస్తుందన్నారు. దానిలో భాగంగానే కార్మికుల సంక్షేమానికి వినియోగించాల్సిన వెల్ఫేర్ బోర్డు నిధులను ఇతర రంగాలను తరలిస్తున్నారని తెలిపారు. కార్మికులను అన్యాయం చేసే 4 లేబర్ కోడ్ లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయమని చెప్పిన కాంగ్రెస్ నేడు లేబర్ కోడ్ ల అమలుకు సన్నహాలు చేస్తుందని విమర్శించారు. తన వద్ద పని చేసే కార్మికుల సంక్షేమానికి పరితపించే వ్యక్తి వీరయ్య మేస్త్రీ అని కొనియాడారు. భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముదాం శ్రీను, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు లు మాట్లాడుతూ నిత్యం 100 మందికి పని కల్పించటమే కాకుండా వారి సంక్షేమం చూచే వ్యక్తి కాబట్టే వీరయ్య మేస్త్రీ అందరి అభిమానాన్ని చూరగొన్నారన్నారు. వివాద రహితుడైన మేస్త్రీ వీరయ్య ను రక్షించుకోవటానికి కుటుంబ సభ్యులే కాకుండా సీఐటీయు, సీపీఐ(ఎం) తరుపున ఎంతో పరితపించారని అయినా వీరయ్యను రక్షించలేకపోయామన్నారు. నిర్మాణ రంగంలో తన నైపుణ్యం, రాజీలేనితనంతో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎదిగారని కొనియాడారు. కార్మికుల వేల్ఫేర్ బోర్డు ఏర్పాటు జరిగిన పోరాటాలలో వీరయ్య పాత్ర శ్లాఘనీయమన్నారు. వేల్ఫేర్ బోర్డు నుండి నిర్మాణ కార్మికులకు లబ్ధి చేకూరటానికి తపించే వారన్నారు.

సభకు ముందు కారేపల్లి క్రాస్ రోడ్ లో నిర్మించిన వీరయ్య మేస్త్రీ స్థూపాన్ని భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముదాం శ్రీను అవిష్కరించగా, సీఐటీయు జెండాను మండల అధ్యక్షులు కేలోత్ రవి ఎగరవేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, హమాలీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ముక్కా సీతారాములు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.కె హుస్సెన్, ఉపసర్పంచ్ బొమ్మల ధనమ్మ, ఎస్ఎస్ఎస్ ట్రిక్స్ అధినేత వీరెల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెసు నాయకులు పగడాల మంజుల, తోటకూరి రాంబాబు, అడ్డగోడ ఐలయ్య, తిరుమలరావు, బీఆర్ఎస్ నాయకులు హన్మకొండ రమేష్, బీజేపీ నాయకులు తురక నారాయణ, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు రేగళ్ల మంగయ్య, వల్లభినేని మురళి, వడ్డె అజయ్ బాబు, తలారి దేవప్రకాష్, కరకపల్లి రాయమల్లు, పాసిన్ని నాగేశ్వరరావు, భాగం వెంకటప్పారావు, సీఐటీయు నాయకులు ఎస్.కే.సైదులు, అబ్దుల్ వాహేద్, మున్నా, కిరణ్. ఆదెర్ల వినయ్ కుమార్, ఆరెల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి

కలెక్టర్ తో కలిసి నగరంలో విస్తృత పర్యటన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధులు (లోకల్ గైడ్ ), జూన్ 22 : జిల్లా కేంద్రమైన నిజామాబాద్ నగరంలో ఎక్కడ కూడా పారిశుధ్య సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ సలహాదారు,బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని నివాస



ప్రాంతాలు, ప్రధాన రహదారులలో మురుగు జలాలు, వర్షపు నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర అధికారులతో కలిసి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సోమవారం ఉదయం నగరంలోని ఆయా ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. బోధన్ రోడ్, ఖిల్లా రోడ్డు, ఫ్రూట్ మార్కెట్, దేవీ థియేటర్ చౌరస్తా, ఖలీల్ వాడి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ బిల్డింగ్ తదితర ప్రాంతాలను సందర్శించారు. స్థానికంగా నెలకొని ఉన్న పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు భవన సముదాయాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధాన మార్గాలలోని డ్రైనేజీలను పరిశీలించి, చెత్త చెదారం పేరుకుపోకుండా వెంటవెంటనే శుభ్రం చేయించాలని, వర్షపు జలాలు నిలువ ఉండకుండా సాఫీగా ముందుకు ప్రవహించేలా డ్రైనేజీలపై గ్రిల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. వానల వల్ల రోడ్లపై ఏర్పడే గుంతలను వర్షాకాలం అనంతరం తక్షణమే పూడ్చివేయించాలని, అవసరమైన చోట డ్రైనేజీల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుత వర్షాకాలంలో నగర ప్రజలు ఎక్కడ కూడా ఇబ్బందులు పడకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన పనులు చేపట్టాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా మంచినీటి సరఫరా తీరును నిశితంగా పర్యవేక్షణ జరపాలని అన్నారు. మరో మూడు నెలలకు అవసరాలకు సరిపడా నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని, తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేదని భరోసా కల్పించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన దృష్ట్యా, విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయులు ఆరంభం నుండే నాణ్యమైన విద్యను బోధించాలని ఈ సందర్భంగా హితవు పలికారు. కాగా, పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా ఈసారి నగరంలోని అన్ని డివిజన్లలో స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఒక్కో సర్కిల్ వారీగా 60 డివిజన్లలో డ్రైనేజీలు, రోడ్లను శుభ్రం చేయడం, చెత్తను తరలించడం, పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలను శుభ్రం చేయడం వంటి పనులు పూర్తయ్యాయని అన్నారు. సుమారు 70 లక్షల రూపాయల వ్యయంతో మురుగు కాలువల్లో పూడికతీత పనులను కూడా వేగవంతంగా జరిపిస్తున్నామని, అవకాశం ఉన్న చోట జేసీబీల ద్వారా, మిగితా చోట్ల పారిశుధ్య కార్మికులతో డీసిల్టింగ్ పనులు జరిపిస్తున్నామని తెలిపారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, కార్పొరేటర్ షకీల్, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

## పేదల పొట్ట కొట్టొద్దు..

## నిరుపేదల దుకాణాలను ఖాళీ చేయించడం అన్యాయం

ఎంపీవో, ఉప తహసీల్దార్‌కు వ్యాపార సంఘం అధ్యక్షుడు గంజి కృష్ణ



మిడ్జిల్ జూన్ 22(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండలకేంద్రంలో విగ్రహాల ఏర్పాటు పేరుతో నిరుపేదల దుకాణాల సముదాయాన్ని ఖాళీ చేయించి వారి కుటుంబాలను రోడ్డుపాలు చేయడం అన్యాయమని వ్యాపార సంఘం అధ్యక్షుడు గంజి కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఎంపీవోతో పాటు ఉప తహసీల్దార్‌కు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంవత్సరాలుగా చిన్నచిన్న వ్యాపారాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న పేద కుటుంబాలను ఒక్కసారిగా దుకాణాలు ఖాళీ చేయించాలని ఆదేశించడం మానవత్వానికి విరుద్ధమన్నారు. విగ్రహాల ఏర్పాటు కోసం ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించకుండా పేదల జీవనాధారమైన దుకాణాలను తొలగించేందుకు ప్రయత్నించడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. దుకాణాలపై ఆధారపడి అనేక కుటుంబాలు జీవిస్తున్నాయని, వాటిని తొలగిస్తే కుటుంబ సభ్యులు ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు పేదల పరిస్థితిని అర్థం చేసుకుని మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. విగ్రహాల ఏర్పాటు పట్ల తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే నిరుపేదల ఉపాధికి భంగం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. దుకాణాల సముదాయాన్ని ఖాళీ చేయించే నిర్ణయాన్ని వెంటనే పునఃపరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బాధిత వ్యాపారులు మాట్లాడుతూ, తమ కుటుంబాల భవిష్యత్తు పూర్తిగా ఈ దుకాణాలపైనే ఆధారపడి ఉందని, అధికారులు తమ సమస్యను గుర్తించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో బాధితులు వినతి పత్రాన్ని అందజేశారు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్ జహీర్ రవీంద్ర శ్రీనివాసులు భాస్కర్ వ్యాపార సంఘం నాయకులు, బాధిత దుకాణదారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న మీసేవ కేంద్రాలు

విద్యార్థులు, ప్రజలకు తీరని ఇబ్బందులు

పట్టించుకోని అధికారులు.. మద్దతుగా నిలుస్తున్న స్థానిక యంత్రాంగం?



మిడ్జిల్ జూన్ 22(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండల కేంద్రంల్లోని మీసేవ కేంద్రాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండటంతో విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సమయపాలన పాటించకపోవడం, నిర్దేశిత సమయంలో సేవలు అందించకపోవడం, కార్యాలయాలకు వచ్చిన ప్రజలను గంటల తరబడి వేచి ఉండేలా చేయడం సాధారణంగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఈడబ్ల్యూఎస్, ఇతర ధ్రువపత్రాల అవసరం అధికంగా ఉంది. అయితే మీసేవ కేంద్రాల్లో సరైన సేవలు అందకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఒకే ధ్రువపత్రం కోసం పలుమార్లు కేంద్రాల చుట్టూ తిరగాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. కొన్ని కేంద్రాల్లో సిబ్బంది నిర్ణీత సమయానికి అందుబాటులో ఉండకపోవడం, సాంకేతిక సమస్యల పేరుతో పనులు వాయిదా వేయడం, ప్రజలతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు రోజువారీ పనులను వదిలిపెట్టి మీసేవ కేంద్రాలకు వచ్చినా నిరాశతో వెనుదిరగాల్సి వస్తోందని పేర్కొంటున్నారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన కనిపించడం లేదని, కొందరు స్థానిక అధికారులు మీసేవ కేంద్రాల నిర్వాహకులకు మద్దతుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రజల సమస్యలు మరింత పెరుగుతున్నాయని అంటున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ధ్రువపత్రాల జారీ ప్రక్రియలో జాప్యం కారణంగా స్కాలర్‌షిప్‌లు, అడ్మిషన్లు, ఇతర విద్యా సంబంధిత అవకాశాలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మీసేవ కేంద్రాల పనితీరును పర్యవేక్షించాలని, సమయపాలనతో సేవలు అందేలా చర్యలు చేపట్టాలని ప్రజలు, విద్యార్థులు కోరుతున్నారు. మీసేవ కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక తనిఖీలు చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించే కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పేదవాడికి సొంతింటి కలను దూరం చేయవద్దు

## హనుమకొండ, వరంగల్ జిల్లా వామపక్ష పార్టీల నేతలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్22(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ : పేదవాడికి సొంతింటి కలను దూరం చేసే విధానానికి స్వస్థి చెప్పాలని హనుమకొండ, వరంగల్ జిల్లా వామపక్ష పార్టీల నేతలు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు విన్నవించారు. సోమవారం హనుమకొండ డిసిసి భవన్ లో హనుమకొండ, వరంగల్ జిల్లా వామపక్ష పార్టీల నేతలు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సీపీఎం గాదె ప్రభాకర్ రెడ్డి, సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా, ఎంసిపిఐయు జిల్లా నాయకులు కర్ర రాజి రెడ్డి, సీపీఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్, సీపీఐ హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్ లు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నేతలు మాట్లాడుతూ హనుమకొండ మండలంలోని గుండ్ల సింగారం, గోపాలపురంలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు తొలగించడం ప్రజా ప్రభుత్వం పేదల ఇండ్లు కూల్చడం దారుణమని వారు అవేదన వ్యక్తం చేశారు. ఈ గుడిసెల కూల్చివేతను ఆపేలా తమ ప్రభుత్వంలో ఉన్నటువంటి ప్రజాప్రతినిధులకు వారి ద్వారా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని వారిని కోరారు. వినతి పత్రం ఇచ్చిన కార్యక్రమంలో సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సీపీఎం గాదె ప్రభాకర్ రెడ్డి, సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా, ఎంసిపిఐయు జిల్లా నాయకులు కర్ర రాజి రెడ్డి, సీపీఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్, సీపీఐ హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ ఉద్యోగమేలలకు ఏర్పాట్లు



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 22: జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం వారి ఆధ్వర్యంలో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ, ఉపాధి మరియు శిక్షణ శాఖ ద్వారా ఏర్పాటు చేయబడే విదేశీ ఉద్యోగమేళాకు నిరుద్యోగులు భారీగా తరలివచ్చి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి సూచించారు. న్యూజిలాండ్, జర్మనీ,జపాన్, ఇజ్రాయిల్, దుబాయ్, కువైట్, ఒమన్ తదితర దేశాలలో ఉన్న ఇంజనీర్స్, టెక్నీషియన్స్, సూపర్వైజర్స్, ఫిజియోథెరపిస్టులు, నర్సెస్, డ్రైవర్స్, బైక్ రైడర్స్, కార్పెంటర్స్, మిషన్ వర్కర్స్, హెల్పర్స్, ప్లంబర్ తదితర ఉద్యోగాల కోసం జూలై మొదటి వారంలో విదేశీ ఉద్యోగమేళాను ఉపాధి మరియు శిక్షణ శాఖ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లుగా జిల్లా ఉపాధి కల్పనాధికారిణి వేల్పుల విజేత తెలియజేశారు. విదేశాలలో ఉచితంగా ఉద్యోగాలు కల్పిస్తున్నట్లుగా,జీతం నెలకి డెబ్బై అయిదు వేల నుంచి రెండు లక్షల యాభై వేల వరకు ఉంటుందని తెలిపారు. విదేశీ ఉద్యోగ మేళకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్), అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ), ట్రైనీ కలెక్టర్, డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్, డిఆర్డిఓ, మిగతా జిల్లా అధికారుల అందరి సమక్షంలో విదేశీ ఉద్యోగమేల పోస్టర్స్ ను విడుదల చేశారు. జులై మొదటి వారంలో ఇట్టి విదేశీ ఉద్యోగ మేళా ఉంటుందని తెలియచేశారు.

## బాలసదనాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ కే. హైమావతి -- పిల్లలకు మామిడి పండ్ల పంపిణీ

వేడి ఆహారం, కాచి చల్లార్చిన నీరు తీసుకోవాలని సూచన -- బాలసదనంలో పరిశుభ్రతపై అధికారులకు ఆదేశాలు



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 22:జిల్లా కేంద్రంలోని బాలసదనాన్ని సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కే. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా బాలసదనంలోని పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని మామిడి చెట్లకు కాసిన మామిడి పండ్లను పిల్లలకు పంపిణీ చేశారు.పిల్లలను పలకరిస్తూ భోజనం ఎలా పెడుతున్నారు? పాఠశాలకు క్రమం తప్పకుండా వెళ్తున్నారా? అని కలెక్టర్ ప్రశ్నించగా, ఆహారం బాగా అందిస్తున్నారని, ప్రతిరోజూ పాఠశాలకు వెళ్తున్నామని పిల్లలు తెలిపారు.వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, వేడి వేడి ఆహారాన్ని తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, క్రమశిక్షణతో ధైర్యంగా ఉండాలని, ప్రతిరోజూ యోగా, ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలని పిల్లలకు సూచించారు.బాలసదనంలో రోజువారీ మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని, వ్యాధులు ప్రబలకుండా ఎల్లప్పుడూ పరిశుభ్రతను పాటించాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి శారదను కలెక్టర్ ఆదేశించారు. బాలసదనం పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలని సూచించారు.ఈ సమాచారాన్ని జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

## నేటి నుంచి రైతు వేదికల్లో విత్తన మేళా

కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట జూన్ 22:లోకల్ గైడ్ నారాయణపేట జిల్లాలోని అన్ని గ్రామాల రైతు వేదికల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 23 నుంచి 30 తేదీ వరకు విత్తన మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి ఎచ్ ప్రియాంక తెలిపారు. ఈ విత్తన మేళ ఉద్దేశము రైతులకు తమ పరిధిలో గల రైతు వేదికలలో నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచడానికి వీలు కల్పించడం జరుగుతుందనీ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వరి విత్తనాలకు బోనస్ ప్రకటించి ఈ విత్తనాలను రైతు సాగు చేసే విధంగా ఏడు రకాల వరి విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అవి ముఖ్యంగా బిపిటి 5204, ఆర్ఎన్ఆర్ 15048 హెచ్ఎంటి సోనా, జైశ్రీరామ్, కే ఎం ఎం-1638, కే ఎన్ ఎం -7715, డబ్ల్యూ జీ ఎల్ -44 వరి విత్తనాలు కాకుండా పప్పు దినుసుల విత్తనాలు కంది పెసర మినుములు పూణగింజల పంటలు విత్తనాలైనా ఆముదము నువ్వులు ఇతర కూరగా యలు విత్తనాలు, నానో యూరియా, నానో డి ఏ పి క ఈ విత్తన మేళాలో అందు బాటులో ఉంచి రైతులకు సరసమైన ధరలకు లభించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరిగిందనీ తెలిపారు. రైతులు ఈ విత్తనమేలను సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 'నషా ముక్త్ భారత్ అభియా న్' పోస్టర్ ఆవిష్కరణ




నారాయణపేట జూన్ 22:లోకల్ గైడ్ మాదకద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని, వాటికి దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి ఎచ్ ప్రియాంక పిలుపునిచ్చారు. 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా సోమవారం అవగాహన పోస్టర్ ను ఆమె ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదక ద్రవ్యా ల వినియోగం వల్ల కలిగే సామాజిక, ఆర్థిక, ఆరోగ్యప రమైన నష్టాలపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే కార్య క్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వి నియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 17 నుంచి 26 వరకు 'నషా ముక్త సప్తాహ్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మాదక ద్రవ్యాల నిర్మూలనకై జిల్లా సంక్షేమ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్ర మంలో అడిషన్ కలెక్టర్ శ్రీను, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజేందర్ గౌడ్,డీపీఆర్ఓ రషీద్,జిల్లా మహిళా సాధికా రత కేంద్రం కో-ఆర్డినేటర్ నర్సింహులు, నషా ముక్త్ భారత్ అభియాన్ కమ్యూని టీ ఎడ్యుకేటర్ లక్ష్మీకాంత్, జిల్లా అధికారులు పాల్గొన్నా రు.

## డ్రగ్స్ రహిత సమాజమే మనందరి లక్ష్యం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్







హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్22(లోకల్ గైడ్ న్యూస్):డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే మనందరి ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకోని మత్తు పదార్థాల నియంత్రణ విభాగమైన తెలంగాణ ఈగల్ ఫోర్స్ విభాగం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం కల్పిస్తూ నూతనంగా రూపోందించిన వాల్ పోస్టర్లను వరంగల్ పోలీస్ కమషనర్ సోమవారం అవిష్కరించారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నేటి నుండి వారం రోజులు పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ నిర్వహించే అవగాహన కార్యక్రమాలపై వరంగల్ పోలీస్ కమిషనర్ సిసిఆర్‌బి ఏసిపి డేవిడ్ రాజును అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ముమ్మరంగా ప్రచారం కోనసాగించాలని, ముఖ్యంగా పాఠశాలలు, కళాశాల విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకుగాను పెద్ద సంఖ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పనిచేసే సైనికుడిగా విద్యార్థులను తీర్చిదిద్దాలని, యువతను మత్తు బానిసలుగా మారకుండా యువతను కాపాడుకోవాల్సిన బాధ్యతని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. అనంతరం తెలంగాణ ఈగల్ ఫోర్స్ జారీ చేసిన "ఐయామ్ ఏ యాంటీ డ్రగ్స్ సోల్జర" ఫోటో బూత్‌లో పోలీస్ కమిషనర్ ఫోటో దిగి యువతకు స్ఫూర్తినిచ్చారు.ఈ కార్యక్రమములో ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్‌కుమార్, ఏసిపిలు డేవిడ్‌రాజు, జాన్‌నర్సింహులు, వెంకటేష్, ఇన్స్‌స్పెక్టర్ సంజీవ్‌రావు, దామెదార్ రెడ్డి, మల్లయ్య,సురేష్ పాల్గోన్నారు.

## రైతు మేళా, ముఖ్యమంత్రి సభను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలి... జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్

సభ కోసం 25 ఎకరాల సమావేశ స్థలం, పార్కింగ్, స్టాల్స్ ఏర్పాట్లు

జూన్ 28, 29 తేదీల్లో రైతు మేళా, జూన్ 30న ముఖ్యమంత్రి కార్యక్రమం

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల సమీకరణకు ప్రత్యేక కార్యాచరణ

ప్రతి 250 మందికి ఒక బాధ్యుడితో త్రాగునీటి పంపిణీ ప్రణాళిక అమలు చేయాలి

అన్ని ఖర్చులు నిబంధనల ప్రకారమే నిర్వహించాలి.. ప్రతి వ్యయం ఆడిట్‌కు లోబడి ఉంటుంది

డ్యూటీ పాసులు, వాహన పాసుల తుది జాబితాను 48 గంటల ముందే పోలీసులకు అందించాలి






-ఖమ్మం, జూన్ -22:లోకల్ గైడ్ :జూన్ 28, 29 తేదీలలో నిర్వహించే రైతు మేళా, జూన్ 30న మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొనే సభను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌తో కలిసి కలెక్టర్, చింతకాని మండలంలోని సభా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఐడీఓసీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యక్రమం కోసం భారీ స్థాయిలో సిబ్బందిని వినియోగించాల్సి ఉంటుందని తెలిపారు. అదనపు కలెక్టర్, చింతకాని తహసీల్దార్‌లు సభా స్థలాన్ని పూర్తిస్థాయిలో క్లియర్ చేసి సిద్ధం చేయాలని ఆదేశించారు. సభ నిర్వహణ కోసం మొత్తం 25 ఎకరాల స్థలాన్ని సిద్ధం చేయాలని, అందులో 20 ఎకరాలను బహిరంగ సభకు, 5 ఎకరాలను ప్రదర్శన స్టాల్స్ కోసం కేటాయించాలని సూచించారు. అదనంగా వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని గుర్తించి ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు.జూన్ 28, 29 తేదీలలో రైతు మేళా, జూన్ 30న ముఖ్యమంత్రి కార్యక్రమం నిర్వహించనున్నందున అందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. సుమారు 150 స్టాల్స్ ఏర్పాటు చేయాలని, రైతులతో చర్చించి వాటి స్థలాన్ని ఖరారు చేయాలని తెలిపారు. వేదికను ఏర్పాటు చేసి సమావేశ లేఅవుట్ రూపొందించాలని ఆదేశించారు.సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలకు సంబంధించి ప్రత్యేక రూట్ మ్యాప్‌లు సిద్ధం చేయాలని, రెండు ప్రాంతాలకు వేర్వేరుగా ట్రాఫిక్ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి కార్యక్రమం రోజు సరైన పార్కింగ్, కార్యక్రమ అనంతరం సక్రమంగా తిరిగి పంపించడం వరకు లైజన్ అధికారులు బాధ్యత వహించాలని తెలిపారు. మూడు రోజుల కార్యక్రమాలకు ఆహారం, త్రాగునీటి ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. స్టాల్ సిబ్బంది, శిక్షణ సిబ్బంది, విధుల్లో ఉండే ఉద్యోగులకు ప్రత్యేక ఆహార కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి కార్యక్రమం రోజున బస్సుల సమయాలను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమం ప్రారంభం, ముగింపు సమయంలో నాణ్యమైన ప్యాకెట్ భోజనం అందించాలని తెలిపారు.ఆర్ అండ్ బి శాఖ భూమి లెవెలింగ్, అవసరమైన బ్యారికేడింగ్ పనులు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయంతో సమన్వయం చేసుకొని ఈవెంట్ మేనేజ్‌మెంట్ బృందాన్ని ఖరారు చేయాలని, ఎల్ఈడీ స్క్రీన్లు, సౌండ్ సిస్టమ్‌లు ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, సభా ప్రాంగణంలో ప్రతి 250 మందికి ఒక బాధ్యుడిని నియమించి నీటి పంపిణీ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. స్టాల్స్, ప్రదర్శన ప్రాంతాల వద్ద కూడా త్రాగునీటి సదుపాయాలు కల్పించాలని తెలిపారు.ప్రతి వ్యయాన్ని నిబంధనల ప్రకారం నిర్వహించాలని, అన్ని ఖర్చులు ఆడిట్‌కు లోబడి ఉంటాయని పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, కార్యక్రమం ముగిసిన అనంతరం ప్రైవేట్ స్థలాలను పూర్తిగా శుభ్రపరిచి యథాతథ స్థితిలో తిరిగి అప్పగించాలని ఆదేశించారు. వేదిక నిర్వహణకు ఆర్డీవోను ఇన్‌చార్జిగా నియమించి పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. వ్యవసాయ శాఖ ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వాన పత్రాలు పంపించాలని, డీఆర్ఓ జిల్లా స్థాయి ప్రోటోకాల్ ఏర్పాట్లు పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.అగ్నిమాపక శాఖ అన్ని భద్రతా అంశాలను పరిశీలించాలని, సమాచార పౌర సంబంధాల శాఖ ఆడియో, వీడియో ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని సూచించారు. వేదికపై అతిథులకు అల్పాహారం, భోజన ఏర్పాట్ల కోసం ప్రత్యేక ప్రోటోకాల్ బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు.అవసరమైన డ్యూటీ పాసులు, వాహన పాసులు సిద్ధం చేసి, ఏ పాస్‌కు ఎక్కడి వరకు ప్రవేశం ఉంటుందో స్పష్టంగా పేర్కొనాలని ఆదేశించారు. అవసరానికి 10 శాతం అదనపు పాసులు ముద్రించి సిద్ధంగా ఉంచాలని, కార్యక్రమానికి 48 గంటల ముందు తుది జాబితాను ఖరారు చేసి పోలీసు శాఖకు అందించాలని సూచించారు.విద్యుత్ శాఖ ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, అవసరమైన బ్యాకప్ ఏర్పాట్లు కల్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు తమ సిబ్బందిని పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమానికి వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు.నగర పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ గుర్తించిన స్థలాన్ని పూర్తి స్థాయిలో లెవెలింగ్ చేయాలని, పార్కింగ్ ప్రాంతాలకు ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను పకడ్బందీగా రూపొందించాలని సూచించారు.ముఖ్యమంత్రి హెలికాప్టర్‌తో పాటు మంత్రులు కూడా హెలికాప్టర్ల ద్వారా వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని రెండు వేర్వేరు హెలిప్యాడ్ ప్రదేశాలను గుర్తించాలని, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా హెలిప్యాడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. సభా ప్రాంగణానికి వెళ్లే అన్ని రహదారులను పరిశీలించి అవసరమైన మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన చోట్ల విద్యుత్ స్తంభాల తొలగింపు, చెట్ల తొలగింపు పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. వేదిక సిబ్బంది, బ్యాక్ స్టేజ్ సిబ్బంది విధుల జాబితాలను ప్రత్యేకంగా సిద్ధం చేసి ముందుగానే పోలీసు శాఖకు అందించాలని కమీషనర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మంచి చేస్తే విమర్శలా పాలన చేతకాక అసత్య ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే

ఖబర్దార్ నాయిని రాజేందర్ రెడ్డి..

బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ 4వ డివిజన్ మాజీ అధ్యక్షులు డా.కంజర్ల మనోజ్ కుమార్...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్22(లోకల్ గైడ్ న్యూస్):భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం నందు సోమవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలకు బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా స్పందించారు.పేదల విద్య కోసం సొంత నిధులతో సాయం చేసిన మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దుగ్గంపూడి రంజిత్ రెడ్డి పై విమర్శలు తగదు అని అన్నారు. పేద విద్యార్థులను చదివి పిస్తే ఎందుకు అంత కడుపు మంట నాయిని నీకు దమ్ముంటే ఒక 100 మంది ని చదివించు, అధికారం శాశ్వతం కాదు అని అన్నారు. నాయిని రాజేందర్ రెడ్డి.. బీఆర్ఎస్ నాయకులపై అసత్య ఆరోపణలు చెయ్యడం తప్ప నియోజకవర్గ అభివృద్ధి చెయ్యడం లేదు అన్నారు.ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎందుకు నిరుపేదలకు సహాయం చేయడం లేదని ప్రశ్నించారు.దుగ్గెంపూడి రంజిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఇటీవలే హరీష్ రావు చేతుల మీదుగా 11000 స్కూల్ బ్యాగులు, సుమారు 600 మంది పేద విద్యార్థులకు స్కూల్ ఫీజులు చెక్కులను పంపిణీ చేయడంపై విమర్శలు చేసిన నాయిని రాజేందర్ రెడ్డి, కనీసం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఒక్క పెన్సిల్ అయిన అందించారా అని ప్రశ్నించారు.దాస్యం వినయ్ భాస్కర్, రంజిత్ రెడ్డి అన్న పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నం అన్నారు, మాపైఅవాకులు చెవాకులు పేలుతున్నారు మా నాయకులు హరీష్ రావు వస్తుంటే చిల్లర వేషాలు వేసి రాత్రి కి రాత్రి పోలీసులను అడ్డుపెట్టుకొని ఫ్లెక్సీలు చింపినవు, మా బీఆరెస్ నాయకులు జిల్లాకు ఎవరు వచ్చిన భయపడి ప్రెస్ మీట్లు పెట్టి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఇప్పటి వరకు 30 మందికి పైగా బీఆర్ ఎస్ యువ కార్యకర్తలను పోలీస్ లతో అరెస్ట్ చేయించడం , బెదిరింపులు గురిచేయడం ఇది నీ నైజం.భద్రకాళి మాడవిధులు డెవలప్మెంట్ కి నిధులు ఎప్పుడు మంజూరు అయ్యాయి . అపుడు నువ్వు ఎక్కడ ఉన్నావ్, అది మా వినయ్ భాస్కర్ పనులకు అనుమతులు మంజూరు చేపించారు. నీ స్థాయి కి హరీష్ రావు ,కేటీఆర్ గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. ఇష్టానుసారంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ.. నియోజకవర్గ ప్రజలు తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ మాజీ అధ్యక్షులు కొడకండ్ల సదాంత్, నాయకులు పానుగంటి శ్రీధర్, వడిచర్ల ప్రసాద్, గంధ్రకోట రాకేష్ యాదవ్, శ్రీకాంత్ చారి, శ్యామ్ కుమార్, వీపీ రెడ్డి, శేఖర్, ఎల్లేష్, సందీప్ యాదవ్, స్నేహిత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వారి దరఖాస్తు సాధించాలి..,



అదిలాబాద్ జిల్లా జూన్ 22 (లోకల్ గైడ్)ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా అత్యంత ప్రాధాన్యతతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలనీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును సునిశితంగా పరిశీలించి శాఖల వారీగా సమీక్షించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. బాధ్యతాయుతంగా వ్యవహరించి సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, పింఛన్లు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, భూమికి సంబంధించిన సమస్యలపైనే అధికంగా వినతులు నమోదయ్యాయని వెల్లడించారు. అందిన అర్జీలను వెంటనే సంబంధిత శాఖలకు పంపించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ స్రవంతి, జెడ్పి సీఈవో భుక్య రవి, డిఆర్డిఏ రవీందర్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్,వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారీస్ రాజయోగ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ సమావేశ

లోకల్ గైడ్ ,ఈ కార్యక్రమానికి ప్రముఖ నిపుణులు డా. సచిన్ ముఖ్య వక్తగా హాజరై, దైనందిన జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని సులభమైన పద్ధతుల ద్వారా ఎలా అధిగమించవచ్చో వివరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాజేశ్వర్ మాట్లాడుతూ, ప్రజలకు సేవలు అందించే క్రమంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది నిరంతరం ఒత్తిడికి లోనవుతుంటారని, అందువల్ల తమ శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. రాజయోగ మెడిటేషన్, సరళమైన వ్యాయామాలు, ధ్యానం వంటి పద్ధతుల ద్వారా ఒత్తిడిని అధిగమించి మరింత ఉత్సాహంతో, సమర్థవంతంగా విధులు నిర్వర్తించవచ్చని తెలిపారు. అధికారుల సంక్షేమం కోసం ఈ సదస్సును నిర్వహించిన బ్రహ్మకుమారీస్ సంస్థకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.సదస్సులో భాగంగా "ఈజీ స్ట్రెస్ మేనేజ్‌మెంట్ స్కిల్స్", మెడిటేషన్ (ధ్యానం), రిలాక్సేషన్‌కు సంబంధించిన పలు అంశాలను అధికారులకు వివరించి, ప్రత్యక్షంగా సాధన చేయించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి బి. సునీత, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం సామాజిక బాధ్యత

ఖమ్మం జిల్లా , కారేపల్లి : లోకల్ గైడ్ , జూన్ 22 : కారేపల్లి మండలం గుంపెల్లగూడెం గ్రామానికి చెందిన బానోత్ బద్రి అనారోగ్యంతో మృతి చెందడం పట్ల స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను చరవాణిలో పరామర్శించటం జరిగింది. బద్రి దశ దిన కార్యక్రమం కొరకు ఎమ్మెల్యే తరఫున 50 కిలోల బియ్యం సంచులను వితరణగా స్థానిక నాయకులు అందజేశారు . ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు గ్రామ పెద్దలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడమే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ప్రజలకు సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దారావత్ వినోద్ నాయక్,గుంపెల్లగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా సైదులు, బానోత్ కిషన్,వార్డు సభ్యులు ధరవాత్ భాస్కర్, భూక్యా వీరన్న, బానోత్ వీరన్న, ఎర్రబెల్లి రాము,బానోత్ రంజిత్, భూక్యా బాబురావు,వంకుడోత్ వసరం, భూక్యా రాందాస్, తులిస్య మరియు మండల యువ నాయకులు బానోత్ అశోక్ , గ్రామ పెద్దలు, ఎక్స్ దిశా కమిటీ సభ్యులు లక్ష్మణ్ యువకులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొని బానోత్ బద్రి చిత్రపటానికి నివాళులర్పించారు.

## కోచింగ్ సెంటర్‌లో ఘోర అగ్నిప్రమాదం.. 14మంది మృతి




లక్నో: ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 14మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసుల తెలిపిన వివరాల మేరకు.. సోమవారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో అలీగంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉషా మెహతా మార్గ్‌లో ఉన్న మూడంతస్తుల వాణిజ్య భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఒక దుకాణంలో ప్రారంభమైన మంటలు, షార్ట్ సర్క్యూట్ కారణంగానే వ్యాపించి ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఈ మంటలు క్షణాల్లోనే పై అంతస్తులకు విస్తరించాయి. ఆ సమయంలో రెండో, మూడో అంతస్తుల్లో నడుస్తున్న కంప్యూటర్ కోచింగ్ సెంటర్, లైబ్రరీలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నారు. భవనం మొత్తం దట్టమైన పొగలు, మంటలు అలుముకోవడంతో లోపల ఉన్న విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. బయటకు వచ్చే మార్గం మూసుకుపోవడంతో, ఊపిరాడక కొందరు కేకలు వేశారు. ప్రాణభయంతో కొందరు విద్యార్థులు భవనం మొదటి, రెండో అంతస్తుల కిటికీలు, రైలింగ్‌ల నుండి కిందకు దూకారు. ఈ క్రమంలో ఒక యువకుడు కిందపడి తీవ్రంగా గాయపడగా, అక్కడ తీవ్ర తొక్కిసలాట కూడా చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న వెంటనే లక్నో చీఫ్ ఫైర్ ఆఫీసర్ నేతృత్వంలో 14 అగ్నిమాపక శకటాలు, ఒక హైడ్రాలిక్ ప్లాట్‌ఫారమ్ వాహనం ఘటనా స్థలానికి చేరుకున్నాయి. పోలీసులు, స్థానికులు కలిసి సహాయక చర్యలు చేపట్టారు. భవనం లోపల చిక్కుకున్న ఐదారు మందిని స్థానికులు సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. అయితే, మంటలు భారీగా ఉండటంతో లోపలికి వెళ్లడం అగ్నిమాపక సిబ్బందికి కష్టతరంగా మారింది. నిచ్చెనల సహాయంతో కిటికీలను పగలగొట్టి లోపల చిక్కుకున్న వారిని రక్షించే ప్రయత్నం చేశారు. అయితే ఘోరం జరిగిన సమయంలో 11మంది ప్రాణాలు కోల్పోగా.. మృతుల సంఖ్య 14కిచేరింది. ఈ ఘోర ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన బాధితులకు తక్షణమే సమీప ఆసుపత్రుల్లో చేర్చి మెరుగైన ఉచిత వైద్య చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు.

## వ్యక్తిని చంపి బూడిదైన ఇవ్వరా?: కన్నబాబు




కాకినాడ: ఒక వ్యక్తిని చంపి అతని బూడిదకూడా కుటుంబ సభ్యులకు ఇవ్వకపోవడం అత్యంత బాధాకరమైన విషయమని వైఎస్సార్సీపీ నేత మాజీ మంత్రి కన్నబాబు అన్నారు. సాయికృష్ణ కేసుపై కాకినాడలో ఆయన ఈ రోజు ( సోమవారం) మీడియా సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో సొంత రాజ్యాంగం అమలు చేస్తోందని దుయ్యబట్టారు. సాయికృష్ణ, క్రాంతికుమార్ మరణాలపై ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలని ఇటీవల జరిగిన ఐదుగురి హత్యలు పోలీసుల చేసిన హత్యలేనన్నారు. సాయికృష్ణపై కూటమి నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా ఎమ్మెల్యే పంతం నానాజీ సంస్కార హీనంగా దిగజారి మాట్లాడుతున్నారన్నారు. పంతం నానాజీ నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను విమర్శించే స్థాయి పంతం నానాజీకి లేదు. ఆ విషయం గుర్తుపెట్టుకోవాలని సూచించారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో కూటమి ప్రభుత్వం ఏ ఒక్క హామీనైనా నెరవేర్చిందా అని ప్రశ్నించారు.? కాపుల గురించి మాట్లాడిన నేతలపై నీచంగా మాట్లాడితే ఎ?ట్టిపరిస్థితుల్లో సహించేది లేదన్నారు. ఎల్లకాలం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండదని ఆవిషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతో భరోసా బాధితులు అధికంగా కాపు నేతలే ఉన్నారని ఈ అంశంలో కాపు నేతలంతా కలిసి మాట్లాడుకుంటే మీకొచ్చిన నొప్పేంటి అని ప్రశ్నించారు. కాపులకు జరుగుతున్న అన్యాయాల గురించి కూటమి నేతలు ఎందుకు మాట్లాడరని మాజీ మంత్రి కన్నబాబు ప్రశ్నించారు.

## రాష్ట్రంలో భారీ వర్షం.. వాతావరణ శాఖ హెచ్చరికలు



విశాఖ : వాతావరణ శాఖ రాష్ట్రానికి భారీ వర్ష సూచన జారీ చేసింది. కాకినాడ,అల్లూరి, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలకు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో రాష్ట్రవ్యాప్తంగా మోస్తారు వానలు ఉండే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రజలంతా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఉత్తరప్రదేశ్ నుంచి రాయలసీమ మీదుగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు విస్తరించిన ద్రోణి ప్రభావంతో ఈ వానలు పడే అవకాశం ఉందని పేర్కొంది. అయితే వానలు లేని చోట ఎండల తీవ్రత సైతం అధికంగా ఉండనున్నట్లు పేర్కొంది.

## తిరుపతి రోడ్డు ప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి




తాడేపల్లి: తిరుపతి జిల్లా రోడ్డు ప్రమాదంపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం ఉడుమువారిపల్లె వద్ద ఆర్టీసీ బస్సు, లారీ ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాదంలో చిన్నారి పునీత్ సాయి, విద్యార్థిని యస్విత మృతి చెందడం అత్యంత విషాదకరమని వైఎస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం కలచివేసిందని ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ తీరని విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని వారికి దేవుడు ప్రసాదించాలని ప్రార్థించారు. అదేవిధంగా ఈ ప్రమాదంలో గాయపడిన వారందరికీ అత్యవసరంగా మెరుగైన వైద్య సేవలు అందించి, వారి ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలిచి, తగిన సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ రాజీనామా

లండన్ : బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ రాజీనామా చేశారు. లేబర్ పార్టీ నేతగా కూడా రిజైన్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అయితే తమ పార్టీకి కొత్త నేతను ఎంపిక చేసే వరకు తాత్కాలికగా ప్రధానిగా స్టార్మర్ కొనసాగనున్నారు. మరికొన్ని వారాల్లో కొత్త నేతను ఎన్నుకోనున్నారు. 2024లో ఆయన నేతృత్వంలో లేబర్ పార్టీ ఎన్నికల్లో విజయం సాధించింది. కానీ రెండేళ్లలోనే ఆయనతో పాటు పార్టీ పాపులారిటీ కూడా తగ్గిపోయింది. గత వారం జరిగిన ఎన్నికల్లో ఆండీ బర్న్‌హమ్ .. ప్రత్యేక ఎన్నికల్లో గెలిచారు. గ్రేటర్ మాంచెస్టర్ మాజీ మేయర్ అయిన ఆయన. లేబర్ పార్టీ నాయకత్వ పాత్రకు పోటీపడనున్నారు. రెండేళ్ల క్రితం డౌనింగ్ స్ట్రీట్‌లోకి ఎంట్రీ ఇవ్వడం జీవితంలో గర్వించదగ్గ సందర్భం అని తెలిపారు. ప్రజల జీవితాలను మెరుగుపరుచాలన్న ఉద్దేశంతో రాజకీయాల్లోకి ప్రవేశించినట్లు ఆయన చెప్పారు. దేశ ఆర్థిక, రక్షణ వ్యవస్థను పునరుత్తేజం చేసినట్లు స్టార్మర్ తెలిపారు. రాజకీయంగా, ఆర్థికంగా, నైతికంగా దివాళా తీసిన లేబర్ పార్టీకి జీవం పోశానన్నారు. పార్టీ పని అయిపోయిందన్న వారికి.. ఆ వ్యాఖ్యలు తప్పు అని నిరూపించారన్నారు. రాజీనామాపై ఇవాళ ఉదయం బ్రిటన్ రాజుతో చర్చించినట్లు ఆయన చెప్పారు. లేబర్ పార్టీ నాయకత్వం కోసం నామినేషన్లు స్వీకరించాలని చెప్పానన్నారు. అయితే సెప్టెంబర్‌లో కొత్త నేత వచ్చే వరకు స్టార్మర్ తాత్కాలిక ప్రధానిగా చేయనున్నారు.

# ఈ-20... మనకేంటి?

- పెట్రోల్‌లో ఇథనాల్ కలపటం వల్ల లాభనష్టాలివీ...
- దిగుమతుల బిల్లు తగ్గి... రూపాయిపై ఒత్తిడి తగ్గుతుంది
- చెరకు రైతులకు మరో ఆదాయం... గ్రామాల్లో కొత్త ఎకానమీ
- డిస్టిలరీలు, ప్రాసెసింగ్ యూనిట్లు, మరిన్ని లాజిస్టిక్స్ సౌకర్యాలు
- కాకపోతే 2023కు ముందటి వాహనాలకు కాస్త ఇబ్బందే
- దీర్ఘకాలంలో ఇంజిన్ సిస్టమ్ దెబ్బతినే అవకాశం
- ఇథనాల్ వల్ల పికప్ పెరిగినా... మైలేజీ తగ్గుతుంది
- మార్కెట్లోకి ఈ--85 ఫ్లెక్స్ ఇంధనం; రూ.20 తగ్గుదల
- దీన్ని వాడటానికి కొత్తగా ఫ్లెక్స్ వాహనాలు
- మైలేజీతో పోలిస్తే డిస్కౌంట్‌తో లాభం సున్నా




ఇథనాల్!!. దీనిచుట్టూ ముఖ్యమైన ఆర్థికాంశాలున్నాయి. దాన్ని మించిన రాజకీయాలున్నాయి. వీటన్నిటినీ మించిన ప్రచార హోరు ఉంది. సరే! మరి వాస్తవాలేంటి? ఈ--20, ఈ--30 నుంచి మనమిప్పుడు ఈ--85కు వచ్చేశామని కేంద్రం ఘనంగా ప్రకటిస్తోంది. అంటే... 85 శాతం ఇథనాల్, మిగిలిన 15 శాతం పెట్రోల్ కలిపి వాహనాల్లో ఇంధనంగా వాడతారన్న మాట. మరి ఇలా వాడటం వల్ల ఎవరికెంత లాభం? ఎవరికెంత నష్టం? మన వాహనాలు వీటన్నిటికీ రెడీయేనా? ఇదంతా కేవలం ప్రభుత్వ దిగుమతి బిల్లు తగ్గించుకోవటానికేనా? పర్యావరణ హితమని చెబుతున్నదాంట్లో నిజమెంత? ఇవన్నీ వివరించేదే ఈ ప్రత్యేక కథనం..

రూపాయి పతనాన్ని అడ్డుకోవాలన్నా... డాలర్ కాస్త దిగిరావాలన్నా మొదట మనం చమురు, బంగారం దిగుమతులు తగ్గించుకోవాలి. పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలిపేసి విక్రయించటం మొదలుపెట్టింది కూడా అందుకే. నిజానికి ఇథనాల్ బ్లెండింగ్ 2001లో మొదలైంది. ప్రయోగాత్మకంగా కొన్ని రాష్ట్రాల్లో మొదలై... రకరకాల దశలు దాటుతూ చివరకు 2014 నాటికి బ్లెండింగ్ 2 శాతానికి చేరింది. అప్పట్లో ఇథనాల్ ఉత్పత్తి భారీగా లేకపోవటమూ దీనిక్కారణమే. కానీ తరవాత కేంద్రం వేగంగా కదిలి.. ఉత్పత్తిని పెంచే చర్యలు తీసుకోవటంతో ఇపుడు పెట్రోల్‌లో ఇథనాల్ 20 శాతానికి చేరిపోయింది. ఇపుడు దేశంలో ఏకంగా రోజుకు 20 బిలియన్ లీటర్ల ఇథనాల్ ఉత్పత్తవుతోంది. దీనిలో 12 బిలియన్ లీటర్లను మాత్రమే ఈ--20 రూపంలో కలపగలుగుతున్నారు. మిగిలిన ఇథనాల్‌ను కూడా వాడకంలోకి తెచ్చేందుకే ఇపుడు ఏకంగా ఈ--85 అంటూ ఫ్లెక్స్ ఇంధనాన్ని అమల్లోకి తెచ్చారు. దీనికోసం పలు కంపెనీలు ఫ్లెక్స్ వాహనాలను కూడా తయారు చేయటం మొదలెట్టాయి.

### జనం ఆందోళనేంటి? అందులో నిజమెంత?

ఈ--85 ఫ్లెక్స్ ఇంధనాన్ని దానికోసం ప్రత్యేకంగా రూపొందించిన ఫ్లెక్స్ వాహనాల్లో వాడతారు కనక ఇబ్బందులుండవు. కానీ ఈ--20 అనేది చాలా వేగంగా సాధించిన బ్లెండింగ్. ఈ బ్లెండింగ్ పెరిగినంత వేగంగా దాన్ని తట్టుకునే వాహనాలను కంపెనీలు తయారు చేయలేదు. 2023 ఏప్రిల్ నుంచీ ఈ--20 మిశ్రమాన్ని తట్టుకునే వాహనాలనే తయారు చేయాలని కేంద్రం నిబంధనలు తెచ్చింది. 2025 నుంచి ఈ--20ని మరింత సమర్థంగా మార్చే వాహనాల్ని తయారు చేయాలని కేంద్రం ఆదేశాలిచ్చింది. ఇదంతా బాగానే ఉంది. కానీ 2023కు ముందు రోడ్లపైకి వచ్చిన వాహనాల సంగతేంటి? అవి ఈ--20ని తట్టుకోగలవా? వాహనాలు పాడైపోవా? జవాబుదారీ ఎవరిది? ఇదే జనం ఆందోళన. వాటిలో నిజానిజాలేంటో ఒకసారి చూద్దాం...

### ఈ--10 వరకూ ఫర్వాలేదు...

ఈ--10 వరకూ ఏ వాహనమైనా ఓకే. ప్రపంచవ్యాప్తంగా వాహనాలన్నీ ఈ--10తో పెద్ద సమస్యలు లేకుండానే నడుస్తున్నాయి. వాహనాల జీవితకాలం పెద్దగా తగ్గటమంటూ ఉండదు.

### ఈ--20.. ఆధునిక వాహనాలైతే ఓకే...

వీటికోసం ప్రత్యేకంగా తయారు చేసిన వాహనాలైతే (2023 ఏప్రిల్ తర్వాత వచ్చినవి) ఎలాంటి ఇబ్బందులూ ఉండవు. ఎందుకంటే వాహనాల ఫ్యూయల్ పంప్‌లను, ఇంజెక్టర్లను, ఫ్యూయల్ లైన్స్‌ను, ఇంజిన్ కాలిబరేషన్‌ను కంపెనీలు మార్చాయి. కానీ ఇలా మార్చని వాహనాల్లో ఈ--20 వాడితే కొంత ఇబ్బందేనన్నది నిపుణుల మాట. ట్యాంకు, పంపు, పైపులు, ఇంజెక్టర్లు, రబ్బర్ సీల్స్‌తో కూడిన ఇంజిన్ సిస్టమ్ దీర్ఘకాలంలో అరిగి దెబ్బతినే అవకాశాలు ఎక్కువన్నది వారి వారి?నంగ్.

### ఈ--85, ఈ--100... ఫ్లెక్స్ వాహనాలకే

ఈ ఇంధనాన్ని వాడాలంటే ఫ్లెక్స్ ఫ్యూయల్ టెక్నాలజీ ఉన్న వాహనాలు కావాలి. సాధారణ వాహనాల్లో ఈ ఇంధనం వాడలేం. దీనికి విభిన్నమైన ఫ్యూయల్ మ్యాపింగ్, సెన్సర్లు, భిన్నమైన భాగాలుంటాయి కనక ఎలాంటి ఇబ్బందులూ ఉండవు. ఈ రకం వాహనాలను ఇప్పటికే బ్రెజిల్‌లో లక్షల కొద్దీ వాడుతున్నారు. మన దేశంలోనూ పలు కంపెనీలు ప్రత్యేక ఫ్లెక్స్ వాహనాలను తయారు చేసి ఇప్పటికే విడుదల చేశాయి.

### పికప్, మైలేజీ సంగతేంటి?

ఇథనాల్‌ను పెట్రోల్‌తో పోలిస్తే ఆక్టేన్ రేటింగ్ ఎక్కువ. దీంతో ఇంజిన్ న్యాకింగ్‌ను బాగా తట్టుకుంటుంది. సామర్థ్యం ఎక్కువ. పికప్ బాగుంటుంది. కాకపోతే మైలేజీ మాత్రం పెట్రోల్‌తో పోలిస్తే తక్కువే. ఎందుకంటే పెట్రోల్‌తో పోలిస్తే ఇథనాల్‌లో 30-- 35 శాతం ఎనర్జీ తక్కువ. దీనివల్ల ఈ--20 అయితే 3--8 శాతం... ఈ--85 అయితే 20--30 శాతం, ఈ--100 అయితే 25--35 శాతం మైలేజీ పడిపోయే అవకాశం ఎక్కువ. అంటే ఇథనాల్‌తో మైలేజీ తగ్గటమన్నది వాస్తవం. ఇక ఇంజిన్ విషయానికొస్తే కొత్త వాహనాలకైతే ఎలాంటి ఇబ్బందులూ ఉండవు. 2023కు ముందు వాహనాలైతే కొన్ని సమస్యలు ఎదుర్కోక తప్పదన్నది నిపుణుల మాట. పైపెచ్చు ఇథనాల్ గాలి నుంచి ఎక్కువ తేమను లాక్కుంటుంది. దీనివల్ల దీర్ఘకాలం వాడకుండా ఉంచితే పనిచేయటం మానేయొచ్చు. బోట్లు, జనరేటర్లలోనూ సమస్యలు ఎక్కువ వస్తుంటాయి.

### లాభమెవరికి... నష్టమెవరికి?

దిగుమతుల కోసం భారీగా డాలర్లు వెచ్చిస్తున్న మన కేంద్ర ప్రభుత్వానికి ఇథనాల్ కాస్త ఊరటనే చెప్పాలి. దీనివల్ల కొంతయినా దిగుమతుల బిల్లు తగ్గుతోంది. చెరకు రైతులకూ కొంతవరకూ లాభమే. గ్రామాల్లో డిస్టిలరీలు, ప్రాసెసింగ్ యూనిట్లు వస్తాయి. లాజిస్టిక్స్ అవసరాలు పెరుగుతాయి. కాకపోతే... భారీగా చెరకు, జొన్న, ఆహారధాన్యాలు అవసరమవుతాయి. పైపెచ్చు చెరకు పంటకు విపరీతమైన నీటి వనరులు కావాలి. భారీగా పండించాలంటే భారీగా జలవనరులూ కావాలి. ఇదే పలువురి ఆందోళనకు కారణమవుతోంది. పంటలను ఆహారానికి ఖర్చు చేయాలా? ఇంధనానికి ఖర్చు చేయాలా? అన్న చర్చ కూడా మొదలైంది. వీటన్నిటికీ కేంద్రం సరైన సమాధానం చెప్పగలిగినప్పుడే ఇథనాల్ ఎకానమీ ప్రశాంతంగా ముందుకెళుతుంది.

### ఇదీ... ఫ్లెక్స్ ఎకానమీ

ఈ--85 ఇంధనాన్ని ఈ--20 కన్నా లీటరుకు రూ.20 తగ్గించి విక్రయిస్తున్నారు. దీన్నో ఆకర్షణీయ డిస్కౌంట్‌గా ప్రభుత్వం చెబుతున్నా... తగ్గుతున్న మైలేజీతో పోలిస్తే ఈ డిస్కౌంట్ వల్ల ఏమాత్రం లాభం లేదన్నది సామాన్యుల మాట. ప్రభుత్వం మాత్రం ఈ ఏడాది చివరి నాటికి ఈ--85 ఇథనాల్ స్టేషన్లను 500 ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. వచ్చే ఏడాది చివరి నాటికి ఈ సంఖ్యను 5వేలకు చేర్చాలనేది లక్ష్యం. ఇక వాహన తయారీ కంపెనీలు ఇప్పటికే మార్కెట్లోకి కొత్త మోడళ్లు తెచ్చేశాయి. మారుతీ సుజుకీ వ్యాగన్--ఆర్, హీరో సంస్థ స్ప్లెండర్, హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్‌లో ఫ్లెక్స్ మోడళ్లు తెచ్చాయి. మిగిలిన కంపెనీలూ పలు మోడళ్ల తయారీలో ఉన్నాయి.

### ఏంటీ ఇథనాల్? ఎలా వస్తుంది?

ఇథనాల్ అంటే... చక్కెరలు, పిండిపదార్థాలు పులియబెట్టడం ద్వారా తయారయ్యే ఆల్కహాల్. సాధారణంగా చెరకురసం, చక్కెర పరిశ్రమలో వచ్చే మొలాసిస్, జొన్న, పాడైన ఆహారధాన్యాలు, వరి, గోధుమ, వ్యవసాయ వ్యర్థాల నుంచి దీన్ని తయారు చేస్తుంటారు.

### స్టాక్ మార్కెట్లో లబ్ధిదారులు ఎవరు?

భారత్‌లో ఇథనాల్ మిశ్రమ ఇంధనాల (ఈ20, ఈ85, ఈ100) వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని ఇథనాల్ సంబంధిత కంపెనీలు సమానంగా లాభపడవు. కొన్ని ప్రత్యక్షంగా, మరికొన్ని పరోక్షంగా ప్రయోజనం పొందే అవకాశం ఉంది.

### ఇథనాల్ ఉత్పత్తి కంపెనీలు

### బల్‌రామ్‌పూర్ చినీ మిల్స్

దేశంలోని అతిపెద్ద ఇథనాల్ ఉత్పత్తిదారుల్లో ఒకటి. భారీ స్థాయిలో డిస్టిలరీల విస్తరణ. చక్కెర, ఇథనాల్ వ్యాపారాల సమీకరణ చేస్తుంది. ఇథనాల్ డిమాండ్ పెరిగితే అత్యధికంగా లాభపడే కంపెనీల్లో ఇది ముందుంటుంది.

### ప్రజ్ ఇండస్ట్రీస్

ఇథనాల్ ప్లాంట్ల రూపకల్పన, నిర్మాణంలో నైపుణ్యం. ఏ కంపెనీ కొత్త ప్లాంటు నిర్మించినా ఆర్డర్లు పొందే అవకాశం.రెండో తరం (2జీ) ఇథనాల్ టెక్నాలజీలో కూడా కీలక పాత్ర. దేశ ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యం 20 బిలియన్ లీటర్ల నుంచి 30 బిలియన్ లీటర్లకు పెరిగితే ప్రజ్‌కు భారీ అవకాశాలు ఉండొచ్చు.

### త్రివేణి ఇంజినీరింగ్

చక్కెర. డిస్టిలరీలు, ఇథనాల్ ఈ మూడు రంగాల్లోనూ ఉనికి ఉండడం వల్ల లాభాలు పొందే అవకాశం ఉంది.

దాల్మియా భారత్ షుగర్

లిస్టెడ్ షుగర్ కంపెనీల్లో ఇథనాల్‌పై ఎక్కువ దృష్టి పెట్టిన సంస్థల్లో ఒకటి.

శ్రీ రేణుక షుగర్స్

చక్కెర, ఇథనాల్ రంగాల్లో బలమైన స్థానం కలిగిన కంపెనీ.

మొక్కజొన్న ఆధారిత ఇథనాల్ కంపెనీలు

నీటి కొరత కారణంగా భవిష్యత్తులో చెరకు కంటే మొక్కజొన్న (మైజ్) ఆధారిత ఇథనాల్‌కు ప్రాధాన్యం పెరిగే అవకాశం ఉంది.

గుజరాత్ అంబుజా ఎక్స్‌పోర్ట్స్ -- మొక్కజొన్న ప్రాసెసింగ్‌లో బలమైన ఉనికి.

సుఖ్‌జిత్ స్టార్చ్ అండ్ కెమికల్స్

చమురు మార్కెటింగ్ కంపెనీలు:

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్

భారత్ పెట్రోలియం కార్పొరేషన్

హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్

ఇవి ఈ 85, ఈ100 ఇథనాల్ ఫిల్లింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తాయి. ఇథనాల్ నిల్వలు, రవాణా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తాయి. అయితే వీటి మొత్తం ఆదయాంలో ఇథనాల్ వాటా తక్కువే కావడం వల్ల ప్రభావం పరిమితంగానే ఉండే అవకాశముంది.

ఆటో మొబైల్ కంపెనీలు

మారుతీ సుజుకీ

దేశంలో తొలి ఫ్లెక్స్--ఫ్యూయల్ ప్యాసింజర్ కారును ప్రవేశపెట్టింది. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ముందుగానే సన్నద్ధమవుతోంది.

హీరో మోటోకార్ప్

భారత్ ప్రధానంగా ద్విచక్ర వాహనాల మార్కెట్ కావడంతో మంచి అవకాశాలు ఉన్నాయి.

బజాజ్ ఆటో

భవిష్యత్తులో ఫ్లెక్స్--ఫ్యూయల్ వాహనాలను ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

ఇవన్నీ దీర్ఘకాల పెట్టుబడిదారులకు ఆసక్తికరమైన ఎంపికలే..ఇంకా ఇథనాల్ తయారీదారులతో పాటు డిస్టిలేషన్ పరికరాల తయారీ, నిల్వ ట్యాంకులు, ఇన్‌ఫ్రా, బయోఫ్యూయెల్, ధాన్యం ప్రాసెసింగ్ కంపెనీలకూ లాభమే.

భారత్‌లో ఈ--20 అమల్లో ఉంది. అంటే మనకు వస్తున్న పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలిపి విక్రయిస్తున్నారు.

బ్రెజిల్ ఎప్పటి నుంచో ఈ--85. ఈ--100ని విక్రయిస్తోంది.

# అతడు అరవడు.. హంగామా చేయడు.. సునామీలా ప్రభావం చూపిస్తాడు!

రాజకీయాల్లో విజయానికి పెద్ద పెద్ద సభలు, ఘాటు విమర్శలు, నిత్యం వార్తల్లో ఉండే హడావిడి తప్పనిసరి కాదని నిరూపించిన నాయకుడు విజయ్. వెండితెరపై స్టార్‌గా కోట్లాది అభిమానులను సంపాదించిన ఆయన.. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత కూడా అదే నిశ్శబ్ద శైలిని కొనసాగించారు. కానీ ఆ మౌనం బలహీనత కాదు!. విమర్శలు, అవమానాలు, వ్యక్తిగత విషాదాలు, ఎన్నో ఒడిదొడుకులను దాటుకుంటూ ఆయన ఈ స్థాయికి వచ్చారు. బయటకు కనిపించే విజయ్ కథ ఒకటైతే.. ఆయన విజయానికి పునాది వేసిన మరో కథ ఉంది. చాలా మందికి తెలియని ఆ ప్రయాణం పరిశీలిస్తే.. తమిళ సినీ దర్శకుడు ఎస్.ఏ. చంద్రశేఖర్, శోభ దంపతుల కుమారుడిగా సినీ కుటుంబంలో జన్మించిన విజయ్, చిన్న వయసులోనే కెమెరా ముందుకు వచ్చారు. అయితే ఆయన బాల్యం పూర్తిగా ఆనందంగా సాగిపోలేదు. విజయ్‌కు ఎంతో ఇష్టమైన సోదరి విద్య చిన్న వయసులోనే అనారోగ్యంతో మరణించింది. ఆ ఘటన విజయ్‌ను తీవ్రంగా కలచివేసిందని ఆయన కుటుంబ సభ్యులు పలుమార్లు చెప్పారు. సోదరి మరణం తర్వాత విజయ్ మరింత మౌనంగా మారిపోయారని, తన భావోద్వేగాలను బయటకు వ్యక్తపరచడం తగ్గించారని చెబుతుంటారు. నేటికీ ఆయన నిర్మించిన కొన్ని సంస్థలు, సేవా కార్యక్రమాల్లో 'విద్య' పేరు కనిపించడం ఆ అనుబంధానికి నిదర్శనం. చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్‌ను ప్రారంభించిన విజయ్.. హీరోగా మారిన తొలి రోజుల్లో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. నటన రాదని, స్టార్ మెటీరియల్ కాదని, తండ్రి అండతో మాత్రమే అవకాశాలు వస్తున్నాయని విమర్శకులు ఎద్దేవా చేశారు. కానీ విజయ్ ఎప్పుడూ మాటలతో సమాధానం ఇవ్వలేదు. ప్రతి సినిమాతో తనను తాను నిరూపించుకుంటూ ముందుకు సాగారు. అదే ఆయన వ్యక్తిత్వానికి అద్దం పడుతుంది. కాలక్రమంలో తమిళ సినీ పరిశ్రమలో అగ్రనటుడిగా ఎదిగిన విజయ్‌ను ప్రత్యేకంగా నిలబెట్టింది కేవలం స్టార్‌డమ్ కాదు.. ప్రజలతో ఏర్పరచుకున్న అనుబంధం. విద్యార్థులకు ప్రోత్సాహం, పేదలకు సాయం, ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు అండగా నిలవడం వంటి సేవా కార్యక్రమాలను ఆయన నిశ్శబ్దంగానే కొనసాగించారు. ముఖ్యంగా అభిమాన సంఘాలను సేవా కార్యక్రమాల వైపు మళ్లించడం ద్వారా ప్రత్యేక గుర్తింపు




పొందారు. తమిళుల ఆత్మగౌరవం, భాష, సంస్కృతి, యువత భవిష్యత్తు వంటి అంశాలపై ఆయన తీసుకున్న వైఖరి ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది. జల్లికట్టు ఉద్యమం నుంచి వివిధ ప్రజా సమస్యల వరకు తన మద్దతును వ్యక్తం చేస్తూ యువతకు మరింత చేరువయ్యారు. ఈ క్రమంలో స్టార్‌డమ్‌ను పరిగణనలోకి తీసుకుని.. ముసుగులేసుకుని మరీ ఆయన ఆయా వేదికల వద్దకు వెళ్లేవారు. ఇక.. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత కూడా ఆయన శైలి మారలేదు. అవసరమైనప్పుడు మాత్రమే మాట్లాడటం, చెప్పాల్సిన విషయాన్ని సూటిగా చెప్పడం, ప్రజల మధ్య నిశ్శబ్దంగా పని చేయడం ఆయన బలంగా మారింది. విజయ్ వ్యక్తిత్వంలో మరో ఆసక్తికర కోణం కూడా ఉంది. బయటకు కనిపించేంత హడావిడి ఆయన జీవితంలో ఉండదు.

సినిమా వేడుకలు, వ్యక్తిగత కార్యక్రమాలు, రాజకీయ సమావేశాల్లో కూడా అవసరమైనంత మేరకే కనిపిస్తారు. అందుకే ఆయనను దగ్గరగా చూసిన వారు 'రిజర్వ్డ్' వ్యక్తిగా అభివర్ణిస్తుంటారు. కానీ ప్రజల సమస్యల విషయంలో మాత్రం తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పడంలో వెనుకాడరు. అందుకే విజయ్ కథ కేవలం ఓ సినీ హీరో సీఎం అయిన కథ కాదు. వ్యక్తిగత విషాదాలను అధిగమించి, విమర్శలను అవకాశాలుగా మలుచుకుని, మౌనాన్నే తన బలంగా మార్చుకున్న వ్యక్తి కథ. అందుకే అభిమానులు ఆయన గురించి ఒక్క మాట చెబుతారు... "ఆయన కొందరిలా అరవడు.. హంగామా చేయడు.. సినీ ప్రత్యర్థులపై నోటికి వచ్చినట్లు మాట్లాడడు.. రాజకీయాల్లో ఇష్టానుసారం విమర్శలు చేస్తూ ఊగిపోడు.. సైలెంట్ సునామీలా ప్రభావం మాత్రమే చూపిస్తాడు!".

# ఎస్ ఐ ఆర్ అత్యంత కీల కం... అందరూసహకరించాలి

## కలెక్టర్ ప్రియాంక




నారాయణపేట జూన్ 22:ఓటరు జాబితాల కచ్చిత త్వం కోసం చేపట్టనున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఎస్. ఐ.ఆర్ కార్యక్రమ నిర్వహణ పై గుర్తింపు పొందిన రాజకీ య పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావే శంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ నెల 25 నుంచి జులై 24 వరకు బూత్ స్థాయి అధికా రులు ఇంటింటి సర్వే నిర్వ హించి ఓటర్ల వివరాలను ధృవీకరించనున్నట్లు ఆమె తెలిపారు. జూలై 31 న ముసాయిదా ఓటరు జాబి తా ప్రచురించడం జరుగు తుందని, ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరిస్తారని, ఆ తర్వాత సెప్టెంబర్ 28 వరకు అభ్యం తరాలను పరిష్కరించి అక్టోబర్ 1 న తుది ఓటరు జాబితా విడుదల చేయను న్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ నెల 25 నుంచి బీ ఎల్ వో లు ఇంటింటికి వెళ్లి 50 చొప్పున ఎన్యూమరేషన్ ఫారాలు, ఫామ్ -6 అంద జేస్తారని, ఆ ఫారం ను పూర్తి చేసి మళ్ళీ బీఎల్ వో లు ఇంటికి వచ్చినప్పుడు తిరిగి ఇచ్చి రసీదు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాలు నింపి బీఎల్ వో లకు ఇస్తేనే ఓటరు జాబితాలో ఉంటా రని, ఇవ్వకపోతే ఓటరు జాబితాలో ఉండరని ఆమె స్పష్టం చేశారు. ఈ అర్ వో, ఏ ఈ ఆర్ వో లకు శిక్షణా కార్యక్రమాలు పూర్తి కావస్తు న్నాయని, మంగళ వారం మండల స్థాయిలో శిక్షణా కార్యక్రమం ఉంటుందని ఆమె తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్, ఆర్డీవో నేతృత్వంలో బీ ఎల్ ఏ కు కూడా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంద ని చెప్పారు. రాజకీయ పార్టీ ల ప్రతినిధులు తమ తమ బూత్ స్థాయి ఏజెంట్లకు పార్టీ పరంగా గుర్తింపు కార్డు లు ఇవ్వాలని కలెక్టర్ తెలిపా రు. బీ ఎల్ వోలకు రాజకీ య పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు సహకరించి ఎస్ ఐ ఆర్ ప్రక్రియను విజయ వంతం చేయాలని ఆమె కోరారు. ఇక నుంచి వారానికి ఒకసారి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈ ఆర్ వో స్థాయిలో సమావేశం ఉంటుందన్నారు. హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేస్తా మని కలెక్టర్ చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధు లకు మ్యాపింగ్, అన్ మ్యాపింగ్ డేటా ఇవ్వాలని సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు. ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తయ్యాక అన్ మ్యాపింగ్ కేసుల విచారణ జరుగు తుందన్నారు. ఆ తర్వాత ఈ ఆర్ వో నుంచి నోటీసులు వస్తాయని, అప్పుడు ఈ ఆర్ వో లకు 12 రకాల ఫామ్స్ ఇవ్వాల్సి ఉంటుందని చెప్పా రు. ఒక వ్యక్తికి ఒక్క ఓటు మాత్రమే ఉండాలని, రెండు చోట్ల ఓటు ఉన్నా, అలా రెండు చోట్లా ఓటు వేసినా చట్ట పరమైన చర్యలు తీసు కోవచ్చని రూల్ ఎన్యూమ రేషన్ ఫామ్ లో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమా వేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీ ఆర్ వో రాజ్యలక్ష్మీ, సీ సెక్షన్ అధికారిని జయసుధ, డీసీసీ అధ్యక్ష కార్యదర్శులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, సలీమ్, బిజెపి నాయకులు రఘువీర్ యాదవ్, బి ఆర్ ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి, అబ్దుల్ సలీమ్, ఎం ఐ ఎం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్, సీ పి ఐ నాయకుడు కెంచీ నారాయణ పాల్గొన్నారు.

## అభివృద్ధిపై చర్చకు సిద్ధమంటే కాంగ్రెస్ నాయకులు తోక ముడిచారు.

### బిజెపి రాష్ట్ర నాయకురాలు రావు పద్మ




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్22(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్థానిక అభివృద్ధిని గాలికొదిలేసి, కేవలం అసత్య ఆరోపణలతో కాలం వెళ్లదీస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు రావు పద్మ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. సోమవారం రోజున హనుమకొండ హంటర్ రోడ్ లోని వేద బ్యాంక్వేట్ హాల్ లో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె కాంగ్రెస్ పార్టీ వైఖరిపై నిప్పులు చెరిగారు.ఈ సందర్భంగా రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ నగర అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని సవాల్ విసిరితే, సమాధానం చెప్పలేక కాంగ్రెస్ నాయకులు తోక ముడిచారని ఎద్దేవా చేశారు. ఆనాడైనా, ఈనాడైనా ఓరుగల్లు నగరంలో జరిగిన, జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి కేవలం బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సాధ్యమైందని ఆమె స్పష్టం చేశారు. స్మార్ట్ సిటీ నిధుల నుంచి మొదలుకొని మౌలిక వసతుల కల్పన వరకు అన్నింటికీ కేంద్రమే నిధులు అందించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఈ ముగ్గురూ (ఆర్ఆర్ఆర్) అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారారని పద్మ రెడ్డి మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ నాయకులు, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే బీజేపీ పై బురదజల్లుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అబద్ధాల రాజకీయం పక్కన పెట్టి, వరంగల్ అభివృద్ధికి ఏం చేస్తారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పగడాల కాళీప్రసాద్, జిల్లా నాయకులు సంద్ర మధు, కూతురు రాజు, కందగట్ల సత్యనారాయణ, తోపుచర్ల మధు, కేతిపల్లి సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి

### రైతులు ఆందోళన చెందవద్దు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




కామారెడ్డి( లోకల్ గైడ్) జూన్ 22జిల్లాలో రైతులకు యూరియా ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని, అవసరమైన మేరకు యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎరువుల సరఫరాను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా రైతులు సాగు చేస్తున్న పంటల విస్తీర్ణానికి,అనుగుణంగా యూరియా పంపిణీ జరుగుతోందన్నారు. దీనివల్ల ఎరువుల సమాన పంపిణీతో పాటు అక్రమ నిల్వలు, మళ్లింపులను అరికట్టడం సాధ్యమవుతోందని పేర్కొన్నారు.గత వానాకాలంతో పోలిస్తే ప్రస్తుతం వరి నాట్లు నమోదైన విస్తీర్ణం తక్కువగా ఉన్నప్పటికీ రైతులు ముందస్తుగా యూరియాను కొనుగోలు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. కామారెడ్డి జిల్లాలో గత ఏడాది ఇదే సమయానికి 5,571 ఎకరాల్లో వరి నాట్లు నమోదుకాగా, ఈ ఏడాది ఇప్పటివరకు 250 ఎకరాల్లో మాత్రమే నాట్లు నమోదయ్యాయని పేర్కొన్నారు. అయినప్పటికీ గత ఏడాది ఇదే తేదీ నాటికి 2.37 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేయగా, ఈ ఏడాది 2.64 లక్షల బస్తాలను రైతులు కొనుగోలు చేశారని వివరించారు.జిల్లాలో ప్రస్తుతం 0.65 లక్షల యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని, అదనంగా అవసరమైన మేరకు నిల్వలను నిరంతరం సమకూరుస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లాలో 1.25 లక్షల ఎకరాల్లో వరి నర్సరీలు పెంచబడిన నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 85 లక్షల బస్తాలకు పైగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు యాప్ ద్వారా బుకింగ్ చేసుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులను పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. రైతుల అవసరాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ తగిన నిల్వలను అందుబాటులో ఉంచుతోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రైతులు యూరియా లభ్యతపై ఎలాంటి అపోహలు, ఆందోళనలకు గురికాకుండా అవసరమైన మేరకు మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు.

## ఈ నెల 23 నుంచి 30వ తేదీ వరకు జిల్లోని అన్ని రైతు వేదికలలో విత్తన మేళా.

### నేడు ఉదయం 10 గంటలకు 21 మండల కేంద్రాలలోప్రారంభం.

లోకల్ గైడ్, రంగారెడ్డి జిల్లా బ్యూరో : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లోని అన్ని రైతు వేదికలలో నేటి (23వ ) నుంచి 30వ తేదీ వరకు విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఉష ఓ ప్రకటనలో తెలిపారు. అదే విధంగా రైతు వేదికల్లో రైతులకు నాణ్యమైన, ధృవీకరించిన విత్తనాలు, ఆధునిక సాగు పద్ధతులు పంటల యాజమాన్యంపై అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు.నాణ్యమైన ధృవీకరించిన విత్తనాల వినియోగాన్ని ప్రోత్సహించడం, అధిక దిగుబడులు సాధించే విత్తన రకాలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడం.నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన పంటల ఎంపికపై సూచనలు అందించబడుతుందన్నారు. విత్తన శుద్ధి, ఎరువుల యాజమాన్యం, సమగ్ర పంట సంరక్షణ పద్ధతులపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విత్తన మేళాలో వరి రకాలు బి.పి.టి 5204, ఆర్ ఎన్ ఆర్ 15048 (తెలంగాణ సోనా), హెచ్ ఎం టి సోనా,కే ఎన్ ఎం 1638, కే ఎన్ ఎం 7715, డబ్ల్యు జీ ఎల్ 44 జై శ్రీరామ్ తదితర అధిక దిగుబడి రకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహంఅధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా కంది, పెసర, మినుములు, శనగలు, నువ్వులు, కూరగాయల పంటలను సాగు చేయాలని సూచించారు. అదే విధంగా నానో యూరియా, నత్రజని ఎరువు వినియోగ సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. రైతులు ధృవీకరించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని, విత్తన ప్యాకెట్‌పై లాట్ నంబర్, మొలక శాతం గడువు తేదీని పరిశీలించాలని సూచించారు. స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకోవాలన్నారు. మీ సమీప రైతు వేదికలో నిర్వహించే విత్తన మేళాలో తప్పనిసరిగా రైతులు పాల్గొనాలాన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ -2026 ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

### ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావాలి లిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి (లోకల్ గైడ్) జూన్ 22,రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ" 2026 కార్యక్రమంపై సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావడం ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జూన్ 25, 2026 నుంచి జూలై 24, 2026 వరకు బూత్ స్థాయి అధికారులు బి ఎల్ ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు గణన పత్రాలు పంపిణీ చేసి, ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు. ఓటర్లు గణన పత్రాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ఓలకు అందజేయడంతో పాటు తమ వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జూలై 31, 2026న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబడుతుందని, అనంతరం అందిన అభ్యంతరాలు, దరఖాస్తుల పరిశీలన పూర్తిచేసి అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుకుగా పాల్గొని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా సహకరించాలని కలెక్టర్ కోరారు.అలాగే, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు వీలైనంత త్వరగా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో వీ.గిరి, తహసీల్దార్ హిమబిందు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలి...

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



లోకల్ గైడ్' ఖమ్మంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే సభ ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలనచింతకాని మండలంలో సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లకు అనువైన స్థలాలను పరిశీలించిన డిప్యూటీ సీఎంఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో జూన్ 30న నిర్వహించనున్న సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, వివిధ శాఖల అధికారులతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన ప్రాంతాలను సందర్శించి సమగ్రంగా పరిశీలించారు.అనంతరం జగనాధపురం ప్రాధమిక ఉన్నత పాఠశాల ఆవరణలో అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూలి, రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను మరింత చేరువ చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయడం ప్రతి శాఖ బాధ్యత అని అన్నారు. సభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సభా వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ప్రోటోకాల్ ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే సభకు హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భద్రతా బందోబస్తు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని సభా ప్రాంగణం వద్ద మరియు ప్రధాన రహదారులపై ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, ప్రజల రాకపోకలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమగ్ర బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఎండి వరుణ్ రెడ్డి, రవాణా శాఖ కమిషనర్ డా. కె. ఇలంబర్తి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## : వైరలో బిఆర్ఎస్ ఎస్ఐఆర్ అవగాహన సదస్సు

### జిల్లా మైనార్టీ నాయకులు షేక్. గౌసుద్దీన్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 22 : వైరా మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహించిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్షవ్ రివిజన్ )అవగాహన సదస్సు లో పాల్గొన్న కారేపల్లి మండల నాయకులు,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుడు షేక్. గౌసుద్దీన్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందేజేసినారు. ఈ కార్యక్రమం లో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్ , పలువురు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అశ్వారావుపేటకు హరీష్ రావు రాక గులాబీ శ్రేణుల్లో నూతనోత్తేజం!

### డిజిటల్ సభ్యత్వ నమోదు, ఎస్ ఐఆర్ పై అవగాహన సదస్సు

### నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా శ్రమిస్తున్న పార్టీ శ్రేణులు

లోకల్ గైడ్ : ?అశ్వారావుపేటభారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు గులాబీ దళం సిద్ధమైంది. అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరావు అధ్యక్షతన మంగళవారం జూన్ 23 మధ్యాహ్నం 1:00 గంటలకు స్థానిక భద్రాచలం రోడ్డులోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు, బూత్ లెవల్ ఏజెంట్ల ప్రత్యేక ఓటరు జాబితా సవరణ అవగాహన సదస్సును అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ కీలక నేత, డిప్యుటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విచ్చేస్తుండటంతో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.?అహర్నిశలూ శ్రమిస్తున్న గులాబీ దళం?హరీష్ రావు పర్యటనను, ఈ కీలక సదస్సును విజయవంతం చేయడం కోసం అశ్వారావుపేట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అహర్నిశలూ శ్రమిస్తున్నారు. గ్రామాలు, మండలాల వ్యాప్తంగా పర్యటిస్తూ, ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తూ క్షేత్రస్థాయిలో వారు విశేష కృషి చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నాయకులు రాత్రింబవళ్లు శ్రమిస్తూ, సభ విజయవంతానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.సదస్సు ముఖ్య ఉద్దేశాలుడిజిటల్ సభ్యత్వ నమోదు: పార్టీ సభ్యత్వ నమోదును డిజిటల్ పద్ధతిలో మరింత వేగవంతం చేయడం, ఎస్ ఐ ఆర్ పై అవగాహన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై బూత్ లెవల్ ఏజెంట్లకు పూర్తిస్థాయి అవగాహన కల్పించడం, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయి వ్యూహాలను ఖరారు చేయడం కోసం జరిగే ఈ సభకు అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని పేరాయిగూడెం, గుర్రాల చెరువు ప్రాంతాల్లో గల నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, ఉద్యమకారులు, అభిమానులు, అలాగే మండలంలోని ప్రజాప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు, సభ్యత్వ నమోదు మండల కో-ఆర్డినేటర్లు, బూత్ ఇంచార్జీలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ?హరీష్ రావు దిశానిర్దేశంతో అశ్వారావుపేట గడ్డపై గులాబీ జెండా మరింత బలంగా ఎగరడం ఖాయమని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి- టి ఆర్ ఎస్

### ( తెలంగాణ రక్షణ సేన పార్టీ ) రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి చలసాని విష్ణుమూర్తి.



లోకల్ గైడ్, రాజేంద్రనగర్ : తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని టి ఆర్ ఎస్ ( తెలంగాణ రక్షణ సేన పార్టీ) రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి చలసాని విష్ణుమూర్తి డిమాండ్ చేశారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ ఆధ్వర్యంలో జూలై 2 ఉద్యమకారుల భూ పోరాట కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డైరీ ఫామ్ చౌరస్తా లో కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ఇన్చార్జి దుగుంట నరేష్ ప్రజాపతికి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఉద్యమకారులను కలుపుకొని జూలై రెండవ తేదీన జరిగే నిరసన కార్యక్రమానికి సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని పిలిపించారు. తెలంగాణ ఉద్యమకారులకు టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఉద్యమకారులకు ప్రభుతం ఇచ్చిన హామీలు నెరవేర్చే దాకా ఉద్యమకారుల పక్షాన పోరాడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, గుర్తింపు కార్డులు,,పెన్షన్స్ ఇతర సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జేఏసీ, రామగిరి ప్రకాష్ బీరకాయల మధుసూదన్,భరత్ రెడ్డి, గోపు సదానంద్, రామ్ కోటి ప్రజపతి, కొప్పుల అర్జున్,ఇంద్ర నవీన్, ప్రవీణ్ ఇతర ఉద్యమకారులు పాల్గొన్నారు.

## జైపూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ....




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ జైపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఆయన ముందుగా రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించి,అక్కడ ఉన్న బాధితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులు స్వీకరించిన వెంటనే చట్టపరిధిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ భూమేష్‌కు సూచించారు.అనంతరం రిసెప్షన్ రికార్డులను పరిశీలించి,వాటి నిర్వహణ తీరును గురించి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు,సిబ్బంది వివరాలు,వారికి కేటాయించిన విధులు,అలాగే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై సేకరిస్తున్న సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులతో పాటు,నేరాల నియంత్రణ,శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తుగా తీసుకుంటున్న చర్యల గురించి ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శాఖాపరమైన సమస్యలు ఏమైనా ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకొని,ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\